గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GTV GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 79, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1 మంగళవారం - 16 - ఏప్రిల్ - 2024

PUBLISHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## సుప్రీంకోర్టులో ఢిల్లీ సీఎంకు చుక్కెదురు..!

### ఈడీకి నోటీసులు జారీ చేసిన ధర్మాసనం..

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మద్యం పాలసీ కేసులో సత్వర ఉపశమనం కల్పించేందుకు నిరాకరించిన సర్వోన్నత న్యాయస్థానం.. ఈడీకి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 24లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. కేసు విచారణను 29న విచారణ జరుపనున్నది. సుప్రీంకోర్టులో అరవింద్ కేజ్రీవాల్ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు.

2



2

### రాహుల్ గాంధీ హెలికాప్టర్ ను

## తనిఖీ చేసిన అధికారులు..

ఢిల్లీ: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ను ఎన్నికల అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. హెలికాప్టర్ ల్యాండ్ అయిన తర్వాత ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. రాహుల్ తన పార్లమెంటరీ నియోజకవర్గమైన కేరళలోని వయనాడ్ లో బహిరంగ సభతో పాటు పలు ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

## కవిత విచారణకు సహకరించలేదు... తప్పుదోవ పట్టించేలా సమాధానాలు చెప్పారు



2

- కస్టడీకి సంబంధించి 11 పేజీలతో రిమాండ్ అప్లికేషన్ దాఖలు చేసిన సీబీఐ
- శరత్ చంద్రారెడ్డి నుంచి తీసుకున్న రూ.14 కోట్ల వ్యవహారంపై కవితను ప్రశ్నించినట్లు వెల్లడి
- దర్యాప్తును, సాక్షులను ప్రభావితం చేయగలిన, పలుకుబడి గల వ్యక్తి కవిత అని పేర్కొన్న సీబీఐ

# హస్తం గూటికి కీలక నేత

- ఈ నియోజకవర్గంలో బీజేపీకి షాక్..
- మెదక్ పార్లమెంటు పరిధిలోని బీజేపీ పార్టీకి షాక్
- పార్టీని వీడవద్దని బీజేపీ నేతలు చేస్తున్న బుజ్జగింపులు అసలు వర్క్ అవుట్ కావడం లేదు
- ఎవరెవరు పార్టీని వీడుతారు అనేది ఇప్పుడు రాజకీయంగా ఆసక్తిగా మారింది



2లో

హైదరాబాద్: ఎంపీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మెదక్ పార్లమెంటు పరిధిలోని బీజేపీ పార్టీకి షాక్ లు తగులుతున్నాయి. పార్టీకి చెందిన కీలక నేతలు పార్టీని వీడి ఇతర పార్టీల్లోకి వెళ్తున్నారు. పార్టీని వీడవద్దని బీజేపీ నేతలు చేస్తున్న బుజ్జగింపులు అసలు వర్క్ అవుట్ కావడం లేదు. దేశ వ్యాప్తంగా బీజేపీ గెలవాలని విశ్వప్రయత్నం చేస్తుంది. మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ లో బీజేపీ పార్టీకి గట్టి షాక్ తగిలింది. బీజేపీ పార్టీకి చెందిన కీలక నేత కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీజేపీ పార్టీ నేతలు షాక్‌కి గురైయ్యారు. సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ గా ఉన్న పులి మామిడి రాజు కమలం పార్టీకి గుడ్ బై చెప్పి.. హస్తం గూటికి చేరారు. పులిమామిడి రాజు శనివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డితో కలిసి వెళ్లిన పులి మామిడి రాజుకు కాంగ్రెస్ కండువా కప్పి సీఎం రేవంత్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. సంగారెడ్డి బీజేపీ పార్టీ ఇంచార్జ్ గా ఉన్న పులిమామిడి రాజు కాంగ్రెస్‌లో చేరడంతో సంగారెడ్డి సెగ్మెంట్‌తో పాటు జిల్లాలో కూడా బీజేపీపై తీవ్ర ప్రభావం పడుతుంది అని, ఆ పార్టీ వర్గాలు చెబుతు న్నాయి. మరో వైపు బీసీ సామాజిక వర్గంలోని ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి పులిమామిడి రాజు.. సంగారెడ్డిలో బీజేపీకి ముఖ్య నాయకుడిగా పేరుంది. రాజు ఆ పార్టీని వీడడం బీజేపీకి నష్టమే అని అంటున్నారు సీనియర్ లీడర్లు. పులిమామిడి రాజు బీజేపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతారు అని ఎవరు ఉహించలేదంటున్నారు. ఇంత సడన్ గా ఆయన కాంగ్రెస్ పార్టీలో ఎందుకు చేరారు అనేది

## ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

### బీజేపీ రాష్ట్ర కార్యాయంలో రైతు దీక్ష చేపట్టారు

### రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీలను ఇంకా అమలు చేయడం లేదు



హైదరాబాద్ : రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. తెలంగాణలో పన్నులు వసూలు చేసి ఢిల్లీలో ఇవ్వడానికి సమయం ఉంటుందని కాని రైతులను పట్టించుకునేందుకు లేదని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యాయంలో రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మార్పు కోసం కాంగ్రెస్‌కు ఓటేస్తే మారింది ఏమీ లేదన్నారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీలను ఇంకా అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో చెప్పి ఇంకా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. పంట నష్టపోయిన రైతులకు రూ. 25 వేలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

### ఎక్కడ నింద తమపైకి వస్తుందోనని


## టీడీపీ భయపడుతోంది



2

- దాడి జరిగింది సీఎం జగన్ మీద... మీకెందుకంత తాపత్రయం?
- సీఎం జగన్ పై రాయి దాడి
- డ్రామా అంటున్న విపక్షాలు
- సీఎం జగన్ కు లభిస్తున్న ఆదరణ చూసి విపక్షాలు భయపడుతున్నాయన్న సజ్జల

## ఇదే ఆఖరి అస్త్రం..!



2లో

కూటమి పార్టీల్లో జోష్ పెరిగిందా?

క్షేత్రస్థాయిపై దృష్టి పెట్టారు.ఎక్కడైతే..కీలకమైన ఓటు బ్యాంకు ఉందో..ఆ ప్రాంతాలు, నియోజకవర్గాలపై ప్రత్యకంగా సమాలోచనలు

రాబోయే 25 రోజుల్లో మరిన్ని ఉమ్మడి సభలు నిర్వహించడం ద్వారా ఈ జోష్‌ను కొనసాగించాలని అంటున్నారు పరిశీలకులు

### అధికారంలోకి వస్తున్నాం..

# ఆందోళన వద్దు

- ఎలాంటి దాడులు మనల్ని ఆపలేవు.. ధైర్యంతో ముందడుగు వేద్దాం
- ప్రజల అశీర్వాదం వల్లే దాడి నుంచి తప్పించుకున్నా
- బస్సుయాత్రకు వస్తున్న ఆదరణను చూసి.. దాడులు చేయాలని చూస్తున్నారు
- దాడి ఘటనపై తొలిసారిగా స్పందించిన సీఎం జగన్.. ఏమన్నారంటే..?
- 15వ రోజు సీఎం జగన్ బస్సుయాత్రకు జనం నీరాజనం పలుకుతున్నారు



2లో

అమరావతి: ప్రజల అశీర్వాదం వల్లే దాడి నుంచి తప్పించుకున్నానని, ఎవరూ అధైర్యపడొద్దని వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు. విజయవాడలో శనివారం రాత్రి జరిగిన దాడి గురించి సీఎం జగన్ తొలిసారి స్పందించారు. కేసరపల్లి సైట్ క్యాంప్ దగ్గర ఈ ఉదయం తనను కలుసుకోవడానికి వచ్చిన పార్టీ నాయకులతో మాట్లాడిన సందర్భంగా, జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ నేతలతో సీఎం జగన్ మాట్లాడుతూ.. బస్సుయాత్రకు వస్తున్న ఆదరణను చూసి.. దాడులు చేయాలని చూస్తున్నారంటూ పేర్కొన్నారు. మరోసారి అధికారంలోకి వస్తున్నాం.. ఆందోళన వద్దంటూ పేర్కొన్నారు. ఎలాంటి దాడులు మనల్ని ఆపలేవు.. ధైర్యంతో ముందడుగు వేద్దాం అంటూ పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదం వల్లే ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నానని.. దేవుడి దయ, ప్రజల ఆశీర్వాదాలు మనకే ఉన్నాయంటూ సీఎం జగన్ వారితో పేర్కొన్నారు.

### రాయి దాడి ఘటనకు బాధ్యత వహించాల్సిన అధికారులకే

## విచారణ బాధ్యత అప్పగించడమా?

- సీఎం జగన్ పై రాయి దాడి
- సీఎం జగన్ కు అత్యున్నత భద్రత ఉంటుందన్న పవన్
- కరెంటు ఎలా పోతుందని ప్రశ్న
- బాధ్యులైన అధికారులను వెంటనే బదిలీ చేయాలని డిమాండ్
- నిజాయతీపరులైన అధికారులకు విచారణ బాధ్యతలు అప్పగించాలని స్పష్టీకరణ




2లో

అమరావతి: సీఎం జగన్ రెడ్డిపై రాయి దాడి ఘటన ఇంటెలిజెన్స్ డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్, విజయవాడ పోలీస్ కమిషన్, సీఎం భద్రతాధికారుల వైఫల్యమేనని జనసేనాని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అయితే ఈ ఘటనకు బాధ్యత వహించాల్సిన అధికారులకే, ఈ ఘటనపై విచారణ జరిపే బాధ్యతలు అప్పగించడం ఏం సందేశం ఇస్తోంది? అని ప్రశ్నించారు. "గత కొన్నేళ్లుగా విజయవాడ, అమరావతి

### ఇరాన్-ఇజ్రాయెల్ సంక్షోభం..

## ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు!



- భారతీయుల రక్షణ తమ మొదటి ప్రాధాన్యత అంటూ మోదీ స్పష్టీకరణ
- పూర్తి మెజారిటీతో స్థిరమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం ప్రజల ముందున్న తక్షణ కర్తవ్యమన్న ప్రధాని
- ప్రపంచ సవాళ్లను ఎదుర్కొంటూ.. 'విక్షిత్ భారత్' దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందంటూ వ్యాఖ్య

### చిత్రపటాలు పంచడమేనా..

## బీజేపీ చేసే పని..?



2లో

కొడంగల్ : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపోళ్లకు చెప్పుకోవడానికి పథకాలు లేవు కనుక చిత్రపటాలు, క్యాలెండర్లు, బ్యాగులు చీరలు పంచుతున్నారు. ఇదేనా బీజేపీ చేసే పని..? అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కొడంగల్‌లో ఏర్పాటు చేసిన మహబూబ్‌నగర్ పార్లమెంట్

# కవిత విచారణకు సహకరించలేదు...
## తప్పుదోవ పట్టించేలా సమాధానాలు చెప్పారు

ఢిల్లీ: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తమకు కస్టడీలో సహకరించలేదని, ఉద్దేశ్యపూర్వకంగా తప్పుదోవ పట్టించేలా సమాధానాలు చెప్పారని సీబీఐ పేర్కొంది. మూడు రోజుల పాటు తమ కస్టడీలోకి తీసుకొని విచారించిన సీబీఐ అధికారులు సోమవారం ఆమెను రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టులో ప్రవేశ పెట్టారు. 11 పేజీలతో రిమాండ్ అప్లికేషన్‌ను దాఖలు చేశారు. ఇందులో కీలక అంశాలను వెల్లడించారు. శరత్ చంద్రారెడ్డి నుంచి తీసుకున్న రూ.14 కోట్ల వ్యవహారంపై కవితను ప్రశ్నించినట్లు అందులో పేర్కొన్నారు. శరత్ చంద్రారెడ్డి, గోరంట్ల బుచ్చిబాబు, విజయ్ నాయర్‌తో జరిగిన సమావేశాలపై కస్టడీ సందర్భంగా ప్రశ్నించామని, వాటికి కవిత సూటిగా సమాధానాలు చెప్పలేదన్నారు. ఆమె దర్యాప్తును, సాక్షులను ప్రభావితం చేయగలిగిన, పలుకుబడి గల వ్యక్తి అని అందులో పేర్కొన్నారు. కేసుకు సంబంధించిన ఆధారాలను ధ్వంసం చేసే అవకాశం ఉందన్నారు. డిజిటల్ పరికరాలు, డాక్యుమెంట్లను పరిశీలించాల్సి ఉందని, ఈ పరిస్థితుల్లో ఆమెకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించాలని కోరింది. కోర్టు ఆమెకు 9 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌ను విధించింది.

### ఎక్కడ నింద తమపైకి వస్తుందోనని
# టీడీపీ భయపడుతోంది

తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ప్రతిపక్షాలు భయపడుతున్నాయని అన్నారు వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి. సీఎం జగన్‌పై జరిగిన దాడిని భద్రతా వైఫల్యం అంటున్న టీడీపీ నేతలు, ఏం వైఫల్యమో చెప్పడం లేదని మండిపడ్డారు. ఎక్కడ నింద తమపైకి వస్తుందోనని టీడీపీ భయపడుతోందన్నారు. ఎవరైనా వారిపై వారే దాడి చేయించుకుంటారా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో అడ్రస్ గల్లంతవుతుందని భయపడుతున్నారన్నారు. సీఎంపై జరిగిన దాడిపై ప్రతిపక్షాలన్నీ ఒకేలా మాట్లాడుతున్నాయన్నారు సజ్జల. సీఎంపై దాడి జరిగితే డ్రామా అనడం సరికాదని హితవు పలికారు. వైఎస్ జగన్‌కు నాటకాలు, డ్రామాలు అడటం రాదని తెలిపారు. చంద్రబాబు దాడిని ఖండిస్తున్నామంటూనే డ్రామాలు అంటున్నారని మండిపడ్డారు. అసలు ఏం మాట్లాడుతున్నాడో పవన్‌కే అర్థం కావడం లేదని దుయ్యబట్టారు. 'ప్రతిపక్షాలకు పుట్టగతులుండవని అర్థమైంది. డ్రామాలాడేవారైతే గాయాన్ని ప్రజలకు చూపించేవారు. గతంలో గానీ, ఇప్పుడు గానీ జనాలకు గాయాన్ని చూపించలేదు. డ్రామాలంటున్న వారెవరైనా రాయితో కొట్టించుకోగలారా? విషయాన్ని డైవర్ట్ చేయడానికి ప్రతిపక్షాలు ప్రయతిస్తున్నారు. పవన్ కత్తితో పొడిపించుకుంటాడా? రాయితో కొట్టించుకుంటాడా? ప్రతిపక్షాల విమర్శలను వాళ్ల విచక్షణకే వదిలేస్తున్నాం' అన్నారు సజ్జల.

### ఇరాన్-ఇజ్రాయెల్ సంక్షోభం..
# ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు!

ఢిల్లీ: ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య సంక్షోభం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాల్లోని భారతీయుల రక్షణ తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ మూడోసారి అధికారంలోకి వస్తే.. ఉద్రిక్తతలు చెలరేగుతున్న ప్రాంతాలలో ఉన్న భారతీయ పౌరుల జీవితాలకు భద్రతకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. కాగా, సిరియాలోని ఎంబసీ కార్యాలయంపై వైమానిక దాడికి ప్రతిస్పందనగా ఇజ్రాయెల్‌పై ఇరాన్ 300కి పైగా క్షిపణులు ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "ఇటీవల ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల మధ్య తరచూ అనిశ్చిత పరిస్థితులు నెలకొంటున్నాయి. అనేక ప్రాంతాలలో యుద్ధం లాంటి పరిస్థితులు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తంగా ఉంది. ప్రపంచ దేశాల్లో శాంతి లేదు. ఇటువంటి సమయంలో దేశ పౌరుల భద్రతకు భరోసా ఇవ్వడం చాలా ముఖ్యం. విదేశాలలో ఉంటున్న మన ప్రజల భద్రతే మా ప్రభుత్వం లక్ష్యం. యుద్ధ భయం ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ఈ సమయంలో పూర్తి మెజారిటీతో బలమైన, స్థిరమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం అనేది ప్రజల ముందు ఉన్న తక్షణ కర్తవ్యం. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా దేశాన్ని ఆర్థికంగా మరింత దృఢంగా మార్చే ప్రభుత్వం అవసరం. ప్రపంచ సవాళ్లను ఎదుర్కొంటూ.. 'విక్షిత్ భారత్' దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది" అని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. ఇక ప్రస్తుతం ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తత నేపథ్యంలో అక్కడ ఉంటున్న భారతీయులను స్వదేశానికి తరలించేందుకు కేంద్రం చర్యలు చేపడుతోంది. గతేడాది అక్టోబర్‌లో ఇజ్రాయెల్, హమాస్ మధ్య దాడులు జరిగిన సమయంలో కూడా భారత ప్రభుత్వం ఇజ్రాయెల్‌లోని మన వారిని స్వదేశానికి తీసుకురావడానికి ఆపరేషన్ అజయ్ చేపట్టింది. తద్వారా 1,309 మంది భారత పౌరులు, 14 మంది ఓసీఐ కార్డుదారులు, 20 మంది నేపాలీలను తరలించడం జరిగింది. అలాగే రష్యా, ఉక్రెయిన్ మధ్య వార్ సమయంలో మోదీ ప్రభుత్వం ఆపరేషన్ గంగా ద్వారా 25వేల మంది భారతీయులను స్వదేశానికి తీసుకువచ్చింది.

# ఇదే ఆఖరి అస్త్రం..!

విజయవాడ :కూటమి పార్టీల్లో జోష్ పెరిగిందా? ఇక,క్షేత్రస్థాయిలో ఇప్పటి వరకు ఉన్న సందిగ్ధత,అనుమానాలు తొలగి పోయాయా? కలిసి పనిచేసేందుకు అందరూ కార్యోన్ముఖులు అవుతున్నారా? అంటే.. ఔననే అంటున్నారు పరిశీలకులు.రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుడే లక్ష్యంగా టీడీపీ-జనసేన-బీజేపీ కలసి కట్టుగా జత కట్టాయి.సీట్లు పంచుకున్నాయి.ఇంత వరకు పై స్థాయిలో జరిగిపోయింది.అధినేతలు కూర్చుని చర్చించుకున్నారు.చేతులు కలుపుకొన్నారు.కానీ,ఇక,కీలకమైన ఎన్నికల వేళ..ఓట్లు కలవాలి.ఒక పార్టీ ఓట్లు మరో పార్టీకి పడాల్సి ఉంటుంది.ఇది క్షేత్రస్థాయి కార్యకర్తలు,నాయకులు చేయాల్సిన పని.ఒకస్థానంలో టీడీపీ అభ్యర్థిని నిలబెడితే..ఆ అభ్యర్థికి అనుకూలంగా బీజేపీ,జనసేన ఓట్లు కూడా పడాలి.అవి కూడా సైకిల్ గుర్తుకే పడాలి.లేకపోతే..ఈ పొత్తు పెట్టుకుని కూడా ప్రయోజనం ఉండదు.ఈ విషయాన్ని కాస్త లేటుగా గ్రహించిన పార్టీల అధినేతలు..క్షేత్రస్థాయిపై దృష్టి పెట్టారు.ఎక్కడైతే..కీలకమైన ఓటు బ్యాంకు ఉందో..ఆ ప్రాంతాలు, నియోజకవర్గాలపై ప్రత్యకంగా సమాలోచనలు చేస్తున్నారు. నాయకులు,కార్యకర్తలు కలసి పనిచేలా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.అయితే..పైకి ఎన్ని చెప్పినా.. క్షేత్రస్థాయిలో నాయకులు కదులుతారో లేదో అన్న అనుమానం ఉండడంతో ఉమ్మడి సభల పేరుతో కలసి కట్టుగా నాయకులే..కదనరంగంలోకి దిగారు.ఈ ఉమ్మడి సభలకు భారీగానే స్పందన లభిస్తోంది.ఇప్పటి వరకు మూడు ఉమ్మడి సభలు నిర్వహించారు.ఇవన్నీ కూడా..టీడీపీకి బలమైన జిల్లాలుగా ఉన్న ఉభయ గోదావరి జిల్లాలే కావడం గమనార్హం. అదేసయమంలో జనసేన,బీజేపీలకు కూడా ఈ జిల్లాల్లో బలమైన ఓటు బ్యాంకు ఉంది.పైగా ఈ రెండు ఉమ్మడి జిల్లాల్లో సీట్లు కూడా 35 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. దీంతో ఉమ్మడి సభలకు ప్లాన్ చేసి..వాటిని సక్సెస్ చేశారు. ఫలితంగా ఇప్పటి వరకు చేతులు కలుపుతారో లేదో అన్న బెంగ ఉన్న మూడు పార్టీల్లోనూ ఆశించిన మేరకు ఫలితం అయితే కనిపించింది.అయితే.. ఇది ఇక్కడితో అయిపోవడంకాకుండా..రాబోయే 25 రోజుల్లో మరిన్ని ఉమ్మడి సభలు నిర్వహించడం ద్వారా ఈ జోష్‌ను కొనసాగించాలని అంటున్నారు పరిశీలకులు.

# సుప్రీంకోర్టులో ఢిల్లీ సీఎంకు చుక్కెదురు..!

మొదటి పేజి తరువాయి

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారని ఆరోపించారు. కేసు తదుపరి విచారణను వేగవంతం చేయాలని కోరారు. అయితే ఈ నెల 29లోపు విచారణ జరపలేమని కోర్టు తెలిపింది. ఈ నెల 19న విచారణకు జాబితా చేయాలని కేజ్రీవాల్ తరఫు న్యాయవాది కోరగా.. ధర్మాసనం ఇందుకు నిరాకరిస్తూ 29న విచారణకు జాబితా చేసింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం కేజ్రీవాల్ పిటిషన్‌ను విచారించనుంది. మద్యం పాలసీ కుంభకోణంలో తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా ఉపశమనం కల్పించేందుకు కోర్టు నిరాకరించింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మద్యం పాలసీ కేసులో మార్చి 21న అరవింద్ కేజ్రీవాల్ అరెస్టయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన జ్యుడీషియల్ కస్టడీలో తిహార్ జైలులో ఉన్నారు.

### రాహుల్ గాంధీ హెలికాప్టర్ ను
# తనిఖీ చేసిన అధికారులు..

మొదటి పేజి తరువాయి





వయనాడ్ నుంచి ఏప్రిల్ 26న జరిగే లోక్ సభ ఎన్నికల్లో ఆయన పోటీ చేస్తున్నారు. అయితే లోక్ సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో రాహుల్ గాంధీ దూకుడు పెంచారు. వరుస సభలు, సమావేశాలు నిర్వహిస్తూ బిజీబిజీగా ఉంటున్నారు. బీజేపీ మేనిఫెస్ట్ పై నిప్పులు చెరుగుతూ మోడీపై విమర్శలకు దిగుతున్నారు. కాగా రాబోయే లోక్ సభ ఎన్నికల కోసం బిజెపి మేనిఫెస్టోను ప్రధాని మోడీ విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే 400 సీట్ల లక్ష్యంతో ఇండియాలో మూడోసారి అధికారంలోకి వస్తామని తేల్చి చెప్పారు. బీజేపీ ప్రభుత్వ పాలనలో ప్రజలు ధైర్యంగా ఉంటారని ఆయన అన్నారు. అయితే ఈ పార్లమెంట్ ఎన్నికలను ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం ఈ ఎన్నికలు రసవత్తరంగా జరిగే అవకాశాలున్నాయి.

# హస్తం గూటికి కీలక నేత

మొదటి పేజి తరువాయి



కాంగ్రెస్ పార్టీలో ఎందుకు చేరారు అనేది ఎవరికి అర్థం కావడం లేదు. పులిమామిడి రాజు సొంత ఊరు సంగారెడ్డి జిల్లా సదశివపేట శనివారం మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ఉదయం సదశివపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదే రోజు పులిమామిడి రాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ప్రచారంలో ఉన్న నేపథ్యంలో రాజు ఇంట్లోనే ఉదయం రఘునందన్ రావుకి టిఫిన్ ఏర్పాట్లు ఉన్నాయని బీజేపీ నేతలు రఘునందన్ కి చెప్పారు. రఘునందన్ ఉదయం ప్రచారం ముగించుకొని పులిమామిడి రాజు ఇంటికి బయలుదేరగా అప్పటికే పులిమామిడి రాజు అందుబాటులో లేరు. కట్ చేస్తే అదే రోజు మధ్యాహ్నం హైదరాబాద్ లో సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ గా ఉన్న పులిమామిడి రాజు కాంగ్రెస్‌లో చేరడం అనేది బీజేపీ పార్టీకి పెద్ద షాక్ అనే చెప్పాలి. మొన్న జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే టికెట్ ఆశించిన రాజు.. ఆ పార్టీలో టికెట్ వచ్చే పరిస్థితి లేదు అని, బీజేపీ పార్టీలో చేరి సంగారెడ్డి నియోజకవర్గం నుండి బీజేపీ ఎమ్మెల్యేగా బరిలో నిలిచి ఓడిపోయారు. రాజుకు మొన్న జరిగిన ఎన్నికల్లో 25,000 ఓట్లు వచ్చాయి. గతంలో ఇక్కడ పోటీచేసిన అభ్యర్థులకు 16,000 ఓట్లు మాత్రమే వచ్చాయి. పులిమామిడి రాజు బీజేపీ పార్టీలో చేరినప్పటి నుండి సంగారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా బీజేపీ క్యాడర్ లో కొత్త జోష్ కనిపిస్తోంది. కాగా గత అసెంబ్లీ ఎన్నికల్లో సొంత పార్టీ నేతలే అతన్ని ఇబ్బందులకు గురి చేశారు అని సమాచారం. తర్వాత కొద్దిరోజులు పార్టీలో క్రియాశీలంగానే పనిచేసిన కూడా పార్టీలో కొంతమంది నేతల తీరు మరలేదట. అందుకే గత కొద్దిరోజులుగా పులిమామిడి రాజు పార్టీ కార్యక్రమాలకు అంటి ముట్టనట్లుగ వ్యవహరి స్తున్నారని సమాచారం. అందుకే ఆయన పార్టీని వీడి ఉంటారు అనే ప్రచారం జరుగుతోంది. మరో వైపు సంగారెడ్డిలో బీజేపీకి ముఖ్య నాయకుడైన రాజు ఆ పార్టీని వీడడం నష్టమే అనే చర్చ జరుగుతోంది. ఇది ఇలా ఉంటే మెదక్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు ఉంటాయని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ఇంకా ఎవరెవరు పార్టీని వీడుతారు అనేది ఇప్పుడు రాజకీయంగా ఆసక్తిగా మారింది.

# అధికారంలోకి వస్తున్నాం.. ఆందోళన వద్దు

మొదటి పేజి తరువాయి





కాగా.. 15వ రోజు సీఎం జగన్ బస్సుయాత్రకు జనం నీరాజనం పలుకుతున్నారు. ఉదయం కేసరపల్లిలో ప్రారంభమైన బస్సుయాత్ర.. మరికాసేపట్లో గుడివాడకు చేరుకోనుంది. గుడివాడలో జరగనున్న బహిరంగ సభలో సీఎం జగన్ పాల్గొంటారు. తనపై దాడి జరిగిన తరువాత సీఎం జగన్ పాల్గొంటున్న సభ ఇదే కావడంతో.. ఈ సభలో ఆయన ఏం మాట్లాడతారనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. అంతకుముందు సీఎం జగన్ బస్సుయాత్రకు అడుగడుగునా ఘనస్వాగతం లభించింది. దాడి తరువాత తొలిసారి జనంలోకి వచ్చిన వచ్చిన సీఎం జగన్‌ను చూసేందుకు జనం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గన్నవరంలో సీఎం జగన్ యాత్రకు ఘనస్వాగతం లభించింది. అనంతరం ఆత్కూరు, తేలప్రోలు మీదుగా మేమంతా సిద్ధం బస్సుయాత్ర ముందుకు సాగింది. హనుమాన్ జంక్షన్ చేరుకున్న బస్సుయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పెద్ద ఎత్తున హాజరై సీఎం జగన్‌కు స్వాగతం పలికారు. మరికాసేపట్లో సీఎం జగన్ గుడివాడ బహిరంగ సభకు చేరుకోనున్నారు. జగన్ బస్సుయాత్రగా వెళ్లేమార్గంలో పోలీసులు ఆంక్షలను కఠినతరం చేశారు. క్రేన్లతో భారీ గజమాలలు వేయడాన్ని నివారించాలని ముఖ్యమంత్రి భద్రతా విభాగం సూచించింది. అలాగే, జగన్‌పై అభిమానులు, ప్రజలు పువ్వులు విసరడాన్ని కూడా ఇకనుంచి అనుమతించడం ఉండదు. అయితే, ఆంక్షలున్నా కానీ.. యథావిధిగా జగన్ మాత్రం, ప్రజలను మాత్రం కలుసుకుంటూ మేమంతా సిద్ధం బస్సు యాత్రను కొనసాగిస్తున్నారు.

### రాయి దాడి ఘటనకు బాధ్యత వహించాల్సిన అధికారులకే
# విచారణ బాధ్యత అప్పగించడమా?

మొదటి పేజి తరువాయి

ప్రాంతాల్లో పట్టపగలు పరదాలు ఉపయోగిస్తున్నారు. సీఎం జగన్ కు భద్రత అంటూ పచ్చని చెట్లను కూడా వదలడంలేదు. సీఎం జగన్ వంటి వీవీఐపీ వ్యక్తికి 24ఐ7 భద్రత ఉంటుంది. మరలాంటప్పుడు సీఎం జగన్ సభలో కరెంటు పోవడం ఎలా సంభవించింది? ముఖ్యమంత్రి సెక్యూరిటీ అంత బలహీనంగా, అంత అసమర్థతతో ఉందా? ఏపీ ప్రజలకు దీని ద్వారా ఏం సందేశం ఇస్తున్నట్టు?. ఇటీవల ప్రధాని మోదీ ఏపీకి వచ్చినప్పుడు ఆయన సభలో తీవ్రస్థాయిలో భద్రతా వైఫల్యాలు చోటుచేసుకున్నాయి. ఇప్పుడు సీఎంపైనే రాయి దాడి జరిగింది. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులను తక్షణమే బదిలీ చేయాలి. విచారణ బాధ్యతలను సమర్థులైన, నిజాయతీపరులైన అధికారులకు అప్పగించాలి. అప్పుడు గానీ... గులకరాయి విసిరిన చేయి ఎవరిదో, ఆ చేయి వెనుక ఉన్నది ఎవరో బయటపడుతుంది... సూత్రధారులు ఎవరో, పాత్రధారులు ఎవరో తేలుతుంది. ఆంధ్రప్రదేశ్ లో స్వేచ్ఛాయుత వాతావరణంలో,



నికార్సయిన రీతిలో, సజావుగా, పారదర్శకంగా ఎన్నికలు జరగాలంటే... బలమైన సంస్థాగత యంత్రాంగాన్ని నెలకొల్పాలి. ముఖ్యంగా, పార్టీలకు, సంస్థలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ గట్టి భద్రత కల్పించాలి. జనసేన పార్టీ తరఫున ఈ విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి దృష్టికి తీసుకెళుతున్నాను. తగిన చర్యలు తీసుకోవాలని వారిని కోరుతున్నాను" అంటూ పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. అంతేకాదు, తన ట్వీట్ కు ఈసీ, ఏపీ సీఈవో, కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ రాజీవ్ కుమార్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర హోంమంత్రిత్వ శాఖలను తన ట్వీట్ కు ట్యాగ్ చేశారు.

# బీజేపీతో టీడీపీ పొత్తు.. మోదీకి జగన్ తొత్తు: షర్మిల

### ఎన్నికల ముందు ఎన్నో హామీలను ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ ఆ తర్వాత ప్రజలను మోసం చేశారని



అమరావతి: ఎన్నికల ముందు ఎన్నో హామీలను ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ ఆ తర్వాత ప్రజలను మోసం చేశారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. నాసిరకం మద్యం అమ్ముతూ ప్రజల జీవితాలను నాశనం చేశారని విమర్శించారు. ప్రత్యేక హోదాను సాధిస్తామని చెప్పి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని... రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రం వద్ద తాకట్టు పెట్టారని దుయ్యబట్టారు. ఇంత మంది ఎంపీలను పెట్టుకుని హోదాను ఎందుకు సాధించలేక పోయారని ప్రశ్నించారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం కార్వేటి నగరంలో ప్రసంగిస్తూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి మద్యం వ్యాపారంలో బాగా సంపాదించారని షర్మిల విమర్శించారు. నాసిరకం మద్యం అమ్ముతూ వైసీపీ నేతలు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలు ఇచ్చే డబ్బులు తీసుకోవాలని... ఓటు మాత్రం కాంగ్రెస్ కు వేయాలని కోరారు. బీజేపీతో టీడీపీ పొత్తు పెట్టుకుంటే... మోదీకి జగన్ తొత్తుగా మారారని ఎద్దేవా చేశారు. వైసీపీ డ్రామాను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. రాష్ట్రం బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలనేది తన తండ్రి వైఎస్సార్ ఆకాంక్ష అని... ఆయన ఆకాంక్ష నెరవేరాలని చెప్పారు.

# చిత్రపటాలు పంచడమేనా.. బీజేపీ చేసే పని..?

మొదటి పేజి తరువాయి

విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. గెలిచినా.. ఓడినా ప్రజల మధ్య ఉండే పార్టీ బీఆర్ఎస్ పార్టీ. ఓడిపోతే ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు పోరాడుతున్నాం. ప్రజల మధ్యలోనే ఉంటాం. ప్రజల కోసం పని చేసే పార్టీ బీఆర్ఎస్. ఈ ఎన్నికల్లో ఆలోచించాలి. కాంగ్రెస్, బీజేపీ ఓట్లు వేయమని అడుగుతున్నారు. పదేండ్ల బీజేపీ, పదేండ్ల బీఆర్ఎస్ పాలన చూశారు. బీఆర్ఎస్ ఏం చేసింది అని అడిగితే 100 స్కీమ్‌లు చెప్తారు. రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, ఆసరా పెన్షన్లు, కల్యాణలక్ష్మి.. ఇలా వంద పథకాల పేర్లు మీరు చెప్పగలుగుతారు అని హరీశ్‌రావు తెలిపారు.

మరి బీజేపీ ఏం చేసిందో చెప్పగలుగుతారా..?

మరి బీజేపీ ఏం చేసిందో చెప్పగలుగుతారా..? ప్రచారానికి గ్రామాల్లోకి వచ్చే బీజేపీ నాయకులకు నిలదీయండి. దళితులకు, గిరిజనులకు, రైతులకు, పేదలకు మంచి పని చేయలేదు. కొన్ని పనులైతే చేసింది.. పెట్రోల్ డిజీల్ ధర పెంచింది. అదే విధంగా గ్యాస్ సిలిండర్ ధర రూ. 1000 పెంచారు. ఎన్నికలు వచ్చాయంటే వంద దించారు. మనం ఏమన్న అమాయకులమా..? చెవుల్లో ఏమన్న పువ్వులు పెట్టుకున్నామా..? నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పెరిగిన ధరలతో పేదల నడ్డి విరిచింది ఈ బీజేపీ ప్రభుత్వం. పేదలు బతకడం కష్టమైంది. ఆకలి నిరుద్యోగం, పేదరికం పెరిగింది. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ఈ పదేండ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండే. నిరుద్యోగులను బీజేపీ మోసం చేసింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.



బీజేపీ నాయకులు మాటలతో మాయ చేయాలని చూస్తున్నారు..

బీజేపీ నాయకులకు చెప్పుకోవడానికి పథకాలు లేవు కనుక చిత్రపటాలు, క్యాలెండర్లు, బ్యాగులు, చీరలు పంచుతున్నారు. ఇదేనా బీజేపీ చేసే పని..? దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు ఇస్తే.. తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదు. దేశంలోని ఆయా రాష్ట్రాలకు 157 నర్సింగ్ కాలేజీలు ఇస్తే తెలంగాణకు మొండి చేయి చూపించారు. పాలమూరు %-% రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వకుండా మోసం చేసింది. గత ఎంపీ ఎన్నికల్లో మోదీ మహబూబ్‌నగర్ వచ్చి పాలమూరు - రంగారెడ్డి పూర్తి చేస్తామని చెప్పి కనీసం అనుమతి ఇవ్వలేదు. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బీజేపీ నాయకులు మాటలతో మాయ చేయాలని చూస్తున్నారు. జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు హరీశ్‌రావు సూచించారు.

# జైలులో కేజ్రీవాల్‌ను కలిసిన పంజాబ్ సీఎం..

### తీహార్ జైలులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌తో భగవంత్ మాన్ భేటీ

### కరడుగట్టిన నేరగాళ్లకు కూడా అందుబాటులో ఉండే సౌకర్యాలు ఆయనకు అందడం లేదన్న పంజాబ్ సీఎం

### ప్రధాని మోదీకి ఏం కావాలంటూ మండిపడ్డ భగవంత్ మాన్



ఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయి తీహార్ జైలులో ఉన్న ఆప్ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను సోమవారం పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌సింగ్ మాన్ కలిశారు. అనంతరం పంజాబ్ సీఎం మీడియాతో మాట్లాడుతూ.. "కరడుగట్టిన నేరగాళ్లకు కూడా అందుబాటులో ఉండే సౌకర్యాలు ఆయనకు అందకపోవడం బాధాకరం. ఆయన తప్పు ఏమిటి? దేశంలోనే అతిపెద్ద టెర్రరిస్టుల్లో ఒకరిని పట్టుకున్నట్లుగా మీరు ఆయనతో వ్యవహరిస్తున్న తీరు ఎంతో బాధకరం. ప్రధాని మోదీకి ఏం కావాలి? పారదర్శకత రాజకీయాలకు శ్రీకారం చుట్టి, బీజేపీ దిక్కుమాలిన రాజకీయాలకు ముగింపు పలికిన కేజ్రీవాల్‌తో ఇలా వ్యవహరించడంపట్ల బాధగా ఉంది. ఆయనను ఎలా ఉన్నారు అని నేను అడిగితే.. నా విషయం వదిలేయ్, పంజాబ్‌లో పరిస్థితులు ఎలా ఉన్నాయో చెప్పు అని అన్నారు. ఆప్ క్రమశిక్షణ కలిగిన పార్టీ, అందరం సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు అండగా ఉంటాం. జూన్ 4న వచ్చే ఫలితాల తర్వాత ఆప్ పెద్ద రాజకీయ శక్తిగా ఎదుగుతుంది" అని భగవంత్ మాన్ చెప్పుకొచ్చారు.

# గ్రూప్- 1 పరీక్షలను సజావుగా నిర్వహించాలి....!!

## కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ...



మహబూబాబాద్ బ్యూరో(**గౌతమ్ న్యూస్ ):** టి.ఎస్.పి.ఎస్.సి ద్వారా జూన్ లో నిర్వహించే గ్రూప్ %-% 1 పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యు) ఎం.డేవిడ్, సంబంధిత అధికారులతో కలిసి టి.ఎస్.పి.ఎస్.సి గ్రూప్ %-% 1 పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా గ్రూప్.1 పరీక్షలకు ఏర్పాట్లను చేపట్టాలని అన్ని మౌలిక సదుపాయాలను కలిగి ఉన్న ప్రామాణిక పరీక్షా కేంద్రాలను గుర్తించాలని, అధికారులు ప్రతీ సెంటర్ ను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఫ్లయింగ్ స్క్వాడ్ తహశీల్దార్ లేదా సమాన క్యాడర్ గా సీనియర్ జిల్లా అధికారులను డిపార్ట్మెంటల్ అధికారులుగా నియమించేందుకు



రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రతి ప్రాంతీయ కేంద్రానికి స్ట్రాంగ్ రూమ్‌ల నిర్వహణ, పరీక్షా మెటీరియల్ యొక్క రవాణా/పంపిణీ లో పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ ఉత్తర్వుల జారీ , పరీక్ష రోజున 3 కి.మీ.ల రెడియస్ లో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్‌లను మూసివేసేందుకు చర్యలు, పరీక్షలకు హాజరు అయ్యే అభ్యర్థులకు బయోమెట్రిక్ హాజరుతో పరీక్షా హాలులోకి అనుమతించేందుకు హాల్‌లోకి ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లను తీసుకెళ్లకుండా నిరోధించడానికి పోలీసు శాఖ వారు పటిష్ట బందోబస్తు, భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ శాఖ వారు పరీక్షా సెంటర్లకు పరీక్షల రోజున తగిన రవాణా ఏర్పాట్లను చేయాలని, ట్రాన్స్ కో అధికారులు పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలని, వైద్యాధికారులు అవసరమైన అత్యవసర వైద్య అవసరాలను అందించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓ లు అలివేలు, నరసింహారావు, సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, ఇంటర్మీడియేట్ అధికారి సత్యనారాయణ, ఆర్టీసి డిపో మేనేజర్ శివప్రసాద్, డి.ఈ.ఓ రామారావు, డి.ఎం.హెచ్.ఓ కళావతి బాయి, మహబూబాబాద్, తొర్రూరు ఎం.ఆర్.ఓ లు, పోస్టల్ అధికారులు, ఎలక్ట్రిసిటీ అధికారులు,పరీక్షల విభాగం సూపరింటెండెంట్ భద్రకాళీ, అనురాధ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# నీళ్లు లేక ఎండుతున్న పంటలు...





నల్లబెల్లి మండల (**గౌతమ్ న్యూస్ ):** మండలంలో ఎన్నో ఆశలతో రైతులు ఈ యాసంగిలో వరి పంట సాగు చేశారు. ఎండలు మండిపోవడంతో భూగర్భ జలాలు పడిపోయాయి దీంతో బోరు బావుల నుంచి నీరు రాని పరిస్థితి నెలకొంది. ఎస్ఆర్ఎస్పీ కాల్వ ద్వారా అందే నీటిని అధికారులు నిలిపివేశారు మరో నెల రోజుల్లో చేతికి రావాల్సిన పంట కళ్ళముందే ఎండిపోతుండడంతో రైతులు సాగునీరు అందించేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. కొందరు అప్పులు చేసి బోరు బావులు, బావులు తవ్విస్తున్నారు వాటిలో కూడా నీరు అంతంత మాత్రమే వస్తుందని దీంతో దిగుబడి తగ్గుతుందని ఆవేదన చెందుతున్నారు .రాత్రి పగలు తేడా లేకుండా పొలాల వద్ద ఉంటున్నామని వారు వాపోయారు మండల కేంద్రానికి చెందిన ఒక రైతు తనకున్న 30 గుంటల భూమితో పాటు మరో ఎకరం భూమిని కౌలుకు తీసుకొని వారిపంట స సాగు చేస్తున్నాడు ఇప్పటివరకు ఎస్సారెస్పీ కాల్వ నీళ్లు అందాయి ఇప్పుడు కాల్బ నీళ్లు నిలిచిపోవడంతో చుట్టుపక్కల రైతులు బోరు బావుల నీళ్లు కిరాయికి పెట్టాడు .భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లు అద్దెక్కించిన రైతులు నీళ్లు ఇవ్వమని నిరాకరించారు పొట్ట దశలో ఉన్న పొలానికి నీళ్లు అందించకపోతే దిగుబడి తగ్గే అవకాశం ఉందని దిగులు చెందాడు .ఇప్పటికే సుమారు లక్ష రూపాయల పైగా పెట్టుబడి పెట్టాడు నీళ్లు లేక పంటలు ఎండడం చూసి రైతు గుండె విలవిలలాడుతుంది మరొక దఫా ఎస్సారెస్పీ నీళ్లు వదలాలని అధికారులను కోరుచున్నాడు..

## నందిగామ తెలుగుదేశం పార్టీకి కోలుకోలేని దెబ్బ ...

### నందిగామ వైసీపీ లో చేరికల జోరు... టిడిపి కూటమిలో బేజారు ...



నందిగామ (**గౌతమ్ న్యూస్ ):** దశాబ్ద కాలాల పాటు నందిగామ తెలుగుదేశం పార్టీలో కీలకంగా పనిచేసిన నేతలు.... నేడు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరడం తో.... మరోసారి తెలుగుదేశం పార్టీ ఓటమి ఖాయం అంటున్న విశ్లేషకులు ... ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైకాపాతీర్థం పుచ్చుకున్న నందిగామ నియోజకవర్గానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు .. ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఎంపీ కేశినేని నాని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ వెంట.... బయలుదేరి గుడివాడలోని... సీఎం జగన్ బస్సు యాత్ర క్యాంపులో... పార్టీలో చేరిన నందిగామ నియోజకవర్గ నేతలు .. పార్టీలో చేరిన వారిలో ... చిరుమామిళ్ల శ్రీనివాసరావు (బుజ్జి) మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వడ్డెల్లి శ్రీనివాసరావు (టిడిపి సీనియర్ నాయకులు) నందిగామ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భర్త .. బోడపాటి బాబురావు (గతంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి) .. సీనియర్ నేత కన్నెగంటి జీవరత్నం .. తెలుగుదేశం పార్టీ మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మావతి గారి సోదరుడు యాదవ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేత మాజీ పోలీసు అధికారి యర్రగొర్ల రామారావు నందిగామ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ లాయర్ గోపు శ్రవణ్ .. ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ కరీముల్లా ఆయన సతీమణి హసీనా బేగం ..

## కంచికచర్ల పట్టణంలో మార్కెట్ యార్డ్ వెనుక వైపు అనుమతులు లేకుండా అక్రమంగా వేసిన లేఅవుట్ (ఆర్ఎస్ నెంబర్ 433/2ఎ) ను ధ్వంసం చేసిన సిఆర్డిఏ అధికారులు





నందిగామ (**గౌతమ్ న్యూస్ ):** అనుమతులు లేకుండా అక్రమంగా వేసిన లేఔట్ ల పై కఠిన చర్యలు తీసుకుంటాం సీఆర్‌డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ సి ఆర్ డి ఏ అధికారులు టిపిఓ వెంకయ్య ఇన్స్పెక్టర్ ఆదిత్య అనుమతి లేకుండా అక్రమంగా వేసిన లే ఔట్లను జెసిబితో ధ్వంసం చేశారు అక్రమ లే ఔట్లను సీఆర్‌డీఏ అధికారులు తొలగించారు వ్యవసాయ భూముల్లో అక్రమంగా వేసిన లే ఔట్లను గుర్తించి సర్వే రాళ్లను తొలగించాలని సీఆర్‌డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ భూములకు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా రోడ్లను నిర్మించి ప్లాట్లుగా విడగొట్టి ప్రజలకు విక్రయిస్తే ప్రభుత్వాదాయానికి భారీగా గండిపడుతుందని పేర్కొన్నారు. కంచికచర్ల పట్టణంలో ఆర్ఎస్ నెంబర్ 433/2%ఖ% నంబర్లలో లే ఔట్లను ధ్వంసం చేశామన్నారు. అనధికార లే ఔట్లలో ప్లాట్లు విక్రయిస్తే చట్టరీత్యా నేరమని తెలిపారు. ఇలాంటి లే ఔట్లలో ప్లాట్లు కొని మోసపోవద్దని హెచ్చరించారు. ఇలాంటిచోట భవన నిర్మాణాలకు అనుమతి ఇవ్వరని సిఆర్డిఏ అధికారులు తెలిపారు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పై జరిగిన దాడి హేయమైన చర్య,దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను....



నందిగామ (**గౌతమ్ న్యూస్ ):** ప్రజాస్వామ్యంలో ఓట్లు కోసం ప్రచారం నిర్వహించుకోవడం లో , ప్రతి ఒక్క రాజకీయ పార్టీ నాయకులకు స్వేచ్ఛ ఉంటుంది, జగన్మోహన్ రెడ్డి ప్రచారంలో భాగంగా విజయవాడలో బస్సు యాత్ర నిర్వహించుచుండగా,ఎయిర్ గన్ తో దాడి చేయడం జరిగినది, ఇది ఒక పథకం ప్రకారం, జగన్మోహన్ రెడ్డి అంతమొందించాలని, ఉద్దేశపూర్వకంగా, హత్యాయత్నంచేసినారు,హత్యాయత్నం కింద ఐపీసీ 307 ప్రకారం ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి, పూర్తి విచారణ జరిపించి, ముద్దాయిలను అరెస్టు చేయాలని, రాష్ట్ర పోలీసు శాఖ వారిని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరుచున్నాము, పేద ప్రజల సంక్షేమం కోసం, పేదల పక్షాన జగన్మోహన్ రెడ్డి పోరాటం చేస్తుంటే, పెత్తందారులు జగన్మోహన్ రెడ్డి దాడులు చేయిస్తున్నారు, ప్రజాస్వామ్యంలో దాడులు చేయడం మంచి పద్ధతి కాదు, ఇట్లు ఎక్కిరాల హనుమంతరావు న్యాయవాది

## శ్రీరామ దండు 108 కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణ మండపాలకు తలంబ్రాలు పంపిణీ







గార్ల (**గౌతమ్ న్యూస్ ):** హిందూ బంధువులు అందరి కి జై శ్రీరామ్ శ్రీ రామ దండు 108 కమిటీ అధ్వర్యంలో సోమవారం స్థానికవర్తక సంఘం భవనం లో మండలం లో శ్రీ రామ నవమి వేడుకలు జరిగే అన్ని కళ్యాణ మండపాలకు తలంబ్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది అయొధ్య రామమందిర ప్రాణప్రతిష్ట నుండి భద్రాచలం శ్రీ రామ చంద్ర స్వామి ఆలయం నుండి వచ్చిన అక్షింతలు మరికొన్ని అక్షింతలు కలిపి గార్ల మండల వ్యాప్తంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణం లకు తయారుచేసిన తలంబ్రాలను స్థానిక మండలం లో శ్రీ రామ నవమి కమిటీలకు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో కమల్ కూమార్ అగార్వల్,కొదుమురి.రాకేష్, పుల్ల ఖండం .శ్రీనివాస్ గూప్తా,అత్తులురి.సత్యనారయణ, రవికుమార్, కట్టా.రమేష్, వెంకట్ మహిళా భక్తులు రమాదేవి గారు, అరుణ ఉమ పుట్టకోట్ట రామాలయం కమిటీ వేంకటేశ్వర స్వామి శ్రీ రామ నవమి కమిటీ అంబేద్కర్ బజార్ శ్రీ రామ నవమి కమిటీ సాయి బాబా గుడి శ్రీ రామ నవమి కమిటీ సీతంపేట,వెంకన్న గుడెం, నగరం, కోత్త పోచారం, పాత పోచారం, గోపాలపురం,ముతితండా,కోట్యాతండా,రాంపురం,కిష్టపురం,గండి శ్రీ రామ నవమి కమిటీ వారు శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాలు స్వీకరించారు మిగిలిన శ్రీ రామ నవమి కమిటీ వారు కూడా త్వరగా తీసుకుని వెళాల్లి అని కొరుక్కుంటున్నాము శ్రీ రామ దండు 108 కమిటి గార్ల

## దాహం తీర్చనున్న ఎమ్మెల్యే రామచంద్రనాయక్



దంతాలపల్లి (**గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల పరిధిలోని దాట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్"రాంచంద్రునాయక్ ప్రత్యేక చొరవతో, ఎండాకాలంలో త్రాగునీటికి సమస్యలు రావొద్దనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే నిధులు ద్వారా దాట్లబిగ్రామంలో నూతన బోరు వేయడం జరిగింది. ఈసందర్భంగా దాట్ల గ్రామ పక్షాన ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.ఈకార్యక్రమంలో దాట్ల ఎంపీటీసీ డీసీసీ ప్రధానకార్యదర్శి కొమ్మినేని సతీష్, గ్రామ అధ్యక్షుడు అయిలయ్య, మండల నాయకులు పోన్నోటి బాలాజీ, స్వర్గం సతీష్, మద్రు శ్రీను, పొడిశెట్టి వెంకట నారాయణ, బషీర్, కన్న సతీష్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును యువత వినియోగించుకోవాలి





మరిపెడ (**గౌతమ్ న్యూస్ ):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని సోమవారం రోజు కలెక్టర్ ఆదేశాల మేరకు డీపీఆర్వో ఆధ్వర్యంలో ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలని ద్వారా మాటలు ద్వారా విన్యాసాలు చేసుకుంటూ అవగాహన సదస్సును,నిర్వహించారు.మద్యానికి, మాంసానికి డబ్బుకి అమ్ముకోకుండ, ప్రలోబాలకి లొంగకుండా ఓటు సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ బంగ్లా బస్టాండ్ లో తెలంగాణ సాంస్కృతిక సారథి బండ వెంకన్న కళాబృందం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాకారులూ గడ్డం రాజమౌళి, భరత్, డప్పు శీను, ప్రవీణ్, అశ్విని, కవిత, పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేయడం పై స్వీప్ అవగాహన కార్యక్రమాలు...!!!





మహబూబాబాద్ బ్యూరో(**గౌతమ్ న్యూస్ ):** సోమవారం జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గారి ఆదేశాల ప్రకారం మహబూబాబాద్ పట్టణంలో పలు ప్రాంతాలలో ఓటర్ అవగాహన కార్యక్రమాలను, స్వీప్ నోడల్ అధికారి జినుగు. మరియన్న ఆధ్వర్యం లో... మున్సిపాలిటీ కార్యాలయం నందు ఓటు నమోదు, ఓటు హక్కు ప్రాధాన్యత, ఎలాంటి ప్రలోభాలు లొంగకుండా ఓటు వేయడం, ప్రజాహిత ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటును వేయడం. అలాగే నూటికి నూరు శాతం అనగా శత శాతం ఓటింగ్ జరుగుట, ఎన్నికల ప్రక్రియలో భాగస్వామైనా ప్రతి అంశాన్ని ఓటరు కు అవగాహన చేస్తూ ఓటు హక్కుని సద్వినియోగం చేసే దిశగా ప్రజలకు అవగాహన చేయడంలో భాగంగానే మార్కెట్, రైల్వే స్టేషన్ ,బస్ స్టేషన్ తదితర ప్రాంతాల్లో సమాచార పౌర సంబంధాల శాఖ వారి సాంస్కృతిక కళా బృందాలతో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ యాదవ్, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, స్వీప్ నోడల్ అధికారి జినుగు మరియన్న, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం రవీందర్ గౌడ్, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్వీప్ కార్యక్రమాల పై స్వీప్ రన్ .....


### స్వీప్ నోడల్ అధికారి మరియన్న ....!!



మహబూబాబాద్ బ్యూరో(**గౌతమ్ న్యూస్ ):** మంగళవారం నాడు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం మహబూబాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాలలో ఓటర్ అవగాహన కు ఓటు నమోదు, ఓటు హక్కు ప్రాధాన్యత, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయడం, ప్రజాహిత ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటును వేయడం, శత శాతం ఓటింగ్ సాధన ఎన్నికల ప్రక్రియలో భాగస్వామైనా ప్రతి అంశాన్ని ఓటరు కు అవగాహన చేయుటకు, ఓటు హక్కుని సద్వినియోగం చేసే దిశగా నిత్య అవగాహన కొరకు స్వీప్ రన్ ను తేదీ.16.04.2024 మంగళవారం నాడు ఉదయం 6 గంటల కు మహబూబాబాద్ పట్టణంలో బస్ స్టాండ్ నుండి ప్రారంభమగును. కావున ఓటర్లు అందరూ ఉత్సాహంగా పాల్గొని జయప్రదం చేయాలని స్వీప్ నోడల్ అధికారి మరియన్న నేడు ప్రకటనలో తెలిపారు.

## రేణుక ఎల్లమ్మ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న

### శ్రీ కొమిరెడ్డి కరం చంద్ శ్రీ కొమిరెడ్డి విజయ్ ఆజాద్





మెట్టుపల్లి (**గౌతమ్ న్యూస్ ):** మల్లాపూర్ మండలం కొత్త దామరాజు పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ గుడి ఎల్లమ్మ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి కరం చంద్ కొమిరెడ్డి విజయ్ ఆజాద్ వీరికి పురోహితులు బాల్య పెల్లి ప్రభాకర్ శర్మ అర్చన చేసి ఆశీర్వదించారు గౌడ సంఘ పెద్దమనుషులు వీరికి సన్మానం చేసి రేణుక ఎల్లమ్మ గుడి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు ,గ్రామ శాఖ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి శంకర్ రెడ్డి నేవురి శ్రీధర్ మాజీ సర్పంచ్ గజ్జి గంగారెడ్డి మాజీ సర్పంచ్ హనుమంతు గౌడ్ ఆడెపు గంగాధర్ నూతిపెల్లి సహదేవ్ నూతిపెల్లి ధర్మరాజు గౌడ సంఘ సభ్యులు గౌడ సంఘ పెద్ద మనుషులు పలుగొన్నారు

## మున్సిపాలిటీ ,సింగరేణి సోలార్ పవర్ ప్లాంట్ కార్మికులు సీఐటీయూ లో చేరికలు





ఇల్లందు(గౌతమ్ న్యూస్ ): స్థానిక ఇల్లందు ఏలూరి భవన్ నందు మున్సిపాలిటీ, సోలార్ పవర్ ప్లాంట్ కార్మికులు వివిధ సంఘాల నుండి సీఐటీయూ చేసే కార్మికోద్యమాలు, పోరాటాలకు ఆకర్షితులై అనేకమంది కార్మికులు సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ జే రమేష్ సమక్షం లో సీఐటీయూ లో చేరారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఏ జే రమేష్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నరేంద్రమోడీ ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నదని ధ్వజమెత్తారు.కార్మికుల చట్టాలు రద్దు చేసి బీజేపీని రాబోవు ఎన్నికలో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో అబ్దుల్ నబి,తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్ కుమార్ మన్యం మోహన్ రావు ,సుల్తానా, లు మాట్లాడారు. ఈ కార్యక్రమం ప్రేమ్ సింగ్ , రాజ్ కుమార్ ,శ్యామ్ ,హరికిషన్ ,కళ్యాణ్,వినోద్ ,శంకర్ ,చుక్కా రాంచందర్ , హుస్సేన్ , ఎన్ సంజీవ్ ,ఎం బి రెడ్డి , కే శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

## మిత్రపక్షాలు సమన్వయంతో పనిచేయాలి..

ఉమ్మడి ఎంపి అభ్యర్థి సీఎం రమేష్



అనకాపల్లి (గౌతమ్ న్యూస్ ): రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మిత్ర పక్షాలు టీడీపీ,బీజేపీ,జనసేన సమన్వయంతో పనిచేయాలని బీజేపీ ఎంపి అభ్యర్థి సీఎం రమేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మాజీ మంత్రి దాడి వీరభద్రరావు ఆధ్వర్యంలో ఆయన తనయుడు దాడి రత్నాకర్ అధ్యక్షతన సోమవారం విని రమణ రైతు భారతి కళ్యాణ మండపంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా సీ ఎం రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి వీరభద్రరావు ను గుర్తించి పదవి ఇచ్చిందని,భవిష్యత్ లో ఇంకా మంచి పదవులు వస్తాయని అభినందించారు.కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.అనకాపల్లి పార్లమెంట్ ను దేశంలోనే నెంబర్ 1 గా కేంద్రం సహకారంతో తీర్చిదిద్దే బాధ్యత తనది అని భరోసా ఇచ్చారు.బీజేపీ,టీడీపీ,జనసేన నాయకులు,కార్యకర్తలు ఈ నెల రోజులు కష్టపడితే గెలుపు ఖాయమన్నారు.కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని తెలియజేసారు.అనకాపల్లి జనసేన ఉమ్మడి అభ్యర్థి ,అసెంబ్లీ అభ్యర్థి మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ఎంపి అభ్యర్థి సీఎం రమేష్ గెలుపు అనకాపల్లి కే కాదు రాష్టానికి కూడా ఎంతో అవసరమన్నారు.అనకాపల్లి పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థుల గెలుపు ముఖ్యం అన్నారు.సీ ఎం రమేష్ గెలుపుతో విశాఖ ఉక్కుకర్మాగారం రక్షణ,ఉత్తరాంధ్ర జీవనాడి పోలవరం నిర్మాణం,ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి అనేక ప్రాజెక్టులు పూర్తిచేసుకోవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారంపూడి పరమేశ్వరావు,మాజీ శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, దాడి జయవీర్,సిఎం రమేష్ తనయుడు రిత్విక్, మళ్ళరాజా ,టీడీపీ,బీజేపీ,జనసేన కార్యకర్తలు ,అదిక సంఖ్యలో దాడి అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనాలు పూర్తయ్యేనా?

అర్ధాంతరంగా నిలిచిన నిర్మాణాలు

పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



టేకులపల్లి (గౌతమ్ న్యూస్ ): మండలంలోని పలు గ్రామాల్లో గ్రామపంచాయతీ భవన నిర్మాణం పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. పనులు నిలిచి ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.నూతన భవన నిర్మాణాలకు చర్యలు తీసుకున్నా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పట్టింపులేనితనంతో పాటు నిధుల లేమితో నిలిచిపోయాయి.మండలంలోఏడేళ్ల క్రితం భవనం పనులు చేపట్టి స్లాబ్ వేసి చేతులు దులుపుకున్నారు.గ్రామాలను నూతన పంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో అందుబాటులో ఉన్న అరకొర భవనంలో పాలన ప్రారంభించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి భవన నిర్మాణాలు పూర్యయేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరుణంలో ప్రతి గ్రామానికి సొంత గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మించాలని సన్నాహాలు ఏర్పాటు చేయడం జరిగింది . కానీ ఆ పనిలో విఫలమైందని చెప్పవచ్చు.మండలంలో గతంలో 12 గ్రామ పంచాయతీలు ఉండగా తెలంగాణ ప్రభుత్వం వచ్చాక 36 గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయడం జరిగింది.కానీ చాలా వరకు గ్రామ పంచాయతీ కార్యాలయాలు అద్దె భవనంలో నడపడం గమనార్హం. ఇందులో పాత గ్రామ పంచాయతీ భవనాలు ఉన్న గ్రామాలు తక్కువ,కొత్తగా ఏర్పడిన,గ్రామ పంచాయతీ కార్యాలయలు ఎక్కువగా ఉన్న కొన్ని సంవత్సరాలుగా అద్దె భవనంలో కొనసాగించాల్సి వస్తుంది. గ్రామ పంచాయతీ కార్యాలయాలకు సొంత భవనాలు కరువయ్యాయి. ఇప్పటికే 10 ఏళ్లు గడిచినా... గ్రామ పంచాయతీలు, గ్రామ పంచాయితీల మరమత్తులు నేటికీ చేపట్టలేదు.కొన్ని చోట్ల సొంత భవనాలు ఏర్పాటు చేయకపోవడం సమస్యగా మారడంతో అద్దె భవనంలో నడపాల్సి వస్తుంది. అద్దె భవనాల్లో సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.గ్రామపంచాయితీ సమావేశాల నిర్వహణకు కార్యాలయంలో స్థలం సరిపోవడం లేక దీంతో సమావేశాలను కొన్ని చోట్ల ఆరుబయటే నిర్వహించుకోవాల్సి వస్తోందని స్థానిక పంచాయతీ కార్యదర్శి చెప్పకనే చెబుతున్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల స్పందన మరియు అగ్నిమాపక సేవలు శాఖ, జోన్ 1




అనకాపల్లి (గౌతమ్ న్యూస్ ): అనకాపల్లి అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలు లో భాగంగా రెండోవ రోజున జిల్లా అగ్నిమాపక అధికారి, అనకాపల్లి ఆర్.వి రమణ వారి ఆధ్వర్యంలో కేంద్ర అధికారి బి. నరసింగరావు గారు మరియు సిబ్బందితో వాహనములు కేంద్రం నుండి ర్యాలీగా బయలుదేరి నాలుగు రోడ్లు కూడలి, పెరుగు బజారు, రింగ్రోడ్డు జంక్షన్ మీదుగా వెళుతూ ప్రజలకు అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు కరపత్రాలు ద్వారా తెలియ చేస్తూ రింగ్ రోడ్ కోడలి వద్ద వాటర్ డెమో ఇవ్వడమైనది అక్కడినుండి మరల రైల్వే స్టేషన్ మీదగా బస్టాండు, స్లమ్ ఏరియా నందు ప్రజలకు అవగాహన కల్పిస్తూ మరియు సిఎంఆర్ మాల్ లో సిబ్బంది అందరికి అగ్ని ప్రమాద నివారణపై అవగాహన కల్పించి కేంద్రానికి తిరిగి రావడమైనది

# సూర్య తండ గ్రామ లైబ్రరీ కి బుక్స్ పంపిణి

నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్, మిషన్ విజ్ఞాన్ ప్రాజెక్ట్ తరుపున బుక్స్ పంపిణి చేసిన సురేష్ బిజ్జం




మహబూబాబాద్ /ఖమ్మం (గౌతమ్ న్యూస్ ): నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్, తమ విలేజ్ డెవలప్మెంట్ సర్వీస్ వింగ్ సూర్య తండ గ్రామ లైబ్రరీకి 55 పుస్తకాలు, దాత సురేష్ బిజ్జం బెంగళూరు సహకారంతో, ఉచితంగా పంపిణి చేసినట్లు, ఫౌండేషన్ ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ శివాలాల్ తెలిపారు. అందులో పాలిటెక్నిక్, ఎన్.ఎమ్.ఎమ్.ఎస్ స్కాలర్షిప్, ఇంగ్లీష్ డిక్షనరీ, ప్రేరణ పుస్తకాలు, వివిధ రకాల పుస్తకాలు వున్నాయి. అలాగే మోతిలాల్ భావుసింగ్ మెమోరియల్ ఫౌండేషన్ తరుపున గ్రామ లైబ్రరికి, పుస్తకాలు పెట్టుకోవడానికి బీరువా దానం చేసారు. అబ్దుల్ కలాం యూత్ అసోసియేషన్ మరియు నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ స్వచ్చంద సంస్థలు కలిసి వాంకుడోత్ తండలో డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిపినట్లు శివాలాల్ తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విద్యార్థులకు పాటలు, డాన్సింగ్, పద్యాలు, క్విజ్, పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికీ నోటుబుక్స్, పెన్స్ బహుమానంగా ఇచ్చారు. మీటింగ్ లో డాక్టర్ అంబేద్కర్ కృషి, దేశాభివృద్ధి కోసం చేసిన ప్రయత్నాలను ఊరి ప్రజలకు కోటేష్ ఇంజనీర్, అనిల్ కుమార్ ఇండియన్ ఎయిరఫోర్స్ తెలియజేసారు. అలాగే మన వంతు భాద్యతగా ఊరి అభివృద్ధి కోసం చేయాల్సిన సేవ కార్యక్రమాలు మరియు అభివృద్ధి మార్గాలను గూర్చి వివరించారు. నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మోహన్ సీనియర్ రీసెర్చ్ ఇంజనీర్ ఆన్లైన్ మీటింగ్ లో మాట్లాడుతూ, తమ ఫౌండేషన్ చేసే సేవ కార్యక్రమాలను వినియోగించుకోవాలని, విద్యార్థులు గ్రామ అభివృద్ధి కోసం చేసే కార్యక్రమాలను సహకరించాలని, కలిసి ప్రయత్నం చేస్తే, గ్రామ అభివృద్ధి అన్ని రంగాల్లో సాధించవచ్చు అని సందేశం ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం సహకారం అందిస్తున్న నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్, అబ్దుల్ కలాం యూత్ అసోసియేషన్ స్వచ్చంద సంస్థలకు, మరియు శ్రీ భావ్సింగ్ మెమోరియల్ ఫౌండేషన్ గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా సహకారం అందిస్తామని గ్రామ ప్రజలు తెలియజేసారు. ఈ సేవ కార్యక్రమంలో కోటేష్ ఇంజనీర్, అనిల్ కుమార్ ఇండియన్ ఎయిరఫోర్స్, శివాలాల్, రవి, పవన్, సందీప్, నందులాల్, తదితరులు పాల్గొన్నారు.

# చోడవరంలో మేమంతా సిద్ధం

అభివృద్ధికి, విధ్వంసానికి తేడా ను వైసీపీ నాయకులు ప్రతి ఇంటికి తెలియజేయండి..ఎంపీ వై.వి.సుబ్బారెడ్డి.

సిఎం రమేష్ కు ఢిల్లీ తెలియడం కాదు, జిల్లాలో ఏ గల్లి ఎక్కడుందో తెలుసుకో..ఎంపీ అభ్యర్థి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు.

వైయస్ఆర్సీపీ చోడవరం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం




అనకాపల్లి (గౌతమ్ న్యూస్ ): చోడవరం, ఏప్రిల్,15. ఎంపీ వై.వి.సుబ్బారెడ్డి రాష్ట్రంలో అధికారాన్ని తేదికించుకోవాలని ఒక అభద్రత భావంతో రౌడీ మూకలను తయారు చేసి సీఎం జగన్మోహన్ రెడ్డి మీద హత్యాయత్నానికి పాల్పడ్డారని, నియోజకవర్గాల్లోని 4 మండలాల్లో ప్రతి ఇంటికి కార్యకర్తలు వెళ్లి సంక్షేమ పథకాలను, చేసిన మంచిని వివరించాలని కార్యకర్తలకు సూచన చేశారు. స్థానిక నాయకత్వాన్ని బలపరిచి నాయకులు కార్యకర్తలు విజయం దిశగా కృషి చేయాలని ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చోడవరం వైసిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన తెలిపారు. డిప్యూటి సీఎం బూడి ముత్యాలనాయుడు పార్టీ కార్యకర్తలు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం నిరంతర కృషి చేయాలి మనకు కావాల్సిన సలహాలు సూచనలు అన్నదండలు ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి సూచనలతో ముందుకు సాగాలని, ఏ గడపకు వెళ్ళిన అక్క చెల్లెమ్మ అవ్వ తాతలు పొందుకున్న సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆదరిస్తున్నారని, ఫోర్జరీ సంతకాలతో అడ్డదారిలో సంపాదించడని, 100 కోట్లు పెట్టుబడితో వేల కోట్లు సంపాదించాలనే ఆలోచనతో ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ ఉన్నాడని, ఇన్నాళ్లు ఎంపీగా ఉండి కూడా ఏనాడు ప్రత్యేక హోదా గురించి మాట్లాడిన వ్యక్తి నేడు అనకాపల్లి అభివృద్ధి గురించి మాట్లాడం విడ్డూరమని, అభివృద్ధి అంటే ఢిల్లీ గల్లీలో తిరగడం కాదని జిల్లాలోని సమస్యలు వెతికి పరిష్కరించాలని, అలాంటి ఆలోచన సియం రమేశ్ కు లేదని అన్నారు. సీఎం రమేష్ కు టిడిపి భావజలమే తప్ప బిజెపి భావజాలం ఏ కోశానా లేదని, గ్రామాల్లో ఉన్నటువంటి చిన్నపాటి సమస్య దగ్గర నుండి అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా పూర్తి అవగాహన కలిగిన నాయకుడు మాత్రమే ఓటేసి గెలిపించుకోవాలని కోరారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న విధంగానే భవిష్యత్తులో కూడా ప్రజానీకానికి అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చోడవరంలో వైసీపీ నాయకులు పార్టీని నమ్ముకున్నావారని, ప్రతిపక్షాల వాళ్ళకి కళ్ళు తెరిచే విధంగా మనందరం కూడా ఒక్కొక్కరు ఒక్కో సైనికుడిగా మారి జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ విజయం సాధించవలసిన అవసరం ఎంతైనా ఉందని వైసీపీ ముఖ్య నాయకులకు స్థానిక ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అదే విధంగా ఈరోజు ప్రతి పేదవాడు హాయిగా ఐదు వేళ్ళూ నోట్లో వెళ్తున్నాయి అంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చొరవ వల్ల ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ద్వారా ?3 లక్షల నుండి ?5 లక్షలు లబ్ది పొందారని, తమిళనాడు ముఖ్యమంత్రి కూడా ఒక బృందాన్ని పంపించి రాష్ట్రంలో అమలు చేస్తున్న విధి విధానాలను తెలుసుకుని వారి రాష్ట్రంలో అమలు చేయాలనుకోవడం గమనార్హం అని, సియం జగన్ పై జరిగిన దాడిని ఖండించారు. వైసిపి పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ టీడీపీ ప్రభుత్వ హయాంలో హామీలు నెరవేర్చకుండా అన్ని చెప్పి మోసం చేసి మరి మళ్ళీ 2019 విడిపోయి మళ్ళీ 2002లో కలిసి ఇదే మళ్లీ కోటమ్మ ఏర్పడి జగన్మోహన్ రెడ్డి గారిని ఓడించడానికి కొట్టాలు కుతంత్రాలు పడుతున్నారు అందరికీ ఉంది ఈ సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలన్న రైతు భరోసాలు కొనసాగాలన్న సచివాలయం ప్రజలకు సేవలు అందించాలని అవినీతి లేకుండా రాజకీయాలకతీతంగా పార్టీలకు ప్రతి పేదవారికి మేలు జరగాలన్న మళ్లీ జగన్మోహన్ రెడ్డి గారి ముఖ్యమంత్రి మీ మీ గ్రామాల్లో డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయడం ద్వారా జరిగింది చెప్పడానికి. తెలుసుకోగలరు. స్థానికుడు పిలిస్తే పలికే వ్యక్తి గెలుస్తాడు. వాళ్ళు బ్రతికి ఎవరు చేయి చాపకుండా సీఎం రమేష్ ఇంటికి పంపించడానికి ప్రదర్శితంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి, నాలుగు మండలాల జడ్పిటిసిలు ఎంపీపీలు పార్టీ అధ్యక్షులు వార్డు సభ్యులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆర్టీసీ కండక్టర్ కు సన్మానం




మరిపెడ (గౌతమ్ న్యూస్ ): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిధిలోని రాంపురం గ్రామపంచాయతీ జరిగిన అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో మన జాతి బిడ్డ ఆర్టీసీ కండక్టర్ గుగ్గిళ్ల నర్సయ్య బురహనపురం. రాంపురం అంబేద్కర్ యువజన సంఘం తరపున సన్మానం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సంఘ సభ్యులు బాలాజీ,మిడతపల్లి ఎల్లయ్య, ఆర్టీసీ కండాక్టర్ గుగ్గిళ్ల నర్సయ్య, గ్రామ అంబెడ్కర్ కమిటీ నాయకులు పాల్వాయి యాకయ్య, చింత రమేష్, బందు యాకయ్య, బందు కృష్ణ, చింత వెంకన్న, పాల్వాయి ఎల్లయ్య, బందు వీరన్న, బందు పర్శరాములు (చిన్న), కొమ్ము రమేష్, గుండెపాక రాంబాబు, చింత యాకయ్య, పాల్వాయి ఇద్దయ్య, బందు రామన్న, పాల్వాయి బాబు, చింత నవీన్, పాల్వాయి జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16న భూపాలపల్లిలో నిర్వహించ తలపెట్టిన వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాక సమావేశాన్ని విజయవంతం చేయండి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.



చిట్యాల (గౌతమ్ న్యూస్ ): ఈనెల రేపు అనగా ఏప్రిల్ 16 మంగళవారం రోజున ఉదయం 10 గంటలనుండి భూపాలపల్లి శివారులోని ఏఎస్ గార్డెన్స్ కుందూరు పల్లిలో వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని కి భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నాయకులతో నిర్వహిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఒక ప్రకటనలో మీడియాకు తెలియజేశారు ఈ యొక్క సమావేశానికి వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య వరంగల్ పార్లమెంటు ఎన్నికల బాధ్యులు పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మరియు వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల శాసనసభ్యులు కూడా హాజరవుతున్నారని అదేవిధంగా పలువురు జాతీయ రాష్ట్ర నేతలు కూడా రానున్నారని తెలిపారు కావున ఇట్టి సమావేశానికి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధాల సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్ తెలిపారు.

## మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బలరాం నాయక్ దే గెలుపు

ధరావత్ మోహన్ కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి



చిన్న గూడూరు (గౌతమ్ న్యూస్ ): వచ్చే పార్లమెంటే ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ అధిక మెజారిటీతో కైవసం చేసుకోవడం ఖాయం కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి ధరావత్ మోహన్ అన్నారు. సోమవారం స్థానిక మండలం కేంద్రంలోని విలేకరులతో వారు మాట్లాడుతూ 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చెందలేదు అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేయకుండా నిర్లక్ష్యం చేశారని కాంగ్రెస్ పార్టీ హయాంలోని నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత గత ఎన్నికల అప్పుడు మా మండలానికి వచ్చిందే తప్ప గెలిచిన తర్వాత ఒకసారి కూడా మా గ్రామాలలోకి రాలేదని కనీసం పిరకడు మట్టి కూడా పోయలేదు అని చెప్పుకొచ్చారు. డోర్నకల్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి మెజారిటీ వచ్చిందో పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అదే మెజారిటీ వస్తుందని అన్నారు. అంతేకాకుండా మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ సుమారు లక్షకు పైచిలుకు ఓట్ల భారీ మెజారిటీతో గెలవబోతున్నాడని మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## కశంకోట మండల వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్



అనకాపల్లి (గౌతమ్ న్యూస్ ): కశింకోట మండలం తాళ్లపాలెం గ్రామంలో కశింకోట మండల వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు మండల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న మలసాల భరత్ కుమార్ ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల్లో చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించమని చెప్పారు.. ఈ కార్యక్రమంలోఅనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లి బాబు, జడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మిగున్నయ్య నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్ ,వైస్ ఎంపీపీ లు పెంటకోట జ్యోతి శ్రీనివాస్, నమ్మి మీనా గణేష్, మరియు కసింకోట మండలంలో గల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీరామ నవమి దృష్ట్యా భద్రాచలం పట్టణ,పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు,వాహన దారులకు విజ్ఞప్తి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్ ):** శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 16,17 తేదీల్లో భద్రాచలం విచ్చేయు భక్తుల రద్దీ దృష్ట్యా భారీ వాహనాలు,గూడ్స్ వాహనాలు మరియు ఇతర పెద్ద వాహనాలను పట్టణంలో రాకుండా నిషేధించడం జరుగుతుందని ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలియజేసారు.భారీ గూడ్స్ వాహనాలు అత్యవసరమైతే తప్ప పట్టణంలో రాకుండా పోలీసువారి ఆంక్షలను గమనిచవలసినదిగా కోరారు.కళ్యాణం,పట్టాభిషేకం కార్యక్రమాల సందర్భంగా మిథిలా స్టేడియం చుట్టూ ట్రాఫిక్ ఆంక్షలు విధించే అవకాశం ఉన్నందున ఈ విధమైన నిబంధనలు పాటించాలని వాహనదారులకు సూచించారు.ఇప్పటికే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్యూఆర్ కోడ్ ను మరియు ఆన్లైన్ లింకు (https://bhadrachalam.netlify.app/) ను రూపొందించడం జరిగిందని తెలియజేసారు.కావునా ఈ రెండు రోజుల పాటు భద్రాచలం పట్టణానికి విచ్చేసే భక్తులు,వాహనదారులు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.


## భద్రాచలం రాములోరి లగ్గానికి సిరిసిల్ల చీర

ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఇస్తున్న వెల్ది హరిప్రసాద్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** భద్రాద్రి సీతారాముల కళ్యాణానికి సిరిసిల్ల సీతమ్మ కళ్యాణం చీర ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఇస్తున్న వెల్ది హరిప్రసాద్. ఈ చీర బరువు 800 గ్రాములు ఉంటుంది. ఇందులో రెండు గ్రాముల బంగారం,150 గ్రాముల వెండి, పట్టు దారాలతో నేశాడు. చీర కొంగులో సీతారాముల కళ్యాణం బొమ్మనేయడం విశేషం.

## డాక్టర్ కడియం కావ్యకు మద్దతు తెలిపిన బైండ్ల సంఘం



వరంగల్ **(గౌతమ్ న్యూస్ ):** వరంగల్ పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య కు మద్దతు తెలియజేస్తున్నట్లు బైండ్ల సంఘం రాష్ట్ర కమిటీ ప్రకటించింది. అన్మకొండ లోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో వారి నివాసంలో అన్ని రాజకీయ పార్టీల బైండ్ల సంఘం ప్రతినిధులు కలిసి తమ మద్దతు ప్రకటిస్తున్నట్టు ఆ లిసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏదుల్ల గౌరీశంకర్ ప్రకటించారు.వరంగల్ పార్లమెంట్ పరిధిలో సుమారు ముప్పై వేల పై చిలుకు ఓట్లు కడియం కావ్యకు మూకుమ్మడిగా వేయుంచి వారి గెలుపుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. లిమాదిగ సామాజిక వర్గానికి తరతరాల నుండి పౌరోహిత్యం చేస్తూ స్నేహపూర్వంగా కలిసిమెలిసి జీవిస్తున్న బైండ్ల సామాజిక వర్గాన్ని కించపరుస్తూ, ఉపకులాల అభివృద్ధిని జీర్ణించుకోలేక మందకృష్ణ మాదిగ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారులు చిట్టంపల్లి శ్రీనివాస్ రావు, ఇంద్రపల్లి వెంకటేశం, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఏర్పుల భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల గాలయ్య, రాష్ట్ర కార్యదర్శులు ఇంద్రపల్లి సంజీవ, బీజ్జపల్లి రవి, ఉప్పునూతల నర్సింగ్ రావు, మారపాక సుధాకర్, జనగామ జిల్లా అధ్యక్షులు మారపాక మనోహర్, వనపర్తి జిల్లా అధ్యక్షులు కోడిగంటి రామ్ చందర్, నాయకులు బరుపట్ల శ్రీనివాస్, ఇంద్రపల్లి రాజేందర్, గంగుల శ్రీనివాస్, ఇంద్రపల్లి రమేష్, జీలుకర రంజిత్, కడియం సురేష్ గార్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పై దాడిని ఖండించిన మాజీ సర్పంచ్ విజయ కుమారి

నందిగామ**(గౌతమ్ న్యూస్ ):** వీరులపాడుమండల పరిధిలోని చట్టన్నవరం గ్రామం మాజీ సర్పంచ్ మాతంగి విజయ్ కుమారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై దాడి చేసిన వ్యక్తులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ఆమె మాట్లాడుతూ జెడ్ ప్లస్ సెక్యూరిటీ కలిగిన సీఎం జగన్మోహన్ రెడ్డి పై దాడి హేయమైన చర్య అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు చేయడం దారుణమా అని తెలిపారు. ఎన్నికల కమిషన్ కూడా స్పందించి దాడులపై ప్రత్యేక దృష్టి సారించి సిబిఐ ద్వారా నిందితులను పట్టుకొని శిక్షించాలని ఆమె కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు అడిగి హక్కు ప్రతి ఒక్కరికి ఉందని ప్రచారం చేసుకునే వారిపై దాడులకు పాల్పడడం సరైన పద్ధతి కాదని తెలిపారు. సామాన్యులు సైతం ఎన్నికల్లో పోటీ చేయడానికి భయపడే విధంగా దాడులు చేస్తున్నారని ఇది అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి విరుద్ధమని తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రజలకు ప్రశాంత వాతావరణ కలిగేలా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## బయ్యారం మండలంలో గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడి





బయ్యారం**(గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం ఎస్ఐ మౌలానా తన సిబ్బంది తో కలిసి పత్య తండలో ఎక్సైజ్ రైడ్ చేసి 200 లీటర్ల బెల్లం పానకం 10 లీటర్ల నాటుసారా స్వాధీన పరచుకుని నాటుసారా కాస్తున్న ఈశ్లవత్ భాస్కర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు,ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో బెల్లం రవాణా చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని,అదే విధంగా గుడుంబా కాసే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని నాటు సారా కాసే వారిపై పిడి యాక్ట్ అమలు చేస్తామని అన్నారు,ఈ దాడుల్లో ఎస్ఐ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొని గ్రామంలో గుడుంబా నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# కనిపించని పంచాయతీ కార్యదర్శులు.. పట్టించుకోని అధికారులు!

మండలంలో పంచాయతీ కార్యదర్శి ఎక్కడ నివాసం...

స్థానికంగా లేకపోవడంతో ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేకుండా పోతుంది.

పంచాయి కార్యదర్శుల నివాసం ఎక్కడ.....!

పంచాయతీరాజ్ చట్టం 1994 ప్రకారం .....?

స్థానికంగానే నివాసం ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

టేకులపల్లి**(గౌతమ్ న్యూస్ ):** గ్రామస్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయ పరిచడమే కాకుండా సమగ్ర సమాచారం సేకరించి ప్రజాప్రతినిధులకు అందించడానికి.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ గ్రామ పంచాయతీకి కార్యదర్శిని నియమించి ఇటీవలే వారికి జీతాలు సైతం పెంచిన చేసిన విషయం తెలిసిందే. పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీ పరిధిలోనే నివసిస్తూ గ్రామ పంచాయతీ ఆధీనంలో పనిచేయాలి. సర్పంచ్ ఆదేశాల మేరకు పంచాయతీని సమావేశ పరుస్తూ గ్రామ పంచాయతీ సమావేశాలు, ఇతర కమిటీ సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలి. అయితే, ఈ నిబంధనలను తుంగలో తొక్కి వాటికి భిన్నంగా ప్రవర్తిస్తున్నారు మండలంలోని కొందరు పంచాయతీ కార్యదర్శులు. గ్రామ పంచాయతీలుండగా సగానికి పైగా పంచాయతీ కార్యదర్శులు గ్రామంలో ఉండటం లేదని ప్రజలు ఆరోపణలున్నాయి. గ్రామపంచాయతీ కార్యక్రమాల నిర్వహణ, వార్డు సభ్యులు, సర్పంచ్‌ల మధ్య సంధాన కర్తగా, గ్రామ సభల నిర్వహణ, ప్రభుత్వ పథకాల ప్రచారం వాటి అమలు, పింఛన్ల కోసం వచ్చే దరఖాస్తుల స్వీకరణ, మంజూరు, గ్రామంలో జనన మరణం రికార్డుల నమోదు, మండల పరిధిలో పంచాయతీ రాజ్, విద్య, వైద్య, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్, రోడ్డు రవాణా వివిధ శాఖల అధికారులకు కావలసిన సమాచారాన్ని చేరవేయడం. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమం విజయవంతం చేయడంలో కారోబార్‌ల పాత్ర కీలకమైంది. గ్రామ నర్సరీలు, పల్లె ప్రకృతి వనాల రక్షణ, ఉపాధి కూలీలకు పని కల్పించడంలో కార్యదర్శులకు అండగా ఉండి పల్లె ప్రగతి కార్యక్రమాలు నిర్వహిస్తారు కానీ స్థానికంగా లేకపోవడం వల్ల ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేక కుండ పోతుంది మండల గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

### గుమాస్తాలదే హవా

మల్టీపర్పస్ వర్కర్లలోనే ఒకరిని గుమాస్తాగా ఏర్పాటు చేసుకొని సగం బాధ్యతలు వారికే అప్పగిస్తున్నారు. ఈ తీరు మండలంలో ప్రత్యక్షంగా కనబడుతోంది. దీంతో ఇప్పటికీ కొన్ని పంచాయతీల్లో గుమాస్తాలదే హవా కొనసాగుతోంది. పంచాయతీ విధులను బాధ్యతారహితంగా వ్యవహరించడమే కాక వారి విధులను సైతం మల్టీపర్పస్ వర్కర్లకే అప్పగిస్తూ వాళ్ళు మాత్రం మొక్కుబడికి కార్యాలయానికి వస్తుండటంతో అలాంటి పంచాయతీ కార్యదర్శులు మాకెందుకని, ఇటువంటి వారిపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఏమైందని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల ఓ పంచాయతీ కార్యదర్శి ఓ కీలక మండల స్థాయి ప్రజాప్రతినిధితో మర్యాద లేకుండా పిలిచారని దానికి వారు భాదపడినట్టు సమాచారం. ఇన్ని జరుగుతున్నా మండల అధికారులు మాత్రం కార్యదర్శులను వెనకేసుకొనిరావడమేమిటని ఇందులో ఉన్న అంతర్యమేమిటోనని ప్రతిఒక్కరూ అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి వారివల్ల బాధ్యతగా ఉత్సాహంగా పనిచేసే కార్యదర్శులకు చెడ్డపేరు వస్తుందని తోటి కార్యదర్శులే అంటున్న పరిస్థితి నెలకొంది. తక్షణమే ఇటువంటి బాధ్యతలేని కార్యదర్శులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకొని వారి స్థానంలో నూతన బాధ్యతగల నూతన పంచాయతీ కార్యదర్శులను నియమించి గ్రామాలని అభివృద్ధి దిశలో నడిపించాలని ప్రజలు కోరుతున్నారు.

### పంచాయితి కార్యదర్శుల నివాసం ఎక్కడ.....!

గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి గా పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు తాము పని చేస్తున్న చోటే నివాసం ఉండాలని పంచాయతీరాజ్ చట్టం చెబుతున్న. కాని కొంతమంది కార్యదర్శులుగ్రామాలకు దూరంగా ఉండడంతో పరిపాలన ఎటు వెళుతుందో అర్థం కావట్లేదు,అందువల్ల గ్రామాల్లో ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేకుండా పోతుంది. పంచాయతీరాజ్ చట్టం 1994 ప్రకారం గ్రామంలో పనిచేస్తున్నటువంటి పంచాయతీ కార్యదర్శి అదే గ్రామంలో నివాసం ఉంటూ ప్రభుత్వ ఆస్తులకు ఎటువంటి ఆక్రమాలు గురికాకుండా కాపాడాలని చట్టం చెబుతుంది. కానీ ఏ పంచాయతీ కార్యదర్శి తను పనిచేస్తున్నటువంటి గ్రామంలో ఉండకపోవడమే కాకుండా ప్రభుత్వ ఆస్తులకు ఎటువంటి రక్షణ కూడా కల్పించలేకపోతున్నాడు, కేవలం మీరిప్ప గ్రామాల్లో మాత్రమే కాదు పట్నాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో,పట్టణాల్లో ప్రజాధనం కాపాడవలసిన బాధ్యత గ్రామ కార్యదర్శిఉంటుంది, గ్రామ కార్యదర్శి స్థానికంగా ఉండకపోవడంతో ఆయా గ్రామంలో ఏం జరుగుతుందో తెలుసుకోలేకపోవడం గమనార్హం, సెలవు దినాలలో, అధికారులు ఎవరూ లేకపోవడంతో స్థానికుల తమ ఇష్టానుసారంగా అక్రమ మట్టి తోలకాలు, డ్రైనేజీ పై అక్రమ నిర్మాణాలు,ప్రభుత్వ ఆస్తులకు భంగం కల్పించడం లాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు, ఇకనైనా అధికారులు స్పందించి ఎవరైతే గ్రామాల్లో పనిచేస్తున్నారు ఆ కార్యదర్శులను స్థానికంగానే నివాసం ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# వరంగల్ ఎంపీగా పోటీ చేస్తాను

ఆశీర్వదించండి, అవకాశం ఇవ్వండి

కేయూ తెలంగాణ ఉద్యమకారులకు టికెట్ ప్రకటించకపోవడం సిగ్గుచేటు

కెయూ విద్యార్థి ఉద్యమకారుడు

ఏబీఎస్ఏఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్



హన్మకొండ**(గౌతమ్ న్యూస్ ):** వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లుకాకతీయ యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమకారుడు ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ తెలిపారు. హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు కాకతీయ యూనివర్సిటీ తెలంగాణా ఉద్యమకారులకు ఎంపీ టికెట్స్ ప్రకటించకపోవడం సిగ్గుచేటనీ, తెలంగాణా స్వరాష్ట్రము కోసం పోరాడిన ఉద్యమకారులను వివిధ రాజకీయ పార్టీలు ఎంపీ టికెట్స్ ఇవ్వకుండా మోసం చేయడం జరిగిందని, వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని గత కొన్ని ఏళ్లుగా విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్ననని, ఎంతోమంది విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తున్న క్రమంలో నాపై ఎన్నోసార్లు కేసులు అయినా కానీ పట్టించుకోకుండా విద్యార్థుల పక్షాన ఉండి పోరాటం చేయడం జరిగిందనీ, అదేవిధంగా తెలంగాణా ఉద్యమ సమయంలో తెలంగాణా స్వరాష్ట్రము కోసం విద్యార్థులతో కలిసి ఉద్యమాన్ని నడిపించిన క్రమంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నాపై కేసులు పెట్టిస్తూ పోలీసులతో లాఠీచార్జీలు, అరెస్టులు చేయించిన కానీ తెలంగాణా స్వరాష్ట్రము కోసం పోరాటం చేసానని మంద నరేష్ గుర్తు చేసారు. స్వార్ధ ప్రయోజనాలకోసం పార్టీ లు మారుతున్న రాజకీయ నాయకులను ప్రజలు నమ్మొద్దని రాబోయే ఎన్నికల్లో వారికీ తగిన బుద్ది చెప్పాలని ఓటర్లనీ కోరారు. నిత్యం విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న నాకు విద్యార్థులతో పాటు, వారి తల్లిదండ్రులు, పార్లమెంట్ ఎన్నికల్లో నాకు అండగా ఉండాలని అన్నారు. నేను పూర్తి స్థాయిలో విద్యార్థుల సమస్యలకోసం, వారి హక్కులకోసం పోరాడుతున్నానని ఓటు అడిగే హక్కు నాకు ఒక్కడికే ఉందని అన్నారు. పూటకో పార్టీలు మారుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్న రాజకీయ నాయకులను ఈ ఎన్నికల్లో ప్రజలు ఓడించి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. దయచేసి ఓటర్లు అలోచించి, ఓటు వేసి నాకు మద్దత్తు తెలిపాలని విజ్ఞప్తి చేశారు. అక్రమంగా రాజకీయం చేస్తూ డబ్బులు సంపాదించిన రాజకీయ నాయకులు ఓట్లకు డబ్బులు పంచితే ఓటర్లు తీసుకొని మీ పిల్లల సమస్యల కోసం పోరాడుతున్న నాకు ఓటు వేయాలని అన్నారు. ఇప్పుడు ఉన్న పార్టీల అభ్యర్థులు స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్నారని ఆయన మండిపడ్డారు. వారికి ఈ పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎంపీగా గెలిపిస్తే నీతి నిజాయితీగా పనిచేస్తూ, సమస్యల కోసం పోరాటం చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు అరిస్టాటిల్, వివేకానంద, సిద్దు, నవీన్, కిరణ్, సాయి, వెంకటేష్, సందీప్, కళ్యాణ్, సురేష్, రాజు, రమేష్, నరేందర్, సూర్య, దిలీప్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా జాతీయ కాంగ్రెస్ పార్టీ మీడియా కోఆర్డినేటర్ గా శ్రీ.ఐలపోగు. భాస్కరరావు నియామకం



నందిగామ (గౌతమ్ న్యూస్ ): ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ. బొర్రా. కిరణ్ సూచన మేరకు ఏపీ కాంగ్రెస్ మీడియా సెల్ చైర్మన్ డా. ఎన్. తులసీ రెడ్డి సిఫార్స్ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డీ గారు శ్రీ .ఐలపోగు. భాస్కరరావు ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ గా నియమించారు.

## భద్రాచలం హై లెవెల్ వంతెన ప్రారంభించడం

# చాలా సంతోషంగా ఉంది

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి**(గౌతమ్ న్యూస్ ):** భద్రాచలం వద్ద హై లెవల్ వంతెన ప్రారంభించుకోవడం చాలా సంతోషమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్నారు. సోమవారం భద్రాచలం వద్ద 98.45 కోట్లతో గోదావరిపై నిర్మించిన రెండో వంతెనను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2.3 కిమి పొడవు కాగా ఇందులో 1.25 కిమి పొడవు వంతెన, మిగిలినది అప్రోచ్ రహదారి ఉన్నట్లు తెలిపారు. 7.5 మీటర్లు వెడల్పు తో ఈ వంతెన నిర్మాణం జరిగినట్లు తెలిపారు. మొత్తం 37 స్లాబులతో వంతెన పూర్తి అయినట్లు తెలిపారు. శ్రీరామనవమికి భద్రాచలం విచ్చేయు భక్తులుకు అదనపు వంతెన అందుబాటులోకి రావడం చాలా సంతోషంగా ఉందని వంతెన పూర్తి తో రవాణా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లు తెలిపారు. విజయవాడ నుండి జగదల్పూర్ వరకు ఉన్న రహదారిలో 166వ కిమి వద్ద ఈ వంతెన నిర్మాణం జరిగినట్లు తెలిపారు. 2014 సంవత్సరంలో ఈ వంతెన పనులు ప్రారంభం అయ్యాయని నేడు విజయవంతంగా పనులు ప్రారంభించుకున్నామని అన్నారు. ఈ నెల 17, 18 తేదీల్లో శ్రీరామనవని, మహా పట్టాభిషేకం మహోత్సవాలకు భద్రాచలం



విచ్చేయు భక్తులకు ఒకటే వంతెన ఉండటం వల్ల ప్రయాణికులు, భక్తులలకు ట్రాఫిక్ ఇబ్బందులు నుండి విముక్తి లభించిందన్నారు. పెండింగ్ ఉన్న పనులను కూడా సత్వరమే చేపట్టి పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజ్, ఐటిడిఎ పిఓ ప్రతిక్ జైన్, జాతీయ రహదారుల శాఖ ఈఈ యుగంధర్, డిఈ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## హౌసుల సత్యనారాయణ కు ట్రైలి సైకిల్,అలాగే, ఒక నెలకు సరిపడా నిత్వసర సరుకులు అందజేసిన ప్రముఖ



## సంఘ సేవకులు శివంపేట్ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** శివంపేట మండల రత్నాపూర్ గ్రామంలో ( మాజీ వార్డు సభ్యుడు) హౌసుల సత్యనారాయణ కు రోడ్డు యాక్సిడెంట్ కావడంతో కాలు పని చేయకపోవడంతో, అతని పరమశించిన మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సభ్యుడు ప్రముఖ సంఘ సేవకుడు శివంపేట జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి, ట్రైలి సైకిల్,అలాగే, ఒక నెలకు సరిపడా నిత్వసర సరుకులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రత్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల యాదగిరి తాజా మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి శంకర్ బొగ్గుల విజయ్ కుమార్ వార్డు సభ్యుడు చెర్విలా అశోక్ కుమార్ సోమన్న గారి



రవీందర్ గౌడ్ సార శ్రీకాంత్ బొగ్గుల కుమార్ చాకలి రాములు బ్యాగారి నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## కారాగార విస్తరణ గురించి జిల్లాస్థాయి కమిటీ సమావేశం...!!

మహబూబాబాద్ బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ గారి అధ్యక్షతన, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ చెన్నయ్య, సురేశ్ సెక్రటరీ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కన్వీనర్ గా సీనియర్ మహిళా న్యాయమూర్తి, జైల్ సూపరింటెండెంట్, మహిళా జైల్ సూపరింటెండెంట్ మొదలైనవారు సభ్యులుగా ఉన్న జిల్లా స్థాయి కమిటీ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న కారాగార విస్తరణ గురించి, రాబోయే 50 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకొని జైలు విస్తరణ గురించి కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి గారు మాట్లాడుతూ గౌరవ సుప్రీంకోర్టు వారి ఆదేశానుసారం ఆర్డర్ తేదీ 30-01-2024, పిటిషన్ సివిల్ నెంబర్ 406/2013 మరియు జైలు మాన్యువల్ ప్రకారం రాబోయే 50 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత మహబూబాబాద్ జైలును

## రోడ్డు భద్రతలో భాగంగా ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు




చిట్యాల (గౌతమ్ న్యూస్ ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ కారే ఉత్తర్వుల మేరకు చిట్యాల సిఐ సూచనలతో చిట్యాల ఎస్సై జి శ్రావణ్ కుమార్ ఆదేశానుసారం చిట్యాల మండలంలోని పలు గ్రామాలకు చెందిన 30 ట్రాక్టర్లకి రేడియం స్టిక్కర్లు వేయించారు అనంతరం ఎస్సై మాట్లాడుతూ ట్రాక్టర్ వెనుక వైపు రేడియం స్టిక్కర్ లేనందున రాత్రివేళలో ప్రమాదాలు జరుగుతున్నాయని చిట్యాల మండలంలోని ట్రాక్టర్ల యజమానులనుపిలిపించి రోడ్డు భద్రత గురించి వారికి వివరించి వాటికి రేడియం స్టిక్కర్లు వేయడం జరిగిందని ప్రతి వాహనానికి నెంబర్ ప్లేట్లు తప్పనిసరిగా ఉండాలని లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై 2 ఎండి షాఖాన్ ఏఎస్ఐ మధుసూదన్ కానిస్టేబుల్ లింగన్న నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్

### ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్






హన్మకొండ (గౌతమ్ న్యూస్ ): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కాకతీయ యూనివర్సిటీలో అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ బీ ఎస్ ఏఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాసాధానకోసం ప్రతీ ఒక్కరూ పని చేయాలనీ, ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఏఫ్ కెయూ ఇంచార్జ్ మచ్చ పవన్, కళ్యాణ్. కె,యు వర్కింగ్ ప్రెసిడెంట్ పాడుగుల వివేక్, నంద. కె,యు అధ్యక్షులు దూడపాక నరేందర్, ప్రధానకార్యదర్శి బండారి పృథ్వీరాజ్, ఉపాధ్యక్షులు హర్షచరణ్ రాజ్, అధికార ప్రతినిధి అరిస్టాటిల్, ప్రచార కార్యదర్శి సునార్క రత్నాకర్, సూర్య, అఖిల్, చంటి, కిరణ్, వెంకటేష్ ,సాయి, నర్సింహా, నవ్య , సుబ్బులు, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## అనివార్య కారణాలవల్ల 5కె రన్ వాయిదా



హన్మకొండ (గౌతమ్ న్యూస్ ): జిల్లాలో ఓటరు చైతన్యంపై మంగళవారం ఉదయం 6 గంటలకు నిర్వహించాలనుకున్న 5కే రన్ అనివార్య కారణాలవల్ల వాయిదా వేయడం జరిగిందని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి తదుపరి తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలియజేశారు.

## లోక్ సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి




హన్మకొండ (గౌతమ్ న్యూస్ ): మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికలను నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం హాల్లో ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల నోడల్ అధికారులతో ఈవీఎంలు, ఎలక్ట్రోరల్ రోల్, పోలింగ్ సిబ్బంది-ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు.

## వాహనాల తనిఖీల్లో 1లక్ష 50 వేల రూపాయల నగదు పట్టివేత కేసు దర్యాప్తు చేస్తున్న తాండూర్ టౌన్ సీఐ జి,సంతోష్ కుమార్



వికారాబాద్ జిల్లా (గౌతమ్ న్యూస్ ): తేది 15.04.2024 నాడు ఉదయం 11:00 గంటలకు తాండూరు పోలీస్ స్టేషన్ ముందు జి.సంతోష్ కుమార్, ఇన్స్పెక్టర్ తాండూర్ మరియు సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా మోటార్ సైకిల్ పైన మద్దూరి అరవింద్ కుమార్ తండ్రి సుధాకర్,వయస్సు 22 సంవత్సరాలు,నివాసం సిరిగిరిపేట తాండూర్ మండలానికి చెందిన వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా 1 లక్ష 50 వేల రూపాయలను గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా నగదును తరలిస్తుండడంతో వాటిని సీజ్ చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ట్రెజరీకి పంపించినారు. 50 వేల రూపాయల నగదు దాటితే ఆధారాలు తప్పనిసరి అని మరియు ముఖ్యమైన వస్తువులు తీసుకెళుతున్నా వాటికి ఆధారాలు ఉండాలి, ఆధారాలు లేనిచో సీజ్ చేయబడుతుంది అని తెలిపారు.

# కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి బలం

### పార్టీకి కార్యకర్తలే బలం పెరగాలి పార్లమెంట్ ఎన్నికల్లో అందరం ఐకమత్యంగా పని చేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు



చంద్రుగొండ/అన్నపురెడ్డిపల్లి(గౌతమ్ న్యూస్ ): చంద్రుగొండ అన్నపురెడ్డిపల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం లక్ష్య గార్డెన్ జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మెచ్చ నాగేశ్వరరావు తో కలిసి మాట్లాడారు. కార్యకర్తలు కష్ట పడి పని చేయబట్టే నాయకులుగా తాము ఎన్నో పదవులు అనుభవించామని అన్నారు. కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోయిన ప్రజల్లో ఇప్పుడు మార్పు వచ్చిందని, అవకాశం కోసం ఎదురు చూస్తూ కసితో ఉన్నారని అన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలతో ఏకీభవించి , కంకణబద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు. రానున్న



స్థానిక సంస్థల ఎన్నికలకు పార్లమెంట్ విజయం నాంది కావాలన్నారు. గత ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటు వేసి మోసపోయామని గ్రహించిన ప్రజలు ఈసారి కేసీఆర్ కు మద్దతుగా నిలవాలని, పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కసిగా, సైలెంట్ గా ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. తెలంగాణ, జిల్లా ప్రజల వాణిని పార్లమెంట్ లో వినిపించాలంటే తప్పనిసరిగా బీఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నుంచి గెలిచిన ఇద్దరు పార్లమెంట్ సభ్యులు ఏనాడూ పార్లమెంట్ లో ప్రజల పక్షాన నోరు విప్పలేదన్నారు. తెలంగాణ బిల్లు పెట్టినప్పుడు మొదటి ఓటు తానే వేశానని గుర్తు చేశారు. రైతు బిడ్డగా ప్రజల కష్టాలు కళ్లారా చూశానని, 10 ఏళ్ల అభివృద్ధి ఎలా ఉంది ? ఇప్పుడెలా ఉందో చూస్తున్నామని అన్నారు. తాగు, సాగు నీరు లేక ఎండిన పంటలతో రైతులు తీవ్రంగా నష్టపోయి ,ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఎల్లవేళలా కార్యకర్తలకు వెన్నుదన్నుగా అండగా నిలుస్తానని అన్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ నామాను గెలిపించి కేసీఆర్ కు బహుమతిగా ఇవ్వాలన్నారు. నామ గెలుపునకు ప్రతి ఒక్కరం కంకణబద్ధులము కావాలన్నారు. మాజీ ఎమ్మెల్యే మెచ్చ మాట్లాడుతూ అబద్దాలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ను ఈ ఎన్నికల్లో మట్టి కరిపించాలని అన్నారు. బీఆర్ ఎస్ కు క్షేత్ర స్థాయిలో బలమైన క్యాడర్, కార్యకర్తలు ఉన్నారని, నామాను అత్యధిక మెజార్టీతో గెలిపించి కేసీఆర్ కు గిఫ్టుగా ఇద్దామన్నారు. నామా అజాత శత్రువని, అందరికీ కావాల్సిన నాయకుడు అని అన్నారు. తాత మధు మాట్లాడుతూ ప్రజల్లో మార్పు వచ్చిందని, ఉత్తమ పార్లమెంటేరియన్ నామాను మళ్లీ పార్లమెంట్ కు పంపేందుకు శక్తియుక్తులను ప్రదర్శించాలన్నారు. చంద్రుగొండ, అన్నపురెడ్డి పల్లి మండలాల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు,కమల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు..

# ప్రత్యర్థులెవరైనా సరే.. ఈసారి కమల వికాసమే


### ఖమ్మం బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు

అన్నపురెడ్డిపల్లి(గౌతమ్ న్యూస్ ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ అన్నపురెడ్డిపల్లి మండలం లో భారీ ర్యాలీగా బయలు దేరి మోడీ నాయకత్వంలో బీజేపీని గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు అందరూ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, ఖమ్మంలో బీజేపీ గెలుపు ఖాయమని పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు స్పష్టం చేశారు.



### కుటుంబం:

1920లోనే మాతాత మున్షి(ఇంటర్) చదివారు. పాల్వంచ సంస్థాన్ తహశీల్దార్ గా పనిచేశారు. 1930 భద్రాచలం ఆలయానికి ట్రస్టీగా ఉండేవారు. ఆయన చేతుల మీదుగానే ముత్యాల తలంబ్రాలు ఇచ్చేవారు. మా పెద్దనాన్న జడ్జీ, మా నాన్న అడ్వకేట్ గా పనిచేసేవారు. మా కుటుంబానికి ఆధ్మాత్మిక చింతన అధికంగా ఉండేది. మేం ఆ వాతావరణంలో పెరిగాం. దాంతో నాకూ ఆధ్యాత్మిక భావాలు ఎక్కువగానే ఉన్నాయి. నేను టెన్త్ వరకు పాల్వంచలో, ఆ తర్వాత విజయవాడ, హైదరాబాద్ లో చదివాను. ఆ తర్వాత అమెరికాలో వెళ్లి, కొంతకాలం తర్వాత ఇండియాకే వచ్చేశాం. పలు వ్యాపారాలు చేసి రియల్ రంగంలో స్థిరపడ్డా. 2014లో బీజేపీ భావజాలానికి ఆకర్షితున్నై పలు సోషల్ సర్వీస్ చేశాను.



### జిల్లాలో ప్రచార సరళి ..

నియోజకవర్గాల వారీగా ప్రచారం చేస్తున్నా. మొదట విడత పూర్తి చేసి, త్వరలోనే రెండో విడత కూడా స్టార్ట్ చేస్తాం. ఎక్కడికి పోయినా మాకు అపూర్వ ఆదరణ లభిస్తోంది. ఈసారి కూడా ప్రజలు నరేంద్రమోడీ నాయకత్వాన్నే కోరుకుంటున్నారు. ఎవరెన్ని మాటలు చెప్పినా బీజేపీకే ఓటేస్తామంటున్నారు. ప్రజలందరూ దేశంలో నరేంద్రమోడీ రామరాజ్యాన్ని కోరుకుంటున్నారు. బీద, బడుగు, బలహీన వర్గాల వారు, అన్ని వర్గాల వారు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. నా ప్రచారానికి జాతీయ, రాష్ట్ర నాయకులు కూడా తప్పకుండా వస్తారు. ఇప్పటి వరకు మోడీ ఖమ్మం జిల్లాకు రాలేదు.. ప్రధాని వచ్చే అవకాశం ఉంది.

### ఎంపీగా గెలిస్తే జిల్లా ప్రజలకు ఏం చేస్తారు..?

ప్రచారంలో భాగంగా ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయో నా దృష్టికి వస్తున్నాయి. వీటితో పాటు ప్రధానంగా భద్రాచలం-కొవ్వూరు రైల్వే ప్రాజెక్టు, ఎన్టీపీసీ అదనపు ప్రాజెక్టు, మరో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు తదితర అంశాలపై ప్రధానంగా దృష్టి సారిస్తాం. గత పది సంవత్సరాల్లో ఖమ్మం జిల్లాకు ఏ జిల్లాకు ఏ ఒక్క ప్రాజెక్టు వచ్చిన దాఖలు లేవు. ఇచ్చే ప్రధాని ఉన్నా.. అడిగి తీసుకురావాలనే బాధ్యత లేనివారు గతంలో పనిచేశారు. ఆ పరిస్థితి ప్రజలు గమనించారు. ఈసారి ప్రగతికి, అభివృద్ధికి అవకాశం ఉండే బీజేపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వంలో మోడీ ఉంటే ఆయన ప్రతినిధిగా ప్రజలు గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ బాధ్యతగా అమలు చేస్తాను. ఇక మా పోటీ ధర్మానికి, అధర్మానికి.. న్యాయం, అన్యాయానికి.. పనిచేసేవాళ్లకు, పనిచేయనివాళ్లకు. ప్రత్యర్థులెవ్వరొచ్చినా మాది మొదటి స్థానమే. మాకు ప్రత్యర్థులు ఎవరనేదానిపై దృష్టి పెట్టలేదు.. కారణం ఈసారి బీజేపీ గెలవబోతోంది. ప్రజలు చాలా చైతన్యవంతులు . ఎవరేంటి అనేది ఇప్పటికే ప్రజలకు అర్థం అయిపోయింది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మంలో కమల వికాసం జరగబోతోంది.

### జిల్లాలో బీజేపీకి నాయకత్వ లేమి..

అనేక కారణాల వల్ల బీజేపీ ఇక్కడ బలంగా పుంజుకోలేకపోయిందనేది వాస్తవమే. ఎవరైతే ఖమ్మం కమ్యూనిస్టుల కంచుకోట అనుకున్నారో వారే ఇప్పుడు నోరు మూసుకునే టైం వచ్చింది. ప్రజల్లో బీజేపీకి వస్తున్న ఆదరణ చూస్తే అదే తేటతెల్లం అవుతోంది. ఒకవేళ ఇప్పుడు ఎంపీగా గెలిస్తే రానున్న రోజుల్లో ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ పుంజుకోవడమే కాకుండా 7స్థానాలు సైతం గెలిచే అవకాశం ఉంది. ఈసారి ఒక్కసారి బీజేపీకి ఇవ్వండి. ఆ తర్వాత ప్రగతి చూడండి.

### ప్రతిపక్షాల గురించి..?

ప్రతిపక్షాల గురించి మాట్లాడాల్సిన అవసరం ఏమీ లేదు. కారణం ప్రజలకు అన్నీ తెలిసిపోయాయి. వారు మోసపోయినట్లు గ్రహించారు. మేం అడగకుండానే ప్రజలు ఓట్లేస్తామని స్వచ్ఛందంగా చెబుతున్నారు. మేం ఇప్పుడు ప్రతిపక్షాల గురించి అవసరం లేదు.. ప్రజలు చాలా చైతన్య వంతుల. వారికి అన్నీ తెలుసు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మేం గెలిస్తే ఏం చేస్తామనే చెబుతున్నాం. అన్ని నియోజకవర్గాల్లో త్వరలో పలు పార్టీల నుంచి బీజేపీలోకి భారీగా చేరికలు ఉన్నాయి. చాలామంది తెలుసుకుని బీజేపీ కండువా కప్పుకునేందుకు సిద్ధంగా ఉన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అశ్వారావుపేట నియోజకవర్గంలో అన్నపురెడ్డిపల్లి మండల అధ్యక్షులు బాల కిరణ్, చంద్రుగొండ మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రంగ కిరణ్ , బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు..

## జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు



వికారాబాద్ జిల్లా (గౌతమ్ న్యూస్ ): వరి ధాన్యం కొనుగోలుపై సోమవారం పౌరసరఫరాల శాఖ అధికారులు, తాసిల్దార్లతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఉద్దేశించిన మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికి వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు 122 కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, అవసరాల మేరకు 129 వరి ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే ప్రారంభించబడిన వరి కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో తాసిల్దారు సందర్శించి రైతులకు అవసరమయ్యే సదుపాలను కల్పించేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు మధ్య దళారులను ఆశ్రయించకుండా, ప్రభుత్వ అందిస్తున్న కనీసం మద్దతు ధరకు తమకు అందుబాటులో ఉన్న వరి కొనుగోలు కేంద్రాలలో మాత్రమే తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని ఆయన అన్నారు. 2023-24 ఖరీఫ్ కు సంబంధించిన కష్టం మిల్లింగ్ రైసును (సిఎం ఆర్) వెంట వెంటనే ఎఫ్ సి ఐ కి చేరేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. పౌరసరఫరాల అధికారులు, తహసిల్దార్ లో సమన్వయతో పనిచేస్తూ మిల్లులను సందర్శిస్తూ రోజువారి మిల్లుల సామర్థ్యం మేరకు సీఎంఆర్ ను ఎఫ్సీఐకి డెలివరీ అయ్యేవిధంగా జగన్ తీసుకోవాలని ఆయన అన్నారు. టెలి కాన్ఫరెన్సో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, రాహుల్ శర్మ, పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్ ,పౌరసరఫలాలు జిల్లా మేనేజర్ సుగుణ బాయ్, పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తాసిల్దార్లు పాల్గొన్నారు.

## జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పనులను అనుకున్న లక్ష్యం ప్రకారం లేబర్ సమీకరణ చేస్తూ ప్రజలకు ఉపయోగపడే పనులు చేయించాలి, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి




వికారాబాద్ జిల్లా (గౌతమ్ న్యూస్ ): సోమవారం టేలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టే పనులు పక్కా ప్రణాళిక తో ముందుకెళ్లాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులలో కూలీల సంఖ్య ను పెంచుతూ పనులు చేయి0చాలని, ప్రతి రోజు పనులు పూర్తి అయిన వాటికీ తప్పని సరిగా ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున అనారోగ్యంగా ఉన్న లేబర్ ను ఎట్టి పరిస్తితిలో పనిలో తీసుకోవద్దని, అన్నారు. లేబర్ ఉదయమే వచ్చి పనులు చేసి మధ్యాహ్నం వరకు వెళ్ళే వెళ్ళే విదంగా చర్యలు తీసుకోవాలని, లేబర్ పనిచేసే చోట త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు. గ్రామ పంచాయతి పనులలో లేబర్ సమీకరణ చేస్తూ పద్ధతి ప్రకారం పనులు చేపడితే అనుకున్న లక్ష్యం చేరుకోవచ్చని కలెక్టర్ అన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో, పట్టణ పరిధి లో త్రాగునీటి సరపరా లో ఎలాంటి సమస్యలు యేర్పడ కుండ ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలని , ఎక్కడైనా తాగు నీటి సమస్య ఏర్పడితే అధికారులు వెంటనే స్పందించి 24 గంటల్లో రిపేరు చేసి తాగు నీటి సమస్య రాకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఏం పి డి ఓ లు, కమిషనర్లు అమ్మ ఆదర్శ పాటశాల కమిటి వారితో మాట్లాడి స్కూల్స్ లో మంజూరు అయి పెండింగ్ ఉన్న పనులను మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని ,ప్రతి స్కూల్ లో పిల్ల లకు ఉపయోగపడే పనులు జరగాలని, స్కూల్స్ లో పెండింగ్ పనులు నిర్వహించేందుకు స్పెషల్ అధికారిని నియమించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. టెలి కాన్ఫరెన్సులో డి ఆర్ డి ఎ శ్రీనివాసులు,జిల్లా పంచాయతీ అధికారి జయసుధ ,డి ఈ ఓ ,ఏం పి డి ఓ లు ,ఏపిఓ లు సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## వికారాబాద్ ప్రభుత్వ ఉద్యాన నర్సరీలోని మామిడి చెట్ల యొక్క ఫల సాయం టెండర్లను కోరినట్లు జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి సత్తార్ ఒక ప్రకటనలో తెలిపారు




వికారాబాద్ జిల్లా (**గౌతమ్ న్యూస్** ): వేలం పాటను వికారాబాద్ మండలంలోని ప్రభుత్వ ఉద్యాన నర్సరీ నందు ఈనెల 25 ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ముందుగా లేదా ఈనెల 24 తేదీ సాయంత్రం 5 గంటల లోపు 5 వేల రూపాయలు డిపాజిట్ చేయాలని ఆయన తెలిపారు. బహిరంగ వేలంలో ఎక్కువ మొత్తం పైకం బిడ్డు పలికిన వారికి మాత్రమే లీజుకు అనుమతించబడుతుందని ఆయన అన్నారు. వేలంలో నెగ్గిన వారు పాట మొత్తంలో సగం నగదు చెల్లించాల్సి ఉంటుందని, అలా చెల్లించని ఎడలా అతని పాటను రద్దుచేసి వెంటనే రెండే వ్యక్తికి అనుమతి ఇవ్వడం జరుగుతుంది ఆయన అన్నారు. వేలంలో నెగ్గిన వారు పూర్తి సొమ్మును చెల్లించిన తర్వాతే పంట కోయుటకు అనుమతించడం జరుగుతుందన్నారు. వేలంలో నెగ్గిన వారికి జూన్ 15 వరకు కాల పరిమితి ముగుస్తుందని ఆయన తెలిపారు. పంట లీజు కాలంలో చెట్లకు ఏ విధమైన నష్టం వాటిల్లిన అట్టి నష్టము యావత్తు శాఖ ద్వారా నిర్ణయించబడిన ప్రకారం పాతదారు భరించవలసి వస్తుందని ఆయన వివరించారు. వేలం తేదీ నుండి ఫలావృక్షముల సంరక్షణ, నీటి యాజమాన్యం, కాపలా వంటివి పాట దారుడు మాత్రమే భరించవలెనని ఆయన అన్నారు. వేలం పాటలో అనుకున్న రేటు రానివేళ శాఖపరంగా రద్దుచేయు అధికారం ఉంటుందని ఆయన వివరించారు.

## వరిగుంతం హనుమాన్ టెంపులో నూతన విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభం ఏర్పాటు...





మెదక్ ప్రతినిధి,(**గౌతమ్ న్యూస్** ): కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో హనుమాన్ టెంపులో విగ్రహ ప్రతిష్ట , నూతన ధ్వజ స్తంభం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటీ సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరిగుంతం గ్రామంలో విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభం ఏర్పాటు హాజరైనందుకు ఎంతో సంతోషంగా ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్ , సొసైటీ చైర్మన్ చిన్నారపు ప్రభాకర్, అరిగే కిష్టయ్య, మాజీ సర్పంచ్ శ్రీధర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సురేష్, డిసిసి మాజీ చైర్మన్ ఎస్ నరేందర్ రెడ్డి, వడ్ల శీను, వడ్ల చంద్రం, వడ్ల విట్టల్, సొసైటీ సీఈఓ రాములు, బూత్ పురం శేఖర్ గౌడ్ , ఎండి సాహిద్ ఖాన్ , గుడాల గంగయ్య వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు , గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



ఎనగండ్ల గ్రామంలో ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే.. కొల్చారం మండలం ఎనగండ్ల గ్రామంలో ఎల్లమ్మ ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్లమ్మ దయతో



ప్రజలందరూ, పాడి పంటలు, పాడి పశువులు, రేణుక ఎల్లమ్మ దయతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం ఎంపీపీ మంజుల కాశీనాథ్ , జడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్, డిసిసి మాజీ చైర్మన్ ఎస్ నరేందర్ రెడ్డి, ఏ నగండ్ల మాజీ సర్పంచ్ వీరారెడ్డి, సాయిబాబా గౌడ్, ఎనగండ్ల గ్రామ గౌడ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## హరిదాసు పల్లి సుదర్శన్ చావుకు కారణం అయిన నిందితులను అరెస్ట్ చెయ్యాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు, జిల్లా ఎస్పీ ఆఫీసుల ముందు నిరసన, మెమొరాండం

వికారాబాద్ జిల్లా (**గౌతమ్ న్యూస్** ): దళితుడు సుదర్శన్ చావుకు కారణమైన రాజేందర్ రెడ్డి ,హర్ష






వర్ధన్ రెడ్డి గ్రామ కార్యదర్శి, ఎంపీవో , ఎంపీడీవో లను వెంటనే అరెస్ట్ చెయ్యాలి.వికారాబాద్ జిల్లా ఎస్పీ,కలెక్టర్ ఆఫీస్ ముందు నిరసనలు, ధారూర్ మండల పరిధిలోని హరిదాసు పల్లి గ్రామములో ఈనెల 1న సుదర్శన్ (దళితుడు)చావుకు కారణమైన పట్లొల్ల రాజేందర్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి పంచాయతీ సెక్రటరీ ఎంపీవో పై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ. మర్డర్ కేసులు పెట్టాలని, ఇప్పటికే నేటికీ 15రోజులు గడుస్తున్న నేటికీ అరెస్ట్ చేయలేదని వెంటనే నిందితులను పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపాలి. మృతుడు సుదర్శన్ కుటుంబ పెద్దదిక్కు అయినందున అతని కుటుంబానికి 5ఎకరాల భూమి 25లక్షల రూపాయలు ఎక్స్ గ్రేసీయా ప్రభుత్వం ఇవ్వాలని, ఇల్లు నిర్మాణము చేసి ఇవ్వాలని, మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నా భర్త చావుకు కారణమైన నిందితులను అరెస్టులు చెయ్యకుండా కేసు పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్న ధారూర్ ఎస్ ఐ పై వికారాబాద్ డీఎస్పీల పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ మహిపాల్, ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్పీ జిల్లా ఇన్చార్జి గుట్టమిది రవికుమార్ లు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కే వీ పీ ఎస్ ఎం ఆర్ పి ఎస్ నాయకులు మల్లేష్ పుష్ప, మృతుని కుటుంబ సభ్యులు బందు మిత్రులు రాజు కృష్ణ మల్లేష్ కన్నాయ్య అమృతమ్మ సుగుణమ్మ సునిత ఎల్లమ్మ బిచంమ్మ పద్మమ్మ ఈశోద శివమ్మ వినోద్ కుమార్ ప్రేమ్ కుమార్, వెంకటయ్య,మహేష్ పవన్, దేవయ్య,చంద్రయ్య, కృష్ణ,అనంద్, మల్లేష్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువతకు కౌన్సిలింగ్ ఇస్తున్న స్థానిక ఎస్సై జీనత్ కుమార్



గార్ల(**గౌతమ్ న్యూస్** ): యువతగంజాయి, గుట్కా మొదలగు మాదక ద్రవ్యాలకు అలవాటై ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని స్థానిక ఎస్సై నిమ్మ తోట జీనత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మహబూబాబాద్ డి.ఎస్.పి ఆదేశాల మేరకు స్థానిక రైల్వే స్టేషన్, బస్టాండ్, తదితర ప్రదేశాలలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ కు పంపిణీ చేసిన పరికము ద్వారా గంజాయి నిర్ధారణ పరీక్షలు చేయించారు. ఈసాధనం కిట్ ద్వారా ఎవరైనా గంజాయి తీసుకున్నట్లయితే గుర్తించి నిర్ధారిస్తుందని, గంజాయి తీసుకున్న బాధితుల యూరిన్ ను పరీక్ష చేయడం ద్వారా విషయం నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. గంజాయి తీసుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమై, వ్యాధుల బారిన పడతారని, ఆరోగ్యాన్ని పతనం చేసే గంజాయికి దూరంగా ఉండాలని ఉపదేశించారు. లేనిపక్షంలో కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## కార్యకర్తలలే దిశా నిర్దేశకులు

### నామ మంచి మెజార్టీతో గెలవడం ఖాయం




చంద్రుగొండ/అన్నపురెడ్డిపల్లి (**గౌతమ్ న్యూస్** ): చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వర రావు, తాతా మధు, వద్దిరాజు రవిచంద్ర కార్యకర్తలే దిశా నిర్దేశకులు.. వారు శక్తి ముందు ఏదైనా నిలువలేదని, రాత్రింబవళ్లు కష్ట పడి పని చేస్తే తన విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని బీఆర్ ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. సోమవారం అన్నపురెడ్డిపల్లి మండలం అయ్యన్నగూడెం లక్ష్యా గార్డెన్ లో పార్టీ మండల అధ్యక్షులు దారా బాబు అధ్యక్షతన చంద్రుగొండ ,అన్నపురెడ్డిపల్లి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో నామ మాట్లాడారు. బూత్ స్థాయిలో కలిసి మెలిసి పని చేసి తన విజయానికి కృషి చేయాలని కోరారు. తనను గెలిపిస్తే ఐదేళ్లు అండగా ఉండి, కార్యకర్తలపైన ఈగ వాలకుండా చూసుకుంటానని అన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ నామ గెలుపు ఎప్పుడో ఖాయమైందన్నారు. రాష్ట్రంలో 9 స్థానాలల్లో బీఆర్ఎస్ గెలవబోతున్నట్లు సర్వేలు స్పష్టం చేశాయన్నారు. క్షేత్ర స్థాయిలో అంతా సమిష్టిగా పని చేసి, నామను మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపిద్దామని పేర్కొన్నారు.అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి మంచి మెజార్టీ తీసుకు వచ్చేందుకు సమిష్టిగా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్, చిత్తారు సింహాద్రి యాదవ్, చంద్రుగొండ మండల అధ్యక్షులు దారా బాబు, ప్రధాన కార్యదర్శి సంగోండి రాఘవులు , సత్యనారాయణ, బోయినపల్లి సుధాకర్, లావణ్య రామ,మామిళ్లపల్లి రామారావు, నల్లమోతు వెంకటరమణ, సూరా వెంకటేశ్వర్లు, వెంకటకుమారి, విజయలక్ష్మి, రాజీ, కృష్ణారెడ్డి, ధనలక్ష్మీ, సూర్యప్రకాశరావు,లింగయ్య, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల నాయకులు, ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక చట్టాలను రద్దు చేసిన మోడీని ఓడించండి



వరంగల్ ((**గౌతమ్ న్యూస్** ): దేశ కార్మిక వర్గం ఎన్నో త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కుల చట్టాలను రద్దు చేసిన మోడీని, బిజెపి పార్టీనీ వచ్చే లోకసభ ఎన్నికల్లో ఓడించాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు )తెలంగాణ రాష్ట్ర నాయకులు కొత్తపల్లి రవి అన్నారు. ఐఎఫ్టియు వరంగల్ - హనుమకొండ జిల్లాల కమిటీ సమావేశం నేడు హనుమకొండ పబ్లిక్ గార్డెన్లో జిల్లా అధ్యక్షులు పసునూరి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ 46 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోళ్ల పేరుతో కార్మికులను కట్టు బానిసలుగా మార్చి కార్పొరేట్ శక్తులకు లాభాలను పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. కోట్ల మంది కార్మికుల శ్రమ శక్తిని దోచి ముఖ్యంగా ప్రధాని అంబానీ లాంటి గుజరాతి కార్పొరేట్లకు ఎర్ర తివాచీనిపరుస్తూ దేశ సర్వసంపదలను దోచిపెడుతున్నాడని ఆరోపించారు. భక్తి ముసుగులో కార్మిక వర్గాన్ని ప్రజలను మోసం చేయడానికి చేస్తున్న కుట్రలను చైతన్యయుతంగా ఆలోచించాలని ఆయన పిలుపునిచ్చారు. మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగం అది ఇచ్చిన హక్కులను ఒక్క కలం పోటు తో రద్దు చేయ జరుగుతున్న కుట్రలను చేదించాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ 76 కనీస వేతన జీవోలను సవరించకుండా పెండింగ్లో పెట్టడం కార్మిక ద్రోహమేనని అన్నారు. కార్మికులపై ఏమాత్రం ప్రేమ గౌరవం, భాధ్యత ఉన్న తక్షణమే ఆ జీవోల అమలుకు గెజిట్ విడుదల చేయాలని రవి డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో లియూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాస్ నాయకులు చంటి, పరశురాములు, వెంకన్న పాణి, బి నరసింహారావు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు......

## ఇంటింటికి బీజేపీ ప్రచారం



నర్సంపేట(**గౌతమ్ న్యూస్** ): నర్సంపేట పట్టణంలో 4,5 వార్డులలో పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్దిదారులను కలిసి కరపత్రాలు అందజేసి పేదలకు ఎన్నో పథకాలను అందిస్తున్న బిజెపికి మరోసారి ఓటు వేయాలని చెప్పడం జరిగింది. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ లిబిజెపి పార్టీ అభ్యర్థి సీతారాం నాయక్ గారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి మరోసారి మోది ని ప్రధానమంత్రిని చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ గారు, నియోజకవర్గ ఐటీ - సోషల్ మీడియా కన్వీనర్ కోమండ్ల సప్తగిరి రెడ్డి,పట్టణ కౌన్సిలర్లు గొల్యా నాయక్, జుర్రు రాజు, వీరన్న, జిల్లా నాయకులు నూనె రంజిత్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపల్లి రాజు, గూడూరు సందీప్, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్, పొదిల్ల రామచందర్, పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ శివాంజన్ సింగ్, కందికొండ శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి విజయ్ సింగ్, ఐటీ - సోషల్ మీడియా పట్టణ కన్వీనర్ సామల ప్రవీణ్ కుమార్, కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షులు కందికొండ ప్రభాకర్, యువ మోర్చ నాయకులు ప్రతీక్ష సింగ్, దామెర ఆకాష్, బూత్ అధ్యక్షులు కొండబత్తుల క్రాంతి కుమార్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మనిషి మానవత విలువలు కోల్పోవద్దు

### అక్షిత పౌండేషన్ ఛైర్మన్ రాపాక సన్నీ కుమార్







హైదరాబాద్ ,(**గౌతమ్ న్యూస్** ): సామాజిక సేవ అనేది డబ్బు ఉన్నవాళ్లు మాత్రమే చేసేది కాదని మనసు ఉన్న ప్రతి ఒక్కరూ తమకు ఉన్నదాంట్లో కొంచం, లేనివారికి అందిస్తే సమాజం లో మార్పు తప్పకుండా వస్తుందని అక్షిత పౌండేషన్ ఛైర్మన్ రాపాక సన్నీ



కుమార్ ఆశా భావం వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు చదువుకుని సమాజలో స్త్రీ ల పుట్టుక ఒక శాపం గా భావించే సమాజాన్ని వ్యతిరేకిస్తూ అలాంటి వారిలో ఎప్పటికైనా మార్పు రావాలని తనకు కూతురైన అక్షిత పేరు మీద 2015 లో అక్షిత ఫౌండేషన్ అనే



సంస్థను స్థాపించారు. కొన్ని వేల మందికి సహాయాన్ని అందిస్తూ ముందుకు సాగుతున్న సన్నీ కుమార్ రాపాక, సమాజం లో తమవంతు భాధ్యతలు నిర్వహించాలనే సదుద్దేశంతో ఎంతో మందికి



మార్గదర్శకంగా నిలుస్తు తనకు తోచినంతలో ఉచితంగా వందల మందికి అన్న దాన కార్యక్రమాలు, పదుల సంఖ్యలోఆర్థిక



సహాయాలు, కొన్న వందలమంది కుటుంబాలకి నిత్యవసర సరుకుల పంపిణీ, వందల సంఖ్యలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా



బ్యాగ్ లు, నోట్ పుస్తకాలు, షూస్, స్టేషనరీ అందజేశారు.బడికి రాని 120 మంది పిల్లల తల్లితండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిని స్కూల్ లో చేర్పించడం, వందల మంది నిరుపేదలకు బట్టలు మరియు



దుప్పట్లు పంచటం, వేసవి కాలం లో చలివెంద్రాలు ఏర్పాటు చేశారు. అనారోగ్యం తో బాధ పడుతున్న 100 మందికి పైగా వృద్ధులను హాస్పిటల్ లో చేర్పించటం,మెడికల్ క్యాంపు లు ఏర్పాటు చేయటం, పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రోత్సాహకాలు గా బహుమతులు అందజేయటం,క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడా సామగ్రి అందజేయటం లాంటివి కాకుండా సమాజం లో మార్పును తెస్తు కొన్ని కార్యక్రమాలను నిర్వహిస్తు నేరుగా ప్రజలే ఆపదలో ఉన్నవారిని ఆదుకునేల చేయటం, బ్లడ్ డొనేషన్ కార్యక్రమాలు చేపట్టారు.ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేయటమే కాకుండా కాకుండా సమాజంలో జరిగే అవినీతిని ప్రశ్నిస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్న సన్నీ కుమార్ రాపాక ని పలువురు ప్రశంసిస్తున్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో లంబాడీలు జాతి హక్కుల కోసం ఉద్యమించాలి

### లంబాడి హక్కుల పోరాట సంఘం ( ఎల్ హెచ్ పీ ఎస్ ) రాష్ట్ర అధ్యక్షుడు - గుగులోతు భీమా నాయక్



హైదరాబాద్(**గౌతమ్ న్యూస్** ): హైదరాబాద్ ట్యాంక్ బండ్ లో లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. నవభారత నిర్మాత, భారత రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సంఘం (ఎల్ హెచ్ పియస్) రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు భీమా నాయక్ ఆధ్వర్యంలో హైదరాబాదులోనే స్థానిక ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గూగులోతు భీమా నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో లంబాడీలు జాతి హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ మేధావి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో రచించిన పవిత్ర భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర బిజెపి చేస్తోందని , రాజ్యాంగం మార్చాలనుకునే రాజకీయ పార్టీని రాజకీయంగా అంతం చేద్దామని భీమా నాయక్ అన్నారు...అంతే కానీ భారత రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తే చూస్తూ ఊరుకోమని తెలిపారు.... దేశంలో ఇంకా దళితుల గిరిజనులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని, దాడులను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు... ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని భీమా నాయక్ అన్నారు... దేశంలో కుల వివక్షత ఇంకా కొనసాగుతూనే ఉందని, కుల నిర్మూలన లక్ష్యంగా దేశంలో ఉన్న ప్రజా, కుల సంఘాలు ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్ నాయక్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు బానొత్ క్రాంతి నాయక్, లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు శివ వర్మ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు సురేష్ బాబు జాదవ్, మంగిలాల్ నాయక్, ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు విజయ నాయక్,వినయ్ నాయక్,వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 296వ రోజు అన్నదానం



వరంగల్ **(గౌతమ్ న్యూస్ ):** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో భీమారం , హనుమకొండ జిల్లాకు చెందిన మెరుగు ప్రవీణ్ - ఆమని దంపతుల కూతురు మెరుగు శాన్వి పుట్టిన రోజు సందర్భంగా మెరుగు ప్రవీణ్ - ఆమని దంపతులు సహకారంతో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల ఆటోనగర్ , వరంగల్ లో ఉన్న చిన్నారులకు 296వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెరుగు ప్రవీణ్ - ఆమని , మెరుగు శాన్వి , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మాల జాతరను విజయవంతం చేసిన ఈవో కి సన్మానం చేసిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు ప్రభాకర్



గీసుగొండ **(గౌతమ్ న్యూస్ ):** గీసుగొండ మండలం లోని ప్రముఖ శ్రీ కొమ్మాల నరసింహ స్వామి జాతరను విజయవంతం చేసిన ఈవో శేషగిరికి,ప్రధాన పూజారి రామాచారి కి జిల్లా కాంగ్రెస్ నాయకులు సాయిలి ప్రభాకర్, చాడ కొమరారెడ్డి లు సన్మానం చేశారు. జాతరను విజయవంతం చేసిన పోలీసు అధికారులకు, కరెంట్ డిపార్ట్మెంట్ అధికారులకు, పంచాయతీరాజ్ అధికారులకు, హెల్త్ డిపార్ట్మెంట్ వారికి, అన్ని డిపార్ట్మెంట్ల కి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలపడం జరిగింది.గత తొమ్మిది ఏళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. అలాంటిది ప్రధానంగా ఎన్నడు లేని విదంగా గెలిచిన రెండు నెలలకే స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కోటి 30 లక్షలతో భక్తులకు రోడ్లు, టాయిలెట్స్,మంచినీటి వసతులు, వివిధ పనులు ఏర్పాటు చేయడం జరిగింది. ఎప్పటికప్పుడు జాతరపై ఎమ్మెల్యే దృష్టి పెట్టి విజయవంతం చేశారు కాబట్టి భక్తులు సంతోషంతో సకల సౌకర్యాలతో భగవంతుని దర్శనం చేసుకొని సంతోషంగా హర్షం వ్యక్తం చేస్తున్నారని చాడ కొమరారెడ్డి, సాయిలి ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోపాల్ నాయక్, కమిటీ డైరెక్టర్లు కందికొండ రాజు లద్దియ రాజు, చెవుల నాయక్, వీరేందర్, మండల నరేష్, యార రాజిరెడ్డి, శ్రీనాథ్ తదితర డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు : ఐజీ ఏవీ రంగనాథ్



వరంగల్ (గౌతమ్ న్యూస్ ) : వడ్డీ వ్యాపారులు ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మల్టీజోన్-1 ఐజీ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు. కొంత మంది వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి వేధింపులకు పాల్పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. డబ్బు చెల్లించని వారి నుంచి బలవంతంగా ఇల్లు, పొలాల పత్రాలను తీసుకుంటున్నట్టుగా ఫిర్యాదులు అందడంతో ఆదివారం రంగనాథ్ స్పందించారు. మల్టీజోన్-1 జిల్లాలు, పోలీస్ కమిషనరేట్ల పరిధిలో వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యక్తులు, సంస్థల ప్రాంగణాల్లో జిల్లాల ఎస్పీలు సోదాలు చేపట్టారు. ఈ మేరకు ఐజీ ఆఫీసు ప్రెస్ నోట్ వెలువరించింది. దాడుల్లో వడ్డీ వ్యాపారుల ఇండ్లు, సంస్థల నుంచి పెద్ద మొత్తంలో నగదు బంగారం, విలువైన డాక్యుమెంట్లు, చెక్కులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని కోర్టుల్లో అందజేయడంతో పాటు డబ్బును ఇన్ కంట్యాక్స్ అధికారులకు అప్పగిస్తామని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే 3 రోజులుగా దాడులు చేపట్టామని వెల్లడించారు.

## మరో 50 ఏళ్లలో దేశ అభివృద్ధి ఎంతో తెలుసా..




ప్రపంచంలో 2075 సంవత్సరం వరకు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలుగా ఎదిగే దేశాలను అంచనావేస్తూ గోల్డ్‌మన్ సాక్స్ నివేదిక విడుదల చేసింది. భారత్ ఇప్పటికే 4 ట్రిలియన్ డాలర్ల మార్క్‌ను దాటేసిన విషయం తెలిసిందే. కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి గతంలో చేసిన ప్రకటన ప్రకారం.. 1980-81లో భారత్ ఎకానమీ పరిమాణం 189 బిలియన్ డాలర్లు. దశాబ్దకాలం గడిచే సరికి ఈ విలువ 326 బిలియన్ డాలర్లకు చేరింది. 2000-01 నాటికి 476 బిలియన్ డాలర్లకు ఎగసింది. 2010-11 నాటికి ఈ విలువ 1.71 ట్రిలియన్ డాలర్లకు చేరగా, 2020-21 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 2.67 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారింది. 2022-23 ఆర్థిక సంవత్సరం ముగిసే సమయానికి ఈ విలువ 3.75 ట్రిలియన్ డాలర్లు. అమెరికా, చైనా, జపాన్, జర్మనీ తర్వాత ప్రస్తుతం ప్రపంచంలో ఐదవ ఐతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా (3.75 ట్రిలియన్ డాలర్లు) కొనసాగుతున్న భారత్ తలసరి ఆదాయం దాదాపు 1,183 డాలర్లుగా (రూ.98,374) అంచనా. 2047 నాటికి ఈ పరిమాణం 18,000 డాలర్లకు పెరగాలన్నది లక్ష్యం. 25.5 ట్రిలియన్ డాలర్లతో అమెరికా ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద ఎకనామిగా కొనసాగుతోంది.

## తెలంగాణకు వర్ష సూచన.. 10 రోజుల పాటు..



హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ చల్లని వార్త అందించింది. వచ్చే పది రోజుల పాటు ఎండ తీవ్రత తగ్గి.. పలు చోట్ల మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. తర్వాత ఎండ తీవ్రత పెరిగే సూచనలు ఉన్నట్టు స్పష్టం చేసింది. కాగా, వర్షాల కారణంగా తగ మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు కాస్త పడిపోయాయి. వచ్చే పది రోజులపాటు అంటే.. ఈ నెల 25 వరకు రాష్ట్రంలో తీవ్రమైన ఎండలు, వడగాడ్పులు ఉండవని, సాధారణ ఉష్ణోగ్రతలు మాత్రమే నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఈ నెల 18 నుంచి 25 వరకు ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణశాఖ అంచనా వేసింది. రాజస్థాన్ మీదుగా నైరుతి రుతుపవనాలు తుఫానుగా మారి కోస్తా కర్ణాటక వరకు వ్యాపించాయని తెలిపింది. మరో ఐదురోజులపాటు హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నది. మరోవైపు గురు, శుక్ర, శని, ఆదివారాల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఇక, అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట చేతికి వచ్చే సమయంలో వర్షాలు కురుస్తుండటంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ‘విద్యుత్’ నిర్ణయాల్లో మీ పాత్ర ఏంటి

### మాజీ సీఎండీలు ప్రభాకర్‌రావు, రఘుమారెడ్డి, వెంకటనారాయణ, గోపాల్‌రావులకు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్ నోటీసులు

### ఇంధన శాఖ మాజీ కార్యదర్శి అరవింద్ కుమార్, విద్యుత్ సంస్థల ప్రస్తుత, మాజీ డైరెక్టర్లు, చీఫ్ ఇంజనీర్లకూ జారీ

### ఛత్తీస్‌గఢ్ విద్యుత్, యాదాద్రి, భద్రాద్రి ప్లాంట్లపై న్యాయ విచారణ వేగిరం

### ప్రజాప్రతినిధులకు సైతం పిలుపు ఉండే అవకాశం



హైదరాబాద్: యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్ల నిర్మాణం.. ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు నిర్ణయాల్లో భాగస్వాములైన ప్రస్తుత, మాజీ అధికారులకు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్ ఆదివారం నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారంలో ఆయా అధికారులు, మాజీ అధికారులు పోషించిన పాత్ర ఏమిటనే వివరణ, అభిప్రాయాలను తెలియజేయాలని కోరింది. ఈ ప్లాంట్ల నిర్మాణం, విద్యుత్ కొనుగోలులో భాగస్వాములైన వ్యక్తులు, సంస్థల నుంచి అభిప్రాయాలను సేకరించేందుకు సోమవారం బహిరంగ ప్రకటన కూడా జారీ చేయనుంది. సంబంధిత వ్యక్తులు, సంస్థలు స్వచ్ఛందంగా తమ వద్ద ఉన్న సమాచారాన్ని కమిషన్‌కు రాతపూర్వకంగా అందించడానికి వీలు కల్పించనుంది. అవసరమైతే బహిరంగ విచారణకు రావాలని వారిని పిలిపించే అవకాశమూ ఉంది.

### ప్రస్తుత, మాజీ అధికారులందరికీ..

యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం, ఛత్తీస్‌గఢ్ విద్యుత్ ఒప్పందంతో సంబంధమున్న ఇంధన శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి అరవింద్‌కుమార్, ట్రాన్స్‌కో, జెన్‌కో మాజీ సీఎండీ డి.ప్రభాకర్‌రావు, టీఎస్ఎస్పీడీసీఎల్ మాజీ సీఎండీ జి.రఘుమారెడ్డి, టీఎస్ఎన్పీడీసీఎల్ మాజీ సీఎండీలు కె.వెంకటనారాయణ, ఎ.గోపాల్‌రావుతోపాటు ఆయా విద్యుత్ సంస్థల మాజీ, ప్రస్తుత డైరెక్టర్లు, చీఫ్ ఇంజనీర్లు, ఇతర అధికారులకు కమిషన్ నోటీసులు జారీ చేసినట్టు సమాచారం. వీరితోపాటు నామినేషన్లపై యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ కేంద్రాల నిర్మాణ పనులను దక్కించుకున్న బీహెచ్ఈఎల్ సంస్థ ప్రస్తుత, మాజీ ఉన్నతాధికారులు, ఛత్తీస్‌గఢ్ స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ మాజీ, ప్రస్తుత ఉన్నతాధికారులకు సైతం నోటీసులు జారీ చేసినట్టు తెలిసింది. ఆదివారం సెలవు కావడంతో సోమవారం నుంచి వీరికి నోటీసులు అందనున్నట్టు సమాచారం.

### త్వరలో ప్రజాప్రతినిధులకు కూడా..

విద్యుత్ ప్లాంట్లు, కొనుగోళ్లపై న్యాయ విచారణలో భాగంగా తొలిదశలో ప్రస్తుత, మాజీ ఉన్నతాధికారులకు నోటీసులు జారీ చేసిన కమిషన్.. ఆ నిర్ణయాల్లో తమ పాత్రపై రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని కోరినట్టు తెలిసింది. అవసరమైతే కమిషన్ ముందు క్రాస్ ఎగ్జామినేషన్‌కు హాజరుకావాలని పిలిచే అవకాశం ఉందని విద్యుత్ వర్గాలు చెప్తున్నాయి. ఈ వివరణల్లో లభించే సమాచారం ఆధారంగా.. తర్వాతి దశలో పలువురు ప్రజాప్రతినిధులకు నేతలకు కూడా నోటీసులు జారీ చేసే అవకాశాలు ఉన్నట్టు సమాచారం. 100 రోజుల్లో నివేదిక సమర్పించాలని ప్రభుత్వం గడువు విధించిన నేపథ్యంలో.. కమిషన్ న్యాయ విచారణ ప్రక్రియను వేగిరం చేయాలని నిర్ణయించింది.

### ఈఆర్సీకి అరవింద్ కుమార్ లేఖనే కీలకం..

ఛత్తీస్‌గఢ్ విద్యుత్ ఒప్పందం రాష్ట్రానికి గుదిబండగా మారుతుందని.. ఆ ఒప్పందాన్ని ఆమోదించవద్దని కోరుతూ నాటి రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్‌కుమార్ 2016 డిసెంబర్‌లో రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి(ఈఆర్సీ)కి లేఖ రాశారు. దీనిపై ఆగ్రహించిన అప్పటి సర్కారు.. ఆయనను మరుసటి రోజే ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా బదిలీ చేసింది. తాజాగా ఆయనకు కూడా విచారణ కమిషన్ నోటీసులు జారీ చేయడంతో.. నాటి లేఖ, ఆయన వివరణ కీలకంకానున్నాయని ప్రభుత్వ వర్గాల్లో చర్చ జరుగుతోంది.


# ప్రపంచ పరిణామాలు, క్యూ4 ఆర్థిక ఫలితాలు కీలకం

### స్థూల ఆర్థిక గణాంకాలపైనా దృష్టి

### సెంటిమెంట్ ప్రతికూలం

### ఈ వారం మార్కెట్‌పై నిపుణుల అంచనా

### శ్రీరామనవమి సందర్భంగా బుధవారం మార్కెట్లకు సెలవు



ముంబై: ఇజ్రాయిల్-ఇరాన్ యుద్ధ ఉద్రిక్తతలు, స్థూల ఆర్థిక గణాంకాలు, కార్పొరేట్ క్యూ4 ఆర్థిక ఫలితాలు ఈ వారం స్టాక్ సూచీలకు దిశానిర్దేశం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. డాలర్ ఇండెక్స్, యూఎస్ బాండ్ ఈల్డ్స్, క్రూడాయిల్ ధరలు, రూపాయి విలువ తదితర అంశాలూ ట్రేడింగ్‌పై ప్రభావం చూపొచ్చంటున్నారు. శ్రీరామనవమి(బుధవారం) సందర్భంగా బుధవారం ఎక్స్ఛేంజీలకు సెలవు కావడంతో ఈ వారం ట్రేడింగ్ నాలుగు రోజులు జరగుతుంది. అయితే ఈ సెలవు రోజులో ఫారెక్స్, కమోడిటీ మార్కెట్లు సాయంత్రం ట్రేడింగ్‌లో యథావిధిగా పనిచేస్తాయి. "అంతర్జాతీయ నెలకొన్న అస్థిర పరిస్థితులు, దేశీయంగా సార్వత్రిక ఎన్నికల ప్రారంభం(శుక్రవారం) నేపథ్యంలో వచ్చేవారం స్టాక్ సూచీలు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతూ నష్టాల్లో చలించవచ్చు. ప్రస్తుతానికి నిఫ్టీ 22,520 వద్ద కీలక మద్దతు స్థాయిని ఏర్పాటు చేసుకుంది. ఎగువస్థాయిలో 22,750-22,800 శ్రేణిలో పరిక్షీణించవచ్చు" అని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ రీటైల్ రీసెర్చ్ హెడ్ సిద్ధార్థ ఖేమా తెలిపారు. గత వారం ప్రథమార్థంలో రికార్డు స్థాయి ర్యాలీ చేసిన సూచీలు అమెరికా ద్రవ్యోల్బణం, క్రూడాయిల్ ధరలు పెరుగుదల, విదేశీ ఇన్వెస్టర్ల వరుస విక్రయాలతో లాభాలన్నీ ఆవిరయ్యాయి. వారం మొత్తంగా సెన్సెక్స్ మూడు పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ ఆరు పాయింట్లు లాభపడ్డాయి.

### క్యూ4 ఆర్థిక ఫలితాల ప్రభావం

దేశీయ మార్కెట్ ముందుగా గతవారం మార్కెట్ ముగింపు తర్వాత వెల్లడైన టీపీఎస్ పూర్తి ఆర్థిక సంవత్సరం, జనవరి క్వార్టర్ ఆర్థిక ఫలితాలకు స్పందించాల్సి ఉంటుంది. ఇక వారంలో దాదాపు 63 కంపెనీలు తమ క్యూ4 ఫలితాలు ప్రకటించనున్నాయి. ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఆటో, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్, హెచ్‌డీఎఫ్‌సీ అసెట్ మేనేజ్‌మెంట్, విప్రో, జియో ఫైనాన్సియల్ సర్వీసెస్, ఏంజెల్ వన్, ఐసీసీఐ లాంబార్డ్, క్రిసెల్, ఏంజెల్ వన్, టాటా కమ్యూనికేషన్స్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్, పెర్సిస్టెంట్ సిస్టమ్స్ కంపెనీలు ఇందులో ఇన్నాయి. కార్పొరేట్ ఆర్థిక ఫలితాల వెల్లడి సందర్భంగా కంపెనీల యాజమాన్యం అవుట్‌లుక్ వ్యాఖ్యలను మార్కెట్ వర్గాలు పరిశీలిస్తాయి. స్టాక్ ఆధారిత ట్రేడింగ్‌కు అవకాశం ఉంది.

### స్థూల ఆర్థిక గణాంకాలు

జపాన్ మెషిన్ టూల్ ఆర్డర్స్ డేటా, యూరోజోన్ ఫిబ్రవరి వాణిజ్య లోటు, పారిశ్రామికోత్పత్తి గణాంకాలతో పాటు దేశీయ హోల్‌సేల్ ద్రవ్యోల్బణ డేటా సోమవారం విడుదల కానుంది. చైనా 2024 జనవరి క్వార్టర్ జీడీపీ, పారిశ్రామికోత్పత్తి, రిటైల్ అమ్మకాలతో పాటు బ్రిటన్ ఫిబ్రవరి నిరుద్యోగ రేటు, యూరోజోన్ వాణిజ్య లోటు, అమెరికా నూతన గృహ విక్రయాల డేటా మంగళవారం వెల్లడి కానుంది. యూరోజోన్, బ్రిటన్ మార్చి ద్రవ్యోల్బణ గణాంకాలు బుధవారం విడుదల అవుతాయి. ఇక శుక్రవారం జపాన్ మార్చి ద్రవ్యోల్బణం, బ్రిటన్ డిసెంబర్ రిటైల్ సేల్స్ విడుదల అవుతాయి.

ప్రపంచ పరిణామాలు

తూర్పు దేశాల్లో మళీ యుద్ధం మొదలైంది. ఇజ్రాయెల్‌పై డ్రోన్లు, మిస్సైళ్లతో ఇరాన్ దాడులకు పాల్పడింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు రెండు శాతం మేర పెరిగాయి. చమురుని భారీ ఎత్తున దిగుమతి చేసుకుంటున్న భారత్‌పై ప్రతికూల ప్రభావం చూపనుంది. యూఎస్ మార్చి ద్రవ్యోల్బణ అంచనాలకు మించి నమోదవడం 'ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు వాయిదా' వాదనలకు బలాన్నివ్వొచ్చు. కావున ప్రపంచ పరిణామాలు ఈక్విటీ మార్కెట్లకు అనుకూలంగా లేవు.

# ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తత కారణంగా చమురు సంక్షోభం మొదలవుతుందా

శనివారం అర్ధరాత్రి ఇరాన్ తన ప్రధాన శత్రువు ఇజ్రాయెల్‌పై వేగవంతమైన వైమానిక దాడులను ప్రారంభించినప్పుడు మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తత మరింత పెరిగింది. ఇరాన్ 300 కంటే ఎక్కువ డ్రోన్లు, క్షిపణులను ప్రయోగించిందని, వాయు రక్షణ వ్యవస్థ ద్వారా దాదాపు అన్నింటినీ నిలిపివేసినట్లు ఇజ్రాయెల్ చెబుతోంది. ఒకవైపు, ఇజ్రాయెల్ మిత్రదేశమైన అమెరికా రెండు దేశాల మధ్య తదుపరి దాడులను నిరోధించడానికి ప్రయత్నిస్తుండగా.. ఇజ్రాయెల్ వార్ క్యాబినెట్, దాని ప్రతీకార చర్య గురించి మాట్లాడుతూ, మా సొంత మార్గంలో, మేము ఎంచుకున్న సమయంలో చర్య తీసుకుంటామని చెప్పింది. రెండు దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం ప్రపంచ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ టెన్షన్ కారణంగా సోమవారం భారత స్టాక్ మార్కెట్‌లో భారీ క్షీణత కనిపిస్తోంది. బంగారం, వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. అదే సమయంలో భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్న చమురు ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది. రెండు వారాల క్రితం సిరియా రాజధాని డమాస్కస్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయంపై ఇజ్రాయెల్ దాడి చేయడంతో చమురు ధరల పెరుగుదల ప్రారంభమైంది. ఏప్రిల్ 1న జరిగిన దాడిలో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ సీనియర్ కమాండర్, అతని ఇద్దరు సహాయకులు మరణించారు. అప్పటి నుండి ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడి చేస్తుందనే భయాలు ఉన్నాయి, దీని కారణంగా చమురు ధరలు పెరిగాయి. ఏప్రిల్ 12న ఇరాన్ దాడికి ముందు, చమురు ధరలు 1% పెరిగాయి. ముడి చమురు అంతర్జాతీయ బెంచ్‌మార్క్ అయిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 90.45కి చేరుకుంది. రెండు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొనడం వల్ల సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందనే భయం చమురు మార్కెట్‌లో ఉన్నందున ఈ ఉప్పెన వచ్చింది. అయితే, ఇరాన్ దాడి తర్వాత, చమురు ధరలలో స్వల్ప తగ్గుదల కనిపిస్తోంది.



### చమురు ధరలు బ్యారెల్‌కు 130 డాలర్లకు చేరుకోవచ్చు..

అక్టోబరు 7, 2023న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి తర్వాత గాజాపై ఇజ్రాయెల్ దాడి ప్రారంభమైంది, అదే సమయంలో ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య యుద్ధ స్థాయి పెరుగుతుందని, యుద్ధం చెలరేగుతుందనే భయం నిరంతరం ఉంది. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధానికి అవకాశం ఉన్న దృష్ట్యా, ముడి చమురు ధరలు 6 నెలల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ఇదిలావుండగా, చమురు ఉత్పత్తి దేశాలైన ఒపెక్ కూడా చమురు మార్కెట్ స్థిరంగా ఉండటానికి రోజుకు 22 లక్షల బ్యారెల్ల చమురు ఉత్పత్తిలో కోత విధిస్తున్నట్లు ఇటీవల ప్రకటించింది. ఇరాన్ దాడి తర్వాత ప్రతీకారంగా ఇజ్రాయెల్ ఇరాన్‌పై దాడి చేస్తే, బ్రెంట్ క్రూడ్ ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల కంటే ఎక్కువ పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరాన్ ప్రపంచంలోని ఏడవ అతిపెద్ద చమురు ఉత్పత్తి దేశం, ఒపెక్‌లో మూడవ అతిపెద్ద చమురు ఉత్పత్తిదారు. యూఎస్ వ్యాపార వార్తల వెబ్‌సైట్ రాపిడాన్ ఎనర్జీ ఛైర్మన్, మాజీ సీనియర్ ఎనర్జీ అధికారి బాబ్ మెక్‌నాలీ %జచీదీజ%తో మాట్లాడుతూ.. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పెరిగిన ఉద్రిక్తతలు ముడి చమురు ధరలకు కీలకమైన వాణిజ్య మార్గం అయిన హార్ముజ్‌లో సమస్యలను సృష్టిస్తే ముడిచమురు ధర బ్యారెల్‌కు120 డాలర్ల నుంచి 130 డాలర్ల వరకు పెరగొచ్చని తెలిపారు. ప్రపంచంలోని మొత్తం చమురు సరఫరాలో 20శాతం ఒమన్, ఇరాన్ మధ్య ఉన్న హార్ముజ్ జలసంధి గుండా వెళుతుంది. ఒపెక్ సభ్యదేశాలు సౌదీ అరేబియా, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్ తమ చమురులో ఎక్కువ భాగం హార్ముజ్ జలసంధి ద్వారా పంపుతాయి. శనివారం ఇక్కడి నుంచి ఇజ్రాయెల్‌కు చెందిన వాణిజ్య నౌకను ఇరాన్ స్వాధీనం చేసుకుంది.

### భారత్‌పై ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతల ప్రభావం

భారతదేశం ముడి చమురు యొక్క ప్రధాన దిగుమతిదారు, కాబట్టి ధరలలో ఏదైనా పెరుగుదల నేరుగా దేశం యొక్క ద్రవ్య లోటు, ద్రవ్యోల్బణాన్ని పెంచుతుంది. చమురు ధరలలో పెరుగుదల ఉంటే, అది కరెంట్ ఖాతా లోటును ప్రభావితం చేస్తుంది. కరెంట్ ఖాతా లోటు కూడా పెరుగుతుంది. దిగుమతి చేసుకున్న వస్తువుల ధర ఎగుమతి చేసిన వస్తువుల ధరను మించిపోయినప్పుడు ఇది పెరుగుతుంది. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ముడి చమురు బ్యారెల్‌కు 10 డాలర్ల కంటే ఎక్కువ పెరుగుదల ఉంటే, అప్పుడు కరెంట్ ఖాతా లోటు 40-50 బేసిస్ పాయింట్లు పెరగవచ్చు. ఒక దేశం యొక్క కరెంట్ ఖాతా లోటు ఎక్కువగా ఉంటే, పెట్టుబడిదారుల విశ్వాసం తగ్గుతుంది. ఆ దేశ కరెన్సీ బలహీనపడవచ్చు. దీని కారణంగా దిగుమతులు ఖరీదైనవిగా మారతాయి. విదేశాల నుంచి దేశానికి ఖరీదైన వస్తువులు వచ్చినప్పుడు ద్రవ్యోల్బణం పెరగడం ఖాయమని, దీనివల్ల ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుందంటున్నారు నిపుణులు. అంటే చమురు ధరలు పెరిగితే భారత్ ద్రవ్యోల్బణం పెరగడం ఖాయం.

## జలోర్ సభలో ప్రధాని నరంద్ర మోదీపై ప్రియాంక సంచలన వ్యాఖ్యలు



ఢిల్లీ : భారతీయ జనతా పార్టీ మేనిఫెస్టోలో ప్రజలకు ఉపయోగపడే విషయాలు పెద్దగా లేవన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ. అశోక్ గెహ్లాత్ ముఖ్యమంత్రి పదవి నుంచి దిగగానే, రాజస్థాన్‌లో సంక్షేమ పథకాలు ఆగిపోయాయని ప్రియాంక గుర్తు చేశారు. ప్రజాసమస్యల నుంచి దృష్టి మరల్చడంలో ప్రధాని మోదీ ఆరితేరారని విమర్శించారు రాజస్థాన్‌లో ప్రభుత్వం మారగానే అశోక్ గెహ్లాత్ చేపట్టిన పథకాలన్నీ ఆగిపోయాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. దేశ నాయకత్వాన్ని నిర్ణయించే ఎన్నికల్లో ఎంతో ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఝాలోర్ కాంగ్రెస్ ఎన్నికల సభలో ప్రియాంక గాంధీ మాట్లాడారు. ప్రధాని కాసేపు గాల్లో ఎగురుతారని, కాసేపు సముద్రపు అడుగుకు వెళ్తారని, అలాంటి పనుల వల్ల సాధారణ ప్రజలకు ఏం ప్రయోజనం కలుగుతుందని ప్రియాంక ప్రశ్నించారు. సంపూర్ణ అధికారం దక్కడంతో ప్రధాని మోదీ ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని ప్రియాంక ఆరోపించారు. ప్రజా సమస్యల నుంచి దృష్టి మరల్చడంలో మోదీ ఆరితేరారని విమర్శించారు. ప్రజలతో మోదీకి సంబంధాలు తెగిపోయాయని విమర్శించారు. రాజస్థాన్ ప్రజలు విజ్ఞతతో ఓటేయ్యాలన్నారు . దేశసంపద కొద్దిమంది బడా వ్యాపారవేతల చేతుల్లోనే మోదీ పెట్టారని విమర్శించారు. బీజేపీ పాలనలో యువత , మహిళలు చాలా కష్టాలు పడుతున్నారని మండిపడ్డారు ప్రియాంక. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇచ్చే ప్రభుత్వం కేంద్రంలో అధికారం లోకి రావాలన్నారు . లేని శూరత్వాన్ని మోదీ ప్రదర్శిస్తారు. కొన్నిసార్లు కబీర్‌దాస్‌ను గోరఖ్‌నాథ్‌తో కలిపేస్తారు. కొన్నిసార్లు బురద నుంచి గ్యాస్‌ను తీస్తారు. కొన్నిసార్లు మేఘాల్లో మిస్సైళ్లను వదులుతారు. లేదంటే శాఖాహారం..మాంసాహారం గురించి మాట్లాడుతారు. కళ్లముందే నిరుద్యోగం, అధిక ధరల లాంటి భూతం కన్పిస్తుంటే మోదీ వాటిని పట్టించుకోవడం లేదన్నారు ప్రియాంక.

## గొంతులో గరగర

– స్వర తంత్రులు దెబ్బతింటున్నాయి


– నిరంతర ప్రచారంతో ఇబ్బంది పడుతున్న నేతలు




న్యూఢిల్లీ : దేశంలో ఎక్కడ చూసినా ఎన్నికల వేడే కన్పిస్తోంది. రాజకీయ నాయకులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. విశ్రాంతి అనేదే లేకుండా ఊరూ వాడా చుట్టేస్తున్నారు. ర్యాలీలు, సభలు, ఆత్మీయ సమావేశాలు%ొ%ఒకటేమిటి అవకాశం దొరికితే చాలు. మైకు పట్టుకొని ప్రసంగాలు దంచేస్తున్నారు. అయితే అలుపెరుగని ప్రచారంతో నేతలు, అభ్యర్థుల గొంతుకలు గరగరమంటున్నాయి. స్వర తంతువులు (ఓకల్ కార్డ్స్) దెబ్బతింటున్నాయి. ఈ నేపథ్యంలో మన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితంలో స్వర తంతువుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని వాయిస్ సర్జన్లు అభిప్రాయపడుతున్నారు. రేపు (మంగళవారం) వరల్డ్ వాయిస్ డే. వోకల్ కార్డ్స్ పాత్రను చాటిచెప్పడం, ప్రజలను జాగృతం చేయడం దీని ఉద్దేశం. రాజకీయ నాయకులు తమ గళాన్ని ఎంతో పొదుపుగా వాడుకోవాలని వాయిస్ సర్జన్లు సూచించారు. ఓకల్ కార్డ్స్ సమస్యలతో పలువురు నేతలు తనను కలుస్తుంటారని వాయిస్ సర్జన్ డాక్టర్ నుపుర్ నేరుర్కర్ చెప్పారు. 'సంవత్సరం పొడవునా రాజకీయ నాయకులు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇది దురదృష్టకరం. లక్షణాలు కన్పించిన మూడు నుండి ఆరు నెలల తర్వాతే చాలా మంది నాయకులు నా వద్దకు వచ్చి సంప్రదిస్తుంటారు' అని ఆయన తెలిపారు. రాజకీయ నేతలే కాదు%ొ% గాయ కులు, ఉపాధ్యాయులు, ఆర్జేలు, నటీనటులు, బిల్డర్లు, గృహిణులు, కాల్ సెంటర్ ఉద్యోగులు ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని వివరించారు. రాజకీయ నాయకులు బిగ్గరగా, నిరంతరం మాట్లాడడమే కాదు%ొ%వారి ప్రసంగాలు తరచూ భావోద్వేగాలతో కూడి ఉంటాయి. ఒక్కోసారి వారు మైక్రోఫోన్ లేకుండానే చిన్న చిన్న సమూహాలను, పార్టీ సమావేశాలను ఉద్దేశించి ప్రసంగించాల్సి వస్తుంది. దీనివల్ల వారి గొంతు మరింత ఒత్తిడికి లోనవుతోంది.

## కులగణన అంశం కీలకమే

– మెరుగైన విద్య,ఆరోగ్య సంరక్షణ, లింగ సమానత్వంలో వెనుకబాటు : అమర్త్య



సేన్కోల్కతా : కులగణన పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశమే అని అమర్త్య సేన్ అన్నారు. అయితే అంతకంటే ముందు మెరుగైన విద్య, ఆరోగ్య సంరక్షణ, లింగ సమానత్వం వంటి అంశాల్లో వెనుకబడిన వారికి మరింత సాధికారత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ వంటి ప్రజాస్వామ్య దేశ పౌరుడినైనందుకు చాలా గర్విస్తున్నానని తెలిపారు. కానీ, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇంకా చాలా కృషి జరగాలన్నారు. భారత్లో విపక్షాలు బలహీనపడడానికి కారణాలు, ఎన్డీయే సర్కార్ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలపై పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో అమర్త్య సేన్ తన అభిప్రాయాలను పంచుకున్నారు.బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వ ఆర్థిక విధానాలపై అమర్త్య సేన్ విమర్శలు గుప్పించారు. భారత్ అభివద్ధికి నిరక్షరాస్యత, లింగ అసమానత్వం అడ్డంకులుగా మారాయని తెలిపారు. భారత పాలకవర్గం పూర్తిగా ధనవంతుల పక్షానే నిలుస్తోందని ఆరోపించారు. రాజ్యాంగంలో మార్పులపై ప్రస్తావించగా.. దాని వల్ల సామాన్య ప్రజలకు ఒరిగేదేమీ ఉండదన్నారు.ఐకమత్యం లేకపోవడం వల్లే భారత్లో విపక్షాలు బలహీనపడ్డాయని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి అనేక సంస్థాగత సమస్యలు ఉన్నాయని.. వాటిని పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా ఉంటే బీజేపీని ఓడించడానికి కావాల్సిన బలం లభించి ఉండేదన్నారు. వ్యవస్థాగత సమస్యలతో సతమతమవుతున్న కాంగ్రెస్.. తన ఘనమైన గతం నుంచి స్ఫూర్తి పొందాలని హితవు పలికారు.

## ఇండియా కూటమికి ఉమ్మడి కార్యాచరణ

– ఖర్గేతో ఆప్ నేత సంజరు సింగ్ మాటామంతి

న్యూఢిల్లీ : రానున్న లోక్సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి ఉమ్మడి కార్యాచరణ రూపొందించాలని కోరానట్టు ఆప్ నేత సంజరు సింగ్ తెలిపారు. ఆదివారం ఖర్గే నివాసానికి వెళ్లి భేటీ అయ్యాక.. మీడియాతో మాట్లాడారు. తాను జైలు నుంచి విడుదలైన తర్వాత ఖర్గే మద్దతును కోరానని, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ను జైలులో ఎలా ట్రీట్ చేస్తున్నారో చెప్పానని సంజరు సింగ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించామని అన్నారు. మోడీ ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకున్న తీరుపై చర్చించామని అన్నారు. రానున్న ఎన్నికల కోసం ఇండియా కూటమిని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఉమ్మడి కార్యాచరణ ఉండాలని ఖర్గేను కోరినట్టు తెలిపారు.

# బెంగోల్ కొట్టేదెవరో?

### పశ్చిమబెంగాల్లో సంకుల సమరం

### తృణమూల్‌తో బీజేపీ అమీతుమీ

### కాంగ్రెస్, లెఫ్ట్ అస్తిత్వ పోరాటం




డిల్లీ: ఒకప్పటి కమ్యూనిస్టుల కంచుకోట పశ్చిమబెంగాల్ రాజకీయాల్లో కొన్నేళ్లుగా సమూల మార్పులు చోటుచేసుకుంటున్నాయి. బెంగాల్ బెబ్బులి మమత దెబ్బకు రాష్ట్రంలో 34 ఏళ్ల సుదీర్ఘ కమ్యూనిస్టు పాలనకు తెరపడటమే గాక కాంగ్రెస్ ప్రాభవమూ కొడిగట్టింది. ఈ రాజకీయ శూన్యాన్ని భర్తీ చేస్తూ బీజేపీ క్రమంగా బెంగాల్లో పాగా వేస్తోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో ఏకంగా 18 సీట్లను కొల్లగొట్టి మమతకు పక్కలో బల్లెంలా మారింది. అనంతరం అసెంబ్లీ ఎన్నికల్లోనూ 77 సీట్లతో సత్తా చాటింది. కొంతకాలంగా రాష్ట్రం తృణమూల్, బీజేపీ ముఖాముఖి పోరుకు వేదికగా మారిపోయింది. బెంగాల్లో ఈ లోక్‌సభ ఎన్నికలు ప్రధాని మోదీ వర్సెస్ తృణమూల్ అధినేత్రి మమత అన్నట్టుగా సాగుతూ అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాయి...

స్టేట్‌స్కాన్‌జి

42 స్థానాలతో లోక్‌సభ సీట్లపరంగా దేశంలో మూడో అతిపెద్ద రాష్ట్రం పశ్చిమ బెంగాల్. ఇది జాతీయ పార్టీలను ఊరించే విషయం. జ్యోతిబసు, బుద్ధదేవ్ భట్టాచార్య, సోమ్‌నాథ్ చటర్జీ వంటి ఉద్ధండులను అందించిన కమ్యూనిస్టులకు ప్రస్తుతం లోక్‌సభలోనూ, బెంగాల్ అసెంబ్లీలోనూ ప్రాతినిధ్యమే లేకుండా పోయింది! గత ఎన్నికల్లో బీజేపీ పుంజుకున్న తీరుతో పరిశీలకులే నోరెళ్లబెట్టారు. రాష్ట్రంలో ఎన్నడూ రెండు స్థానాలు దాటని కమలనాథులు. మొత్తం స్థానాల్లోనూ పోటీ చేసి ఏకంగా 18 సీట్లలో కాషాయ జెండాను రెపరెపలాడించారు. దాంతో తృణమూల్ 34 నుంచి 22 సీట్లకు పడిపోయింది. ఈ ట్విస్టులకు తోడు సంక్లిష్ట రాజకీయాలకు, ఎన్నికల హింసకు పెట్టింది పేరైన బెంగాల్లో ఈసారి కూడ పొలిటికల్ హీట్ పీక్స్‌కు చేరింది.

తృణమూల్‌కు సవాల్...

అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయాలు సాధిస్తున్న తృణమూల్ కాంగ్రెస్‌కు గత లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం బీజేపీ నువ్వానేనా అనేంతగా సవాల్ విసింది. 2014తో పోలిస్తే దీదీ ఏకంగా 12 సీట్లను కోల్పోయారు. కాషాయదళం 18 సీట్లను ఎగరేసుకుపోయింది. ఇరు పార్టీల మధ్య ఓట్ల తేడా కేవలం 3 శాతమే! కానీ 2021 అసెంబ్లీ ఎన్నికల్లో పూర్తి భిన్న ఫలితాలొచ్చాయి. తృణమూల్ ఏకంగా 215 సీట్లతో క్లీన్ స్వీప్ చేసింది. కాకపోతే బీజేపీ బలం 3 అసెంబ్లీ సీట్ల నుంచి ఏకంగా 77 స్థానాలకు ఎగబాకింది. దాంతో కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలే ప్రధానంగా నష్టపోయి పూర్తిగా సున్నా చుట్టాయి. 2016లో 44 సీట్లు సాధించిన కాంగ్రెస్, 32 సీట్లు నెగ్గిన లెఫ్ట్ పార్టీలకు అసెంబ్లీలో ప్రాతినిధ్యమే లేకుండా పోయింది! అంతకుముందు 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ బలం 4 నుంచి 2 సీట్లకు పడిపోయింది. లెఫ్ట్ ఉన్న 2 సీట్లనూ కోల్పోయింది. ఇండియా కూటమిలో భాగంగా బీజేపీపై పోరాడుతున్న మమత ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం మొత్తం 42 స్థానాల్లోనూ ఒంటరిగా పోటీ చేస్తుండటం విశేషం. మోదీ సర్కారు తమ పార్టీపై, రాష్ట్రంపై కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతోందంటూ ఆమె ప్రజల్లోకి వెళ్తున్నారు. తమ అభివృద్ధిని ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. బీజేపీ హిందుత్వ నినాదం నేపథ్యంలో ముస్లిం ఓటర్లను పూర్తిగా తమవైపు తిప్పుకునేలా ప్రయత్నిస్తున్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, కార్పొరేట్లతో కుమ్మక్కు వంటి అస్త్రాలను మోదీపై ఎక్కుపెడుతున్నారు.

బీజేపీ పై చేయి సాధించేనా?

పశ్చిమబెంగాల్‌లో అధికారమే లక్ష్యంగా సాగుతున్న కమలనాథుల్లో 2019 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఫుల్ జోష్ నింపాయి. రాష్ట్రంలో 2 స్థానాలకు మించి ఎప్పుడూ గెలవని బీజేపీకి ఏకంగా 18 సీట్లు దక్కాయి. కాషాయదళం కేంద్రంలో తొలిసారి 300 సీట్ల మైలురాయిని అధిగమించడంలో ఈ స్థానాలే కీలకమయ్యాయి. అనంతరం 2021 అసెంబ్లీ ఎన్నికల్లో సైతం తృణమూల్‌కు బీజేపీ గట్టి పోటీ ఇచ్చింది. 77 సీట్లతో బలమైన ప్రతిపక్షంగా ఆవిర్భవించింది. ఇదే జోరుతో ఈసారి మరిన్ని లోక్‌సభ సీట్లు కొల్లగొట్టాలనేది బీజేపీ వ్యూహం. బెంగాలీ హిందూ ఓట్లపై కమలం పార్టీ ప్రధానంగా గురిపెట్టింది. అయోధ్య రామమందిర కల సాకారం, మోదీ ఫ్యాక్టర్, అభివృద్ధి నినాదాలను ప్రచారాస్త్రాలుగా మలుచుకుంటోంది. మమతా ప్రభుత్వ అవినీతి, విపక్షాలపై తృణమూల్ గూండాయిజం, దాడులను కూడా లేవనెత్తుతోంది. మమత ఒంటరిగా పోటీ చేస్తుండటంతో, త్రిముఖ పోరు నెలకొంది. ఇండియా కూటమికి తృణమూల్ మొండిచెయ్యి, కాంగ్రెస్, లెఫ్ట్ నిర్వీర్యమవడం తమకు కలిసొస్తుందనేది కమలనాథుల అంచనా. గత ఎన్నికల్లో ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లో సాధించిన గణనీయ విజయాలను మిగతా చోట్లా రిపీట్ చేసేందుకు బీజేపీ కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలో ఇటీవల పలు ఇన్‌ఫ్రా, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ భారీగా నిధులు విదల్చడం దీనిలో భాగమే. మెజారిటీ స్థానాలతో దీదీపై పైచేయి సాధించాలని కమలనాథులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఆ క్రమంలో మోదీ కూడా బెంగాల్‌పై ఫోకస్ పెంచారు.

సర్వేలు ఏమంటున్నాయి...

బెంగాల్లో పోటీ బీజేపీ, తృణమూల్ మధ్యేనని, ఇతర పార్టీలది ప్రేక్షక పాత్రేనని సర్వేలు చెబుతున్నాయి. టీఎంసీ ఈసారి కూడా 21–22 సీట్లను దక్కించుకోవచ్చని పలు సర్వేలు లెక్కలేస్తున్నాయి. బీజేపీకి 19–20 స్థానాలు రావచ్చంటున్నాయి. అంటే 2019 కంటే కాస్త మెరుగుపడనుంది. కాంగ్రెస్ రెండు సీట్లలో ఒకటి కోల్పోవచ్చని అంచనా.

సీఏఏ గేమ్ చేంజర్..!

కేంద్రం తాజాగా అమల్లోకి తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) ఈ ఎన్నికల్లో బెంగాల్లో బాగా ప్రభావం చూపేలా ఉంది. బెంగాల్ విభజన తర్వాత బంగ్లాదేశ్ నుండి భారీగా వలస వచ్చిన దళిత ప్రాబల్య మథువా సామాజిక వర్గం దశాబ్దాలుగా పౌరసత్వం కోరుతూనే ఉంది. సీఏఏ నేపథ్యంలో వారంతా గంపగుత్తగా బీజేపీకి జై కొట్టేలా కన్పిస్తున్నారు.

వీరు ఉత్తర 24 పరగణాలు, నాదియా, మాల్దాతో పాటు పలు ఉత్తర బెంగాల్ జిల్లాల్లో ఎక్కువగా స్థిరపడ్డారు. సీఏఏ నుంచి ముస్లింలను మినహాయించడం తెలిసిందే. బంగ్లా నుంచి ముస్లిం వలసలకు మమత సర్కారు గేట్లెత్తేసిందనేది బీజేపీ ప్రధాన ఆరోపణ. మరోవైపు సీఏఏను మమత తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బీజేపీ ఎన్నికల లబ్ధి కోసం తెచ్చిన ఈ చట్టం అమలును బెంగాల్లో అడ్డుకుని తీరతానంటున్నారు. అవినీతికి లైసెన్స్, దోపిడీకి ఫ్రీ పాస్ కావాలని తృణమూల్ సర్కారు కోరుకుంటోంది. రాష్ట్రంలో టీఎంసీ సిండికేట్ రాజ్ నడుస్తోంది. అందుకే దోపిడీలకు, అవినీతికి పాల్పడిన పార్టీ నేతలపై విచారణ కోసం వచ్చిన కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారులపై టీఎంసీ దాడులు చేయిస్తోంది.

–జల్పాయ్‌గురి సభలో ప్రధాని మోదీ

జూన్ 4న ఎన్నికల ఫలితాలొచ్చాక విపక్ష నేతలందరినీ జైలుకు పంపుతామంటూ మోదీ బెదిరిస్తున్నారు. ఒక ప్రధాని అనాల్సిన మాటలేనా ఇవి! కేజ్రీవాల్, హేమంత్ సోరెన్ వంటి చాలామంది నేతలను బీజేపీ ఇప్పటికే జైల్లో పెట్టింది. మొత్తం హిందుస్థాన్‌నే జైలుగా మార్చేసింది. సీబీఐ, ఎన్ఐఏ వంటి దర్యాప్తు సంస్థలు బీజేపీ సోదరులు. ఐటీ, ఈడీ ఆ పార్టీకి నిధులు సమీకరించే సంస్థలు. మీకు గెలిచే సత్తా, నమ్మకముంటే మా నాయకులను అరెస్టు చేయాల్సిన అవసరమేంటి? ఈ ఎన్నికల తర్వాత కూడా బెంగాల్‌లో ఉండేది మా ప్రభుత్వమే. మేం తలచుకుంటే మీ నాయకులందరినీ ఊచలు లెక్కపెట్టిస్తాం.

## తగ్గిన అటవీ భూమి

**– 2000 నుంచి కోల్పోయిన మొత్తం 2.33 మిలియన్ హెక్టార్లు– గ్లోబల్ ఫారెస్ట్ వాచ్ డేటా**

**– పర్యావరణవేత్తల ఆందోళన**

**అసోం గరిష్టంగా 324,000 హెక్టార్ల నష్టాన్ని నమోదు చేసింది.**

**తర్వాతి స్థానాల్లో ఉన్న మిజోరం (312,000 హెక్టార్లు), అరుణాచల్ ప్రదేశ్ (262,000 హెక్టార్లు), నాగాలాండ్ (259,000 హెక్టార్లు), మణిపూర్ (240,000 హెక్టార్లు)లు లక్షలాది హెక్టార్ల అటవీ విస్తీర్ణాన్ని కోల్పోయాయి.**

న్యూఢిల్లీ : భారత్లో అడవుల విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోతున్నది. లాభార్జనే ధ్యేయంగా కార్పొరేట్లు, బడా పారిశ్రామికవేత్తలు అటవీ భూముల విషయంలో వారి ఇష్టారాజ్యంగా వ్యవహరించటం, నియంత్రించాల్సిన ప్రభుత్వాలే వారికి అనుకూలంగా చట్టాలు తీసుకొస్తుండటంతో ఆందోళనకర పరిస్థితులు నెలొకొన్నాయి. ముఖ్యంగా, కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పారిశ్రామికవేత్తలు అటవీ భూములను చెరబట్టంతో అక్కడి ఆదివాసీలు తమ జీవనోపాధితో పాటు హక్కులను కూడా కోల్పోతున్నారు. ఇది క్రమంగా దేశంలో అటవీ భూమి తగ్గుదలకు కారణమవుతున్నది. భారత్లో అటవీ విస్తీర్ణం తగ్గిందని గ్లోబల్ ఫారెస్ట్ వాచ్ మానిటరింగ్ ప్రాజెక్ట్ తన నివేదికలో వెల్లడించింది. ఈ నివేదిక సమాచారం ప్రకారం.. 2000 నుంచి 2.33 మిలియన్ హెక్టార్ల అటవీ విస్తీర్ణాన్ని భారత్ కోల్పోయింది. ఈ తగ్గుదల ఆరు శాతానికి సమానం.




2002 నుంచి 2023 వరకు భారత్ 4,14,000 హెక్టార్ల తేమతో కూడిన ప్రాథమిక అడవులను (4.1 శాతం) కోల్పోయింది. 2001 నుంచి 2022 మధ్య భారత్లోని అడవులు సంవత్సరానికి 51 మిలియన్ టన్నుల ార్బన్ డయాక్సైడ్దు్న విడుదల చేశాయనీ, ఏడాదికి 141 మిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్దు్న తొలగించటం గమనార్హం.భారతదేశంలో చెట్లను కవర్ చేసే (అటవీ విస్తీర్ణ) నష్టం ఫలితంగా సగటున సంవత్సరానికి 51.0 మిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్ సమానమైన వాతావరణంలోకి విడుదలైంది. మొత్తంగా, ఈ కాలంలో 1.12 గిగా టన్నులకు సమానమైన కార్బన్ డయాక్సైడ్ ఉత్పన్నమైంది. భారత్లో 2013 నుంచి 2023 వరకు 95 శాతం చెట్ల కవర్ నష్టం సహజ అడవుల్లోనే సంభవించింది. 2017లో గరిష్టంగా 189,000 హెక్టార్ల అటవీ విస్తీర్ణ నష్టం జరిగింది. 2016లో 175,000 హెక్టార్లు, 2023లో 144,000 హెక్టార్ల చెట్లను కోల్పోయింది. ఇది గత ఆరేండ్లలో అత్యధికం. 2001 నుంచి 2023 మధ్య మొత్తం చెట్ల కవర్ నష్టంలో 60 శాతం.. ఐదు రాష్ట్రాల నుంచే ఉన్నాయి. అయితే, భారత్లో అటవీ విస్తీర్ణం తగ్గిన పరిస్థితులపై పర్యావరణవేత్తలు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలకు ముందు చూపు లోపించటం, పర్యవేక్షణ లేకపోవటం కారణంగానే ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయని వారు అంటున్నారు. అటవీ సంరక్షణ విషయంలో ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలనీ, చట్టాలను తప్పకుండా అమలు చేయాలని పర్యావరణవేత్తలు సూచిస్తున్నారు.

ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా..

ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ప్రకారం.. భారత్లో అటవీ నిర్మూలన రేటు 2015 నుంచి 2020 మధ్య సంవత్సరానికి 668,000 హెక్టార్లుగా ఉన్నది. ఇది ప్రపంచవ్యాప్తంగా రెండో అత్యధిక నిర్మూలన రేటు కావటం గమనార్హం. 2002 నుంచి 2022 వరకు అగ్నిప్రమాదాల కారణంగా భారత్ 35,900 హెక్టార్ల చెట్లను కోల్పోయిందనీ, 2008లో అగ్నిప్రమాదాల (3,000 హెక్టార్లు) కారణంగా అత్యధికంగా నష్టం నమోదైందని డేటా వివరించింది. 2001 నుంచి 2022 వరకు, ఒడిశాలో అగ్నిప్రమాదాల కారణంగా అత్యధికంగా చెట్లు క్షీణించాయి. సగటున సంవత్సరానికి 238 హెక్టార్ల నష్టం వాటిల్లింది. అరుణాచల్ ప్రదేశ్ 198 హెక్టార్లు, నాగాలాండ్ 195 హెక్టార్లు, అసోం 116 హెక్టార్లు, మేఘాలయ 97 హెక్టార్లు నష్టపోయాయి.

## కేరళలో అత్యధికం..గుజరాత్లో అత్యల్పం

– కార్మికులు, వ్యవసాయ కూలీల ఆదాయంపై లేబర్ బ్యూరో

– డేటాను విడుదల చేసిన ఏఐకేఎస్



న్యూఢిల్లీ : కార్మికులు, వ్యవసాయ కూలీల ఆదాయంలో కేరళ ముందుండగా, గుజరాత్ వెనుకబడి ఉంది. కార్మిక మంత్రిత్వ శాఖకు చెందిన లేబర్ బ్యూరో డేటాను ఏఐకేఎస్ నాయకుడొకరు బయట పెట్టారు.. కార్మికులు, వ్యవసాయ కూలీల ఆదాయాలు దేశంలోనే అతి తక్కువగా ఉన్న రాష్ట్రాల్లో గుజరాత్ ఒకటి. గుజరాత్ను దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రమని, స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో అధిక వాటా కలిగివున్న రెండవ అతి పెద్ద రాష్ట్రమని (మొదటిది మహారాష్ట్ర) ఊదరగొడుతున్న బీజేపీ నాయకులు దీనికి ఏం సమాధానం చెబుతారని కిసాన్సభ నాయకుడు ప్రశ్నించారు. గుజరాత్ అనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాలన్నిటా ఇదే పరిస్థితి.. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలోనే పారిశ్రామికీకరణ బాట పట్టడం, వ్యవసాయ ఉత్పత్తి తగినంతగా ఉండడం, భౌగోళిక, నైసర్గిక పరిస్థితులు అనుకూలించడం ఇవన్నీ గుజరాత్ అభివృద్ధిలో ప్రధాన భూమిక వహించాయి. 1990ల నాటికి అంటే బీజేపీ అధికారంలోకి రాక ముందే ఆ రాష్ట్రం అభివృద్ధి మార్గంలో ఉంది. గత ఇరవై ఏండ్లకు పైగా బీజేపీ పాలన కింద ఉన్న ఈ రాష్ట్రంలో అసంఘటిత రంగ కార్మికులు, వ్యవసాయ కూలీలకు అత్యల్ప వేతనాలు లభిస్తున్నాయి. కేరళలో ఇందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి మనకు కనిపిస్తుంది. వామపక్ష ప్రభుత్వాలు అధికారంలో ఉండడం వల్ల ఈ రాష్ట్రంలో కార్మికుల, వ్యవసాయ కూలీల వేతనాలు దేశంలోనే అత్యధికం. చాలా రాష్ట్రాల నుంచి కూలీలు పని కోసం కేరళకు వెళుతుంటారు. వలసకార్మికులను అక్కడి ఎల్డీఎఫ్ ప్రభుత్వం అతిథి కార్మికులుగా గౌరవిస్తూ, వారికి కొన్ని ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టింది. కేరళలో వ్యవసాయ కూలీల రోజువారీ వేతనం రూ.764.30 కాగా, మధ్యప్రదేశ్లో రూ. 229.20 రూపాయలు, గుజరాత్లో రూ. 241.90 మాత్రమే. ఇది జాతీయ సగటు కన్నా తక్కువ. ఈ కష్టజీవులు సృష్టించే సంపదకు, వారికి లభించే వేతనానికి మధ్య చాలా వ్యత్యాసముంది గుజరాత్లో. పారిశ్రామిక రంగంలో కార్మిల పరిస్థితి కూడా దయనీయంగా ఉంది. వీరికి కనీస వేతనాలు కూడా అమలు కావడం లేదు. ఈజ్ డూయింగ్ ఆఫ్ బిజినెస్ పేరుతో పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడిదారులకు అధిక రాయితీలు ఇస్తున్న బీజేపీ ప్రభుత్వం, కార్మికుల హక్కులను బాహాటంగా కాలరాస్తోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం గుజరాత్లో 68.39 లక్షల మంది భూమి లేని వ్యవసాయ కార్మికులున్నారు. ఈ దశాబ్దన్నర కాలంలో వీరి సంఖ్య మరింత పెరిగింది. వీరు కాక అయిదు లక్షల మంది వలసకార్మికులు, 15 లక్షల మంది నిర్మాణ కార్మికులు, వ్యవసాయేతర పనులు చేసే కూలీలు ఉన్నారు. వీరిలో చాలా మందికి కనీస వేతనం కూడా లభించడం లేదు. గుజరాత్ మోడల్ను దేశమంతటికీ విస్తరిస్తామని చెబుతున్న బీజేపీ నేతలు కార్మికులు, వ్యవసాయకూలీలు ఎదుర్కొంటున్న ఈ దయనీయ స్థితి గురించి ఎందుకు మాట్లాడరని ఏఐకేఎస్ నాయకుడు ప్రశ్నించారు


# దేశీయ ఫార్మా జోరు



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: దేశీయ ఔషధ పరిశ్రమ 2024 మార్చి నెలలో మెరుగైన ప్రతిభ కనబరిచింది. ఫిబ్రవరితో పోలిస్తే గత నెల 9.5 శాతం వృద్ధి నమోదు చేసింది. అన్ని ప్రధాన చికిత్సా విభాగాల్లో అమ్మకాల విలువ పెరగడం ఈ జోరుకు కారణం అని మార్కెట్ రిసర్చ్ కంపెనీ ఫార్మాట్రాక్ తెలిపింది. 2023-24లో భారతీయ ఔషధ పరిశ్రమ 6.5 శాతం వృద్ధితో రూ.1.98 లక్షల కోట్లు నమోదు చేసిందని వెల్లడించింది. 'శ్వాసకోశ మినహా దాదాపు అన్ని చికిత్సలకు సంబంధించిన ఉత్పత్తుల విక్రయాల్లో సానుకూల విలువ పెరుగుదలను చూపించాయి. ధరల వృద్ధి శాతం సానుకూలంగా కొనసాగింది. అయితే మార్చి నెలలో పరిమాణంలో వృద్ధి శాతం చాలా తక్కువగా ఉంది. గత నెలలో కార్డియాక్ 15 శాతం, యాంటీ-ఇన్ఫెక్టివ్స్ 9, గ్యాస్ట్రో-ఇంటెస్టినల్ 9 శాతం విలువ వృద్ధి సాధించాయి. అమ్మకాల్లో ఈ మూడు విభాగాలే ఏకంగా 37.5 శాతం కైవసం చేసుకున్నాయి. విక్రయాల విలువ పరంగా యాంటీ డయాబెటిక్ 12.4 శాతం, విటమిన్స్, మినరల్స్, న్యూట్రాస్యూటికల్స్ 7.2 శాతం దూసుకెళ్లాయి' అని వివరించింది.

# ఆర్థిక మోసాలపై కేంద్రం సీరియస్

## కేవైసీని మరింత కఠినతరం చేయడంపై కసరత్తు



న్యూఢిల్లీ: ఆర్థిక మోసాలకు అడ్డుకట్ట వేయడంపై కేంద్రం మరింతగా దృష్టి పెడుతోంది. ఇందుకోసం కేవైసీ నిబంధనలను కఠినతరం చేయడం, బిజినెస్ కరెస్పాండెంట్లను (బీసీ) చేర్చుకునేటప్పుడు మదింపు ప్రక్రియను మరింత పటిష్టం చేసేలా బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సూచించడం మొదలైన అంశాలపై కేంద్ర ఆర్థిక శాఖ కసరత్తు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను అందించే వ్యాపారులు, బిజినెస్ కరెస్పాండెంట్ల (బీసీ) మదింపు ప్రక్రియను పటిష్టం చేయడమనేది మోసాల నివారణతో పాటు ఆర్థిక వ్యవస్థను కూడా బలోపేతం చేసేందుకు దోహదపడగలదని వివరించాయి. సాధారణంగా వ్యాపారులు, బీసీల వద్దే డేటా ఉల్లంఘనలకు అవకాశాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఆ స్థాయిలోనే డేటాకు భద్రతను కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాయి. సైబర్ మోసాలకు హాట్‌స్పాట్స్‌గా ఉన్న ప్రాంతాల్లో బీసీలు ఎక్కువగా ఉండటాన్ని, వారి ఆన్‌బోర్డింగ్ ప్రక్రియను పునఃసమీక్షించుకోవాలని, మోసాల్లో ప్రమేయమున్నట్లుగా తేలిన మైక్రో ఏటీఎంలను బ్లాక్ చేయాలని బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు ఆర్‌బీఐ సూచించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు వివరించాయి. సైబర్ సెక్యూరిటీ, ఆర్థిక మోసాల నివారణపై ఇటీవల జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల సమావేశంలో ఈ మేరకు సూచనలు వచ్చినట్లు పేర్కొన్నాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) ప్రకారం 2023లో రూ. 7,489 కోట్ల సైబర్ ఆర్థిక మోసాలకు సంబంధించి 11,28,265 కేసులు నమోదయ్యాయి.

# హౌసింగ్ సొసైటీల్లోనూ పోలింగ్ బూత్‌లు

## యూపీ సీఈవో నవదీప్ రిన్వా వెల్లడి




లక్నో: కేంద్ర రాజకీయాల్లో కీలకమైన ఉత్తరప్రదేశ్‌లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల కమిషన్ పలు చర్యలు తీసుకుంటోంది. పట్టణ ప్రాంతాల్లోని హౌసింగ్ సొసైటీల్లో సైతం 200కు పైగా పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనుంది. రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ నవదీప్ రిన్వా పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వివరించారు. 'యూపీలోని పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం స్వల్పంగా ఉంటోంది. ఈసారి ఎలాగైనా ఓటింగ్ శాతంలో మొదటి స్థానం సంపాదించాలనేదే మా లక్ష్యం'అని ఆయన వివరించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో ఓటింగ్ శాతం 59.11 మాత్రమేనన్నారు. ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించే చర్యల్లో భాగంగా ప్రతి రెండు కిలోమీటర్ల పరిధిలో ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. "తక్కువ ఓటింగ్ నమోదయ్యే గేటెడ్ కమ్యూనిటీలు, బహుళ అంతస్తుల హౌసింగ్ సొసైటీల్లో ఈసారి పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేస్తాం. ఇలాంటి మొత్తం 200పైగా బూత్‌లలో ఎక్కువ భాగం నోయిడాలోనే ఉంటాయి. ఆ తర్వాత లక్నో, కాన్పూర్, బరేలీ, మథురలోనూ ఇవి ఉంటాయి. ఈసారి ఓటింగ్ శాతం 60పైగా ఉంటుందన్న నమ్మకముంది" అని అన్నారు.

# ప్రపంచాన్ని వణికిస్తున్న ఇరాన్ రాకెట్ ఫోర్స్?




ఢిల్లీ : ఒకప్పుడు ఇరాన్, ఇజ్రాయెల్ సత్సంబంధాలు కలిగిన దేశాలు. ఇప్పుడు దానికి విరుద్ధంగా ఇరు దేశాలు బద్ధశత్రువులుగా మారాయి. ఈనెల (ఏప్రిల్) ఒకటిన సిరియా రాయబార కార్యాలయంపై జరిగిన దాడిలో 13 మంది ఇరాన్ సైనికులు మరణించారు. ఈ దాడిపై స్పందించిన ఇరాన్.. ఇజ్రాయెల్‌ను నిందించింది. ఇజ్రాయెల్‌పై చర్య తీసుకోవాలని అంతర్జాతీయ సమాజాన్ని కోరింది. అయితే ఈ ఆరోపణలను ఇజ్రాయెల్ ఖండించింది. దీని తరువాత ఏప్రిల్ 13న ఇరాన్ తన క్షిపణులు, డ్రోన్లతో ఇజ్రాయెల్‌పై దాడి చేసింది. నిజానికి ఇరాన్ నుండి ఇజ్రాయెల్‌కు వేల కిలోమీటర్ల దూరం ఉంది. అయినా ఇరాన్ దాడులను విజయవంతంగా నిర్వహించింది. దీనిని చూస్తే ఇరాన్ రాకెట్ ఫోర్స్ ఎంతో శక్తివంతమైనదని అర్థమవుతుంది. ఇరాన్ వద్ద అత్యంత శక్తివంతమైన తొమ్మిది బాలిస్టిక్ క్షిపణులు ఉన్నాయి. ఇవి వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇజ్రాయెల్‌పై దాడి చేసే శక్తిని కలిగివున్నాయి. ఈ క్షిపణుల్లో అత్యంత ప్రమాదకరమైనది 'సెజిల్'. ఈ క్షిపణి గంటకు 17 వేల కిలోమీటర్ల వేగంతో 2,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యంపై దాడి చేయగలదు. ఖిబార్ క్షిపణి పరిధి రెండు వేల కిలోమీటర్లు. దీనితో పాటు, హజ్-ఖాసేమ్ దాడి పరిధి 14 వందల కిలోమీటర్లు. ఇరాన్ వద్ద హైపర్‌సోనిక్ బాలిస్టిక్ క్షిపణులు కూడా ఉన్నాయి. గత సంవత్సరం ఇరాన్ తన స్వదేశీ హైపర్సోనిక్ బాలిస్టిక్ క్షిపణులను పరీక్షించింది. ధ్వని కంటే ఐదు రెట్లు వేగంగా ప్రయాణించే వాటిని హైపర్‌సోనిక్ క్షిపణులు అంటారు. ఈ క్షిపణులను వాటి వేగం కారణంగా అడ్డుకోవడం అసాధ్యం. ఇరాన్ దగ్గర అణుశక్తితో రూపొందిన క్రూయిజ్ క్షిపణి కూడా ఉంది. దీని పరిధి మూడు వేల కిలోమీటర్లు. ఇరాన్‌కు డ్రోన్‌ల ఆయుధాగారం కూడా ఉంది. ఇరాన్ వద్ద మొహజిర్-10 అనే ప్రాణాంతక డ్రోన్ ఉంది. దీని పరిధి రెండు వేల కిలోమీటర్లు. ఇది 300 కిలోల బరువును మోయగలదు. ఇరాన్ దగ్గరున్న రాకెట్ ఫోర్స్ ఇప్పుడు ప్రపంచాన్ని వణికిస్తోంది.

# ప్రపంచ పరిణామాలు, క్యూ4 ఆర్థిక ఫలితాలు కీలకం

## స్థూల ఆర్థిక గణాంకాలపైనా దృష్టి సెంటిమెంట్ ప్రతికూలం

## ఈ వారం మార్కెట్‌పై నిపుణుల అంచనా

## శ్రీరామనవమి సందర్భంగా బుధవారం మార్కెట్లకు సెలవు



ముంబై: ఇజ్రాయిల్-ఇరాన్ యుద్ధ ఉద్రిక్తతలు, స్థూల ఆర్థిక గణాంకాలు, కార్పొరేట్ క్యూ4 ఆర్థిక ఫలితాలు ఈ వారం స్టాక్ సూచీలకు దిశానిర్దేశం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. డాలర్ ఇండెక్స్, యూఎస్ బాండ్ ఈల్డ్స్, క్రూడాయిల్ ధరలు, రూపాయి విలువ తదితర అంశాలూ ట్రేడింగ్‌పై ప్రభావం చూపొచ్చంటున్నారు. శ్రీరామనవమి(బుధవారం) సందర్భంగా బుధవారం ఎక్స్ఛేంజీలకు సెలవు కావడంతో ఈ వారం ట్రేడింగ్ నాలుగు రోజులు జరగుతుంది. అయితే ఈ సెలవు రోజులో ఫారెక్స్, కమోడిటీ మార్కెట్లు సాయంత్రం ట్రేడింగ్‌లో యథావిధిగా పనిచేస్తాయి. "అంతర్జాతీయ నెలకొన్న అస్థిర పరిస్థితులు, దేశీయంగా సార్వత్రిక ఎన్నికల ప్రారంభం(శుక్రవారం) నేపథ్యంలో వచ్చేవారం స్టాక్ సూచీలు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతూ నష్టాల్లో చలించవచ్చు. ప్రస్తుతానికి నిఫ్టీ 22,520 వద్ద కీలక మద్దతు స్థాయిని ఏర్పాటు చేసుకుంది. ఎగువస్థాయిలో 22,750-22,800 శ్రేణిలో పరిక్షీణించవచ్చు" అని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ రీటైల్ రీసెర్చ్ హెడ్ సిద్దార్థ ఖేమా తెలిపారు. గత వారం ప్రథమార్ధంలో రికార్డు స్థాయి ర్యాలీ చేసిన సూచీలు అమెరికా ద్రవ్యోల్బణం, క్రూడాయిల్ ధరలు పెరుగుదల, విదేశీ ఇన్వెస్టర్ల వరుస విక్రయాలతో లాభాలన్నీ ఆవిరయ్యాయి. వారం మొత్తంగా సెన్సెక్స్ మూడు పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ ఆరు పాయింట్లు లాభపడ్డాయి.

క్యూ4 ఆర్థిక ఫలితాల ప్రభావం

దేశీయ మార్కెట్ ముందుగా గతవారం మార్కెట్ ముగింపు తర్వాత వెల్లడైన టీవీఎస్ పూర్తి ఆర్థిక సంవత్సరం, జనవరి క్వార్టర్ ఆర్థిక ఫలితాలకు స్పందించాల్సి ఉంటుంది. ఇక వారంలో దాదాపు 63 కంపెనీలు తమ క్యూ4 ఫలితాలు ప్రకటించనున్నాయి. ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఆటో, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్, హెచ్‌డీఎఫ్‌సీ అసెట్ మేనేజ్‌మెంట్, విప్రో, జియో ఫైనాన్సియల్ సర్వీసెస్, ఏంజెల్ వన్, ఐసీసీఐ లాంబార్డ్, క్రిసెల్, ఏంజెల్ వన్, టాటా కమ్యూనికేషన్స్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్, పెర్సిస్టెంట్ సిస్టమ్స్ కంపెనీలు ఇందులో ఇన్నాయి. కార్పొరేట్ ఆర్థిక ఫలితాల వెల్లడి సందర్భంగా కంపెనీల యాజమాన్యం అవుట్‌లుక్ వ్యాఖ్యలను మార్కెట్ వర్గాలు పరిశీలిస్తాయి. స్టాక్ ఆధారిత ట్రేడింగ్‌కు అవకాశం ఉంది.


స్థూల ఆర్థిక గణాంకాలు

జపాన్ మెషిన్ టూల్ ఆర్డర్స్ డేటా, యూరోజోన్ ఫిబ్రవరి వాణిజ్య లోటు, పారిశ్రామికోత్పత్తి గణాంకాలతో పాటు దేశీయ హోల్‌సేల్ ద్రవ్యోల్బణ డేటా సోమవారం విడుదల కానుంది. చైనా 2024 జనవరి క్వార్టర్ జీడీపీ, పారిశ్రామికోత్పత్తి, రిటైల్ అమ్మకాలతో పాటు బ్రిటన్ ఫిబ్రవరి నిరుద్యోగ రేటు, యూరోజోన్ వాణిజ్య లోటు, అమెరికా నూతన గృహ విక్రయాల డేటా మంగళవారం వెల్లడి కానుంది. యూరోజోన్, బ్రిటన్ మార్చి ద్రవ్యోల్బణ గణాంకాలు బుధవారం విడుదల అవుతాయి. ఇక శుక్రవారం జపాన్ మార్చి ద్రవ్యోల్బణం, బ్రిటన్ డిసెంబర్ రిటైల్ సేల్స్ విడుదల అవుతాయి.

ప్రపంచ పరిణామాలు

తూర్పు దేశాల్లో మళీ యుద్ధం మొదలైంది. ఇజ్రాయెల్‌పై డ్రోన్లు, మిస్సైళ్లతో ఇరాన్ దాడులకు పాల్పడింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు రెండు శాతం మేర పెరిగాయి. చమురుని భారీ ఎత్తున దిగుమతి చేసుకుంటున్న భారత్‌పై ప్రతికూల ప్రభావం చూపనుంది. యూఎస్ మార్చి ద్రవ్యోల్బణ అంచనాలకు మించి నమోదవడం 'ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు వాయిదా' వాదనలకు బలాన్నివ్వొచ్చు. కావున ప్రపంచ పరిణామాలు ఈక్విటీ మార్కెట్లకు అనుకూలంగా లేవు.

# కాంగ్రెస్‌లో ట్రబుల్ షూటర్‌గా ప్రియాంకం



ప్రియాంకా గాంధీ వాద్రా. తండ్రి రాజీవ్ హత్యకు గురైనప్పుడు సమాజంతో పాటు మొత్తం ప్రపంచంపైనే కోపం పెంచుకున్న అమ్మాయి. ఎదిగే కొద్దీ క్షమాగుణం విలువను తెలుసుకున్నారు. ప్రధాని పదవి స్వీకరించాలని తల్లి సోనియాను కాంగ్రెస్ నేతలంతా కోరితే తననూ హత్య చేస్తారని భయపడి ఏడ్చిన సగటు యువతి. ఇప్పుడదే కాంగ్రెస్‌కు ట్రబుల్ షూటర్‌గా మారారు. అచ్చం నానమ్మ ఇందిర పోలికలను పుణికిపుచ్చుకున్న ప్రియాంక రాజకీయాల్లోకి వస్తారా, రారా అన్న చర్చ ఆమె పద్నాలుగో ఏట నుంచే మొదలైంది! తనకు రాజకీయాలు సరిపడవని మొదట్లో గట్టిగా నమ్మారామె. అలాంటిది ఇప్పుడు రాజకీయాల్లో పూర్తిగా తలమునకలయ్యారు. గాంధీల కంచుకోటైన యూపీలోని రాయ్‌బరేలీలో తల్లికి బదులుగా కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తారంటూ ప్రచారమూ జరుగుతోంది.

రాజకీయ జీవితం

ప్రియాంక తొలుత క్రియాశీల రాజకీయాల్లో అంతగా పాల్గొనలేదు. తల్లి, సోదరుల లోక్‌సభ నియోజకవర్గాలైన రాయ్‌బరేలీ, అమేథీలకు వెళ్లేవారు. 2004 లోక్‌సభ ఎన్నికలలో సోనియాకు ప్రచార నిర్వాహకురాలిగా వ్యవహరించారు. రాహుల్ ప్రచారాన్ని కూడా పర్యవేక్షించారు. 2007 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రెండు లోక్‌సభ స్థానాల పరిధిలోని పది అసెంబ్లీ సీట్లలో ప్రచారం మొదలుకుని సీట్ల కేటాయింపులు, అంతర్గత పోరును పరిష్కరించడం దాకా అన్నీ తానై వ్యవహరించారు. 2019లో యూపీ తూర్పు భాగానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా అధికారికంగా రాజకీయాల్లోకి ప్రవేశించారు. తర్వాత యూపీ ఇన్‌చార్జిగా వ్యవహరించారు. 2022 యూపీ అసెంబ్లీ ఎన్నికల బాధ్యతలను తీసుకున్నారు. మహిళలకు 40 శాతం టికెట్ల డిమాండ్‌తో 'లడ్కీ హూ, లడ్ సక్తీ హూ' నినాదాన్ని తెరపైకి తెచ్చారు. ఆమె ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమే చవిచూసింది. ఆ అనుభవం తన జీవితంలో స్థితప్రజ్ఞత తీసుకొచ్చిందంటారు ప్రియాంక. అయితే 2022 హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రచారానికి సారథ్యం వహించి పార్టీని విజయ తీరాలకు చేర్చారు. కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లోనూ క్రియాశీల పాత్ర పోషించారు.

హిందీ సాహిత్యం.. బౌద్ధం...


ప్రియాంక 1972 జనవరి 12న జన్మించారు. డెహ్రాడూన్ వెల్హామ్ బాలికల పాఠశాలలో చదివారు. తర్వాత భద్రతా కారణాలతో రాహుల్‌తో పాటు ఢిల్లీలోని డే స్కూల్‌కు మారారు. ఇందిర హత్యానంతరం ఇద్దరూ ఇంట్లోనే చదువుకున్నారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం అనుబంధ కాలేజీ జీసస్ అండ్ మేరీ నుంచి ప్రియాంక సైకాలజీలో డిగ్రీ చేశారు. బౌద్ధ అధ్యయనంలో మాస్టర్స్ చేశారు. నానమ్మను అత్యంత శక్తివంతమైన మహిళగా చెబుతారు. బాల్యంలో నానమ్మతో రాహులే ఎక్కువగా గడపడం చూసి ఈరశ్య పడేదాన్నంటూ నవ్వేస్తారు. ప్రియాంక బాల్యం ఎక్కువగా బాలీవుడ్ దిగ్గజం అమితాబ్ బచ్చన్ తల్లి తేజీ బచ్చన్‌తో గడిచింది. అమితాబ్ తండ్రి హరివంశ్ రాయ్ బచ్చన్ కవిత్వం చదివి హిందీ సాహిత్యంపై మక్కువ పెంచుకున్నారు. ప్రేమ్‌చంద్ సాహిత్యాన్ని ఇష్టపడతారు. ఖాళీ దొరికితే పుస్తకాలు పట్టుకుంటారు. బౌద్ధ తత్వశాస్త్రాన్ని ఆచరిస్తారు. 1999లో రాజకీయాల్లోకి రావాల్సి వచ్చినప్పుడు పది రోజులపాటు మెడిటేషన్ చేసి నిర్ణయం తీసుకున్నారు. 1997లో వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాను పెళ్లాడారు. వారికిద్దరు పిల్లలు. ప్రియాంక రేడియో ఆపరేటర్ కూడా!

# ఇజ్రాయెల్‌పై ఇరాన్ మెరుపుదాడి

## 300కుపైగా క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడిన ఇరాన్

## దాదాపు అన్నింటిని మిత్రదేశాల సాయంతో కూల్చేశామన్న ఇజ్రాయెల్

## పశ్చిమాసియాలో ముసురుకున్న యుద్ధమేఘాలు



జెరూసలేం: అనుకున్నంతా అయింది. సిరియాలో తమ ఎంబసీపై ఇజ్రాయెల్ దాడికి ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై ఇరాన్ మెరుపుదాడికి దిగింది. ఆదివారం తెల్లవారుజామునే 300కుపైగా క్షిపణులు, డ్రోన్లు, బాలిస్టిక్ మిస్సైల్స్‌తో భీకరదాడికి తెగబడింది. ఇరాన్ తన భూభాగం నుంచి నేరుగా ఇజ్రాయెల్‌పై సైనిక చర్యకు దిగడం ఇటీవలి కాలంలో ఇదే తొలిసారి. మధ్యధరా సముద్రంలో సిద్ధంగా ఉన్న అమెరికా యుద్ధనౌకల నుంచి ప్రతిగా ప్రయోగించిన క్షిపణులు, ఇజ్రాయెల్ ప్రయోగించిన క్షిప ణులు ఈ ఇరాన్ మెరుపుదాడిని విజయవంతంగా ఎదుర్కొన్నాయి. ఫ్రాన్స్, బ్రిటన్, జోర్డాన్ దేశాలు ఈ విషయంలో ఇజ్రాయెల్‌కు సాయపడ్డాయి. లెబనాన్, జోర్డాన్ గగనతలాల మీదుగా దూసుకొచ్చిన వాటిల్లో దాదాపు 90 శాతం క్షిపణులు, డ్రోన్లు, బాలిస్టిక్ మిస్సైళ్లను గాల్లోనే తుత్తినియలు చేశామని ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే కొన్ని బాలిస్టిక్ క్షిపణులు మాత్రం ఇజ్రాయెల్ భూభాగాన్ని తాకాయి. దక్షిణ ఇజ్రాయెల్‌లోని ఇజ్రాయెల్ ఐడీఎఫ్ సైనిక స్థావరం దెబ్బతింది. బెడోయిన్ అరబ్ పట్టణంలో పదేళ్ల చిన్నారి తీవ్రంగా గాయపడిందని ఇజ్రాయెల్ సైన్యం అధికార ప్రతినిధి రియర్ అడ్మిరల్ డేనియల్ హగేరీ చెప్పారు. ఇరాన్ దాడితో ఇజ్రాయెల్‌లో చాలా ప్రాంతాల్లో హెచ్చరిక సైరన్లు వినిపించాయి. జనం భయంతో వణికిపో యారు.

అండగా ఉంటామన్న అమెరికా

ఇరాన్ దాడిపై అమెరికా అధ్యక్షుడు బైడెన్ మాట్లాడారు. " ఉక్కుకవచంలా ఇజ్రా యెల్‌కు రక్షణగా నిలుస్తాం. అన్నివిధాలుగా అండగా ఉంటాం' అని అన్నారు. దాడి నేపథ్యంలో జాతీయ భద్రతా మండలిని సమావేశపరిచి వివరాలు అడిగి తెల్సుకు న్నారు. అమెరికా స్పందనపై ఐక్యరాజ్య సమితిలోని ఇరాన్ మిషన్ ఘాటుగా స్పందించింది. " మా దాడికి ప్రతిదాడి చేసేందుకు ఇజ్రాయెల్ ప్రయత్నిస్తే పరిణామాలు దారు ణంగా ఉంటాయి. ఈ సమస్య పశ్చిమాసి యాకే పరిమితం. ఉగ్ర అమెరికా ఇందులో తలదూర్చొద్దు" అని హెచ్చరించింది. ఇంతటితో మా ఆపరేషన్ ముగిసిందని ఇరాన్ సైన్యం చీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరల్ మొహమ్మద్ హుస్సేన్ బఘేరీ ప్రకటించారు. "దాడిని మేం అడ్డుకున్నాం. మిత్రదేశాల సాయంతో విజయం సాధించాం' అని దాడి తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ 'ఎక్స్'లో పోస్ట్‌చేశారు.

ఖండించిన ప్రపంచదేశాలు

ఇరాన్ దాడిని ప్రపంచదేశాలు ఖండించాయి. " ఈ శత్రుత్వాలకు వెంటనే చరమగీతం పాడండి. లేదంటే ఈ ఉద్రిక్త పరిస్థితి పశ్చిమాసియాను పెను ప్రమాదంలోకి నెట్టేస్తుంది. పరస్పర సైనిక చర్యలకు దిగకండి' అని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ వేడుకున్నారు. భారత్, కెనడా, బ్రిటన్ సహా పలు దేశాలు ఇరాన్ సైనికచర్యను తప్పుబట్టాయి.

పౌరుల భద్రతపై భారత్ ఆందోళన

ఇజ్రాయెల్‌లో ఉంటున్న భారతీయపౌరుల భద్రతపై భారత విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తంచేసింది. అక్కడి ఎంబసీలు మన పౌరులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారంటూ మరో ముఖ్య అడ్వైజరీని విడుదలచేసింది. 'అనవసరంగా బయటికి వెళ్లకండి. మీ పేర్లను సమీప ఎంబసీల్లో రిజిస్టర్ చేసుకోండి. శాంతంగా ఉంటూ భద్రతా సూచనలు పాటించండి' అని సూచించింది. హోర్ముజ్ జలసంధి వద్ద ఇజ్రాయెల్ కుబేరుడికి చెందిన నౌకను ఇరాన్ బలగాలు హైజాక్‌చేసిన ఘటనలో అందులోని 17 మంది భారతీయ సిబ్బంది విడుదల కోసం చర్చలు జరుపుతున్నట్లు పేర్కొంది. ఇరాన్ గగనతల దాడి నేపథ్యంలో ఇజ్రాయెల్‌లోని టెల్‌అవీవ్ నగరానికి ఢిల్లీ నుంచి విమానసర్వీసులను నిలిపేస్తున్నట్లు ఎయిర్ ఇండియా ప్రకటించింది.

# ఇలాంటి దాడులు మనల్ని ఆపలేవు



ఎన్నికల్లో విజయం తమదేనని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మేమంతా సిద్ధం బస్సుయాత్ర ప్రారంభించే ముందు కేసపల్లి క్యాంపు కార్యాలయంలో సోమవారం తనను కలిసిన నేతలతో జగన్ మాట్లాడుతూ.. బస్సుయాత్ర అద్భుతంగా విజయవంతం కావడంతో అసూయతో ఉన్న ప్రతిపక్షాలు ఉన్మాద దాడులకు పాల్పడుతున్నాయన్నారు. ఇలాంటి దాడులు మనల్ని ఆపలేవని ఆయన వ్యాఖ్యానించారు. మనకు దేవుడి దయ, ప్రజల ఆశీర్వాదం ఉన్నాయని, ధైర్యంగా అడుగులు ముందుకు వేద్దామని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, ప్రజల ఆశీర్వాదం నుంచే దాడి నుంచి తప్పించుకున్నానన్నారు. మరోసారి అధికారంలోకి వస్తున్నామని, ఎలాంటి దాడులు మనల్ని ఆపలేవని సీఎం జగన్, పార్టీ నేతలకు ధైర్యం చెప్పారు. అయితే వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని, బస్సు యాత్రకు వస్తున్న విశేష ఆదరణచూసి తట్టుకోలేక ఈ దారుణానికి పాల్పడ్డారని సీఎం జగన్ దృష్టికి వైఎస్సార్‌సీపీ నేతలు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా తన యోగక్షేమాలు అడిగి తెలుసుకునేందుకు వచ్చిన నేతలందరినీ అందరినీ చిరునవ్వుతో పలకరించిన సీఎం జగన్.. ఆ తర్వాత యాత్రను ప్రారంభించారు.

## సార్వత్రిక ఎన్నికలే లక్ష్యం.. ప్రచార హోరుకు సమాయత్తం



రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల హడావుడి మొదలైంది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లు తమ కార్యాచరణ ప్రారంభించాయి.ు ఇప్పటికే దాదాపు అభ్యర్థులను ఖరారు చేశాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాల అమలును ప్రజలకు వివరిస్తూ ఓట్లు అర్జిస్తోంది. మరోవైపు రాష్ట్రంలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నాయకుల్లో మాత్రం జోరు కనిపించడం లేదు. దీంతో ఆ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున వలసల బాట పడుతున్నారు. కొన్ని చోట్ల ఎంపీ అభ్యర్థులుగా ప్రకటించిన వారు సైతం పార్టీని వీడటంతో కార్యకర్తల్లో అసహనం మొదలైంది. బీజేపీ నాయకులు మోడీ గ్యారంటీ నినాదంతో ప్రజల్లోకి వెళ్తున్నారు.

### కాంగ్రెస్ దూకుడు..

రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించింది. రాష్ట్రం నుంచి అత్యధిక ఎంపీ స్థానాలను సోనియా గాంధీకి బహుమతిగా ఇవ్వాలని నాయకులు నిర్ణయించారు. ఇతర పార్టీల్లోని అసంతృప్త నాయకులపై కన్నేశారు. ఇటీవల బీఆర్ఎస్ నుంచి ముఖ్య నాయకుడు కడియం శ్రీహరితో పాటు మరో ఇద్దరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న విషయం విదితమే. మరోవైపు పాలమూరు జిల్లాకు చెందిన మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర నాయకుడు జితేందర్ రెడ్డి సైతం హస్తం పార్టీలో చేరారు. అభ్యర్థుల ఎంపికలో సైతం హస్తం పార్టీ చాకచక్యంగా వ్యవహరించింది. ఇలాంటి పలు అంశాలు కాంగ్రెస్‌కు కలిసొచ్చే అవకాశం ఉంది. గతంలో కంటే కొన్ని సీట్లు పెరిగేందుకు ఇవి దోహదపడతాయి.

### బీఆర్ఎస్ పరిస్థితి..

రాష్ట్రంలో దాదాపు పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అధికారం కోల్పోయాక చతికల పడింది. ఆ పార్టీ అగ్రనాయకుడు సైతం కొన్ని రోజులు పలు కారణాలతో బయటకు రాని పరిస్థితి. మరోవైపు ప్రస్తుతం కేసీఆర్ కుమార్తె కవిత అరెస్టు కలకలం రేపింది. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టులో బీఆర్ఎస్ నాయకులు అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలున్నాయి. ఇప్పుడు కవిత అరెస్టుతో ఆ పార్టీ నాయకులు, ముఖ్యంగా కేసీఆర్ కుటుంబంపై జనాల్లో వ్యతిరేకత మొదలైంది. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికలు బీఆర్ఎస్‌కు కలిసి రాకపోవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. సొంత పార్టీ నాయకులు కూడా నమ్మకం కోల్పోయి క్రమంగా పార్టీని వీడుతున్నారు. బీఆర్ఎస్ గతంలో కంటే తక్కువ సీట్లు సాధిస్తుందని రాజకీయ వర్గాల అంచనా.

### బీజేపీ మేనిఫెస్టో ..

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్లమెంట్ ఎన్నికలపై ప్రత్యేక కసరత్తు చేస్తోంది. 'సకల జనుల సౌభాగ్య తెలంగాణ' పేరుతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ తొమ్మిదేళ్లలో తెలంగాణకు రూ.2.15 లక్షల కోట్లతోపాటు పసుపు బోర్డు, గిరిజన వర్సిటీని ప్రధాని మోదీ ఇప్పటికే ప్రకటించారని ఆయన తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కార్ అనే అంశాన్ని ప్రజల్లోకి బాగా చొప్పిస్తూ.. ఓట్లు అర్జిస్తున్నారు. మేనిఫెస్టోలోని పథకాలతో పాటు, 370 ఆర్టికల్ రద్దు, రామమందిరం వంటి పలు అంశాలు పార్టీకి కలిసొచ్చినా.. నాయకుల మధ్య సమన్వయం లోపించిందని పలువులు అభిప్రాయ పడుతున్నారు. గతంలో కంటే ఒకటి రెండు సీట్లు పెరిగే అవకాశం ఉండొచ్చు.

## అరవింద్ కేజ్రీవాల్‌కు దక్కని ఊరట..



మద్యం పాలసీ కేసులో మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తనను మార్చి 21న అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఏప్రిల్ 29న విచారిస్తామని సుప్రీంకోర్టు సోమవారం తెలిపింది. ఏప్రిల్ 9న ఈ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తోసిపుచ్చింది. ఢిల్లీ హైకోర్టు తన పిటిషన్‌ను కొట్టివేసిన మరుసటి రోజు ఏప్రిల్ 10న కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో తాను ఇతరులతో కలిసి కుట్ర పన్నారని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. ఈరోజు కేజ్రీవాల్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న కేజ్రీవాల్‌కు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ కూడా సోమవారంతో ముగియనుంది. సుప్రీం కోర్టులో ఢిల్లీ ముఖ్యమంత్రి తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ మాట్లాడుతూ.. కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం, రిమాండ్ చేయడం కేవలం సహ నిందితుల పరస్పర విరుద్ధమైన ప్రకటనల ఆధారంగానే జరిగిందన్నారు. ఈ సహ నిందితులు ఇప్పుడు ప్రభుత్వ సాక్షులుగా మారారని అన్నారు. ఇదిలా ఉండగా.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అందించిన వివరాల ప్రకారం, ఏప్రిల్ 9న కేజ్రీవాల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ, ఢిల్లీ హైకోర్టు ఆయన నేరాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఉపయోగించడంలో చురుకుగా పాల్గొన్నాడని పేర్కొంది. ఇప్పుడు రద్దు చేసిన మద్యం పాలసీని రూపొందించడంలో వ్యక్తిగత సామర్థ్యంతో పాటు కిక్‌బ్యాక్‌లు డిమాండ్ చేయడంలోనూ, ఆప్ జాతీయ కన్వీనర్‌గా ఈ కుంభకోణానికి సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొన్నారని కోర్టు పేర్కొంది. సోమవారం పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తీహార్ జైలులో కేజ్రీవాల్‌ను కలవనున్నారు.

# పసిడి పరుగు ఎందాక

సెంట్రల్ బ్యాంకుల భారీ కొనుగోళ్లు

ఆర్‌బీఐదీ ఇదే దారి

విదేశీ మారక నిల్వల్లో ప్రాధాన్యం

భౌగోళిక ఉద్రిక్తతలు, కరెన్సీ అస్థిరతలు

ఫెడ్ రేట్ల కోతపై సందేహాలు

మధ్య, దీర్ఘకాల పెట్టుబడులకు అనుకూలం




పసిడి అందకుండా పరుగెడుతోంది. జీవితకాల గరిష్ట ధరల్లో ట్రేడ్ అవుతూ, ఎప్పటికప్పుడు సరికొత్త రికార్డులను తిరగరాస్తోంది. ఈ ఏడాది ఆరంభం నుంచి చూస్తే ఇప్పటికే మూడు నెలల్లో సుమారు 20 శాతం బంగారం విలువ ప్రియంగా మారింది. కరోనా సంక్షోభం నుంచి చూస్తే 70 శాతం ఎగసింది. 10 గ్రాముల బంగారం ధర రూ.74,500 దాటింది. భారతీయులకు బంగారం అంటే సహజంగానే ఎంతో మక్కువ. పేద వారి నుంచి, ధనికుల వరకు ఎవరి స్థాయిలో వారు బంగారం కలిగి ఉంటారు. ధర ఇలా పెరిగిపోతుంటే, ఇక తాము కొనలేని స్థాయికి బంగారం చేరుకుంటుందా? అన్న గుబులు కొందరిలో మొదలైంది. ఈ తరుణంలో అసలు పసిడెందుకు ఇలా పరుగులు తీస్తోంది? ఇది ఎంత వరకు? దీనిపై మార్కెట్ అనలిస్టుల విశ్లేషణ చూద్దాం.

### ఆర్‌బీఐ దూకుడు

గత ఏడాది 2023 ఏప్రిల్ నుంచి 2024 ఫిబ్రవరి నాటికి ఆర్‌బీఐ 13 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసినట్టు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దీంతో ఆర్‌బీఐ నిర్వహణలోని బంగారం నిల్వలు 817 టన్నులకు చేరాయి. విదేశీ మారక నిల్వల్లో వైవిధ్యానికి వీలుగా, రిస్క్ తగ్గించుకునేందుకు బంగారం నిల్వలను ఆర్‌బీఐ పెంచుకుంటోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆర్‌బీఐ 6 టన్నుల బంగారం నిల్వలు పెంచుకుంది. అంతకుముందు జనవరిలో 8.7 టన్నులను కొనుగోలు చేసింది. 2022 జూలై తర్వాత ఒక నెలలో గరిష్ట కొనుగోళ్లు ఇవి. ప్రపంచ స్వర్ణ మండలి నివేదిక ప్రకారం సెంట్రల్ బ్యాంక్‌లు అన్నీ కలసి ఫిబ్రవరిలో 19 టన్నుల బంగారం కొనుగోలు చేశాయి. అత్యధికంగా చైనా 12 టన్నులు కొంది. జనవరిలో టర్కీ 11.8 టన్నులు, చైనా 10 టన్నులు, కజకిస్థాన్ 6.2 టన్నుల చొప్పున బంగారం కొన్నాయి. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిలో సెంట్రల్ బ్యాంక్‌లు 64 టన్నుల బంగారం కొన్నాయి. 2023 మొదటి 2 నెలలతో పోలిస్తే 43% తక్కువ కాగా, 2022 మొదటి 2 నెలలతో పోల్చితే 4 రెట్లు అధికం. ఇక ముందూ సెంట్రల్ బ్యాంక్‌ల నుంచి డిమాండ్ కొనసాగొచ్చన్నది అనలిస్టుల అంచనా. అదే సమయంలో మార్కెట్ అంచనా వేసినట్టు ఫెడ్ రేట్ల కోత జూన్ లేదా సమీప కాలంలో లేకపోతే, అది బంగారం ధరల ర్యాలీకి బ్రేక్ వేయవచ్చని టీడీ సెక్యూరిటీస్ కమోడిటీ స్ట్రాటజీస్ హెడ్ వార్ట్ మెలెక్ పేర్కొన్నారు. కాకపోతే మధ్య కాలం నుంచి దీర్ఘకాలానికి పసిడిలో రాబడికే అవకాశాలు ఉంటాయన్నది అనలిస్టుల అభిప్రాయం.



### మన దగ్గర కొంచెం ఎక్కువే

దేశీయ మార్కెట్ అనే కాదు, అంతర్జాతీయంగానూ బంగారం ధరలు పెరుగుతున్నాయి. ఔన్స్ బంగారం (31.10 గ్రాములకు సమానం) ధర 2,400 డాలర్లకు చేరింది. రూపాయల్లోకి మార్చి చూస్తే దేశీయ మార్కెట్లో తులం (10 గ్రాములు) బంగారం ధర రూ.64,370గానే ఉండాలి. కానీ, ఇంతకంటే అధికంగా మన మార్కెట్లో ట్రేడ్ అవుతోంది. బంగారం దిగుమతి చేసుకునే లోహం. కనుక డాలర్లలో చెల్లించాల్సి ఉంటుంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ దిగుమతి ధరలను నిర్ణయిస్తుందన్న విషయాన్ని మర్చిపోకూడదు. రూపాయి విలువ క్షీణిస్తున్న కొద్దీ, అంతర్జాతీయ మార్కెట్‌తో పోలిస్తే దేశీయ మార్కెట్లో బంగారం ధర మధ్య అంతరం పెరుగుతూ వెళుతుంది. దీనికి తోడు బంగారం దిగుమతులపై కేంద్ర సర్కారు కస్టమ్స్ సుంకాన్ని కూడా వసూలు చేస్తుంటుంది. బంగారం, వెండిపై ప్రస్తుతం ఈ సుంకం 15 శాతంగా ఉంది. ఇవన్నీ కలిసి దేశీయ మార్కెట్లో బంగారం ధర అధికంగా ఉండేలా చేస్తున్నాయి.

### ఎందుకంటే..

బంగారం, వెండి ధరలు ఆకాశమే హద్దుగా ర్యాలీ చేస్తుండడం వెనుక పలు కారణాలను మార్కెట్ నిపుణులు, అనలిస్టులు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా అమెరికా సహా అన్ని ప్రముఖ దేశాల్లోనూ వడ్డీ రేట్లు గరిష్ట స్థాయిల్లోనే చలిస్తున్నాయి. ఇక్కడి నుంచి తగ్గడమే కానీ, పెరగడానికి అవకాశాల్లేవు. సమీప కాలంలోనే వడ్డీ రేట్ల తగ్గింపు మొదలవుతుందన్న అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా యూఎస్ ఫెడ్ జూన్ నుంచే రేట్ల కోతను మొదలు పెడుతుందని అంచనాలు ఏర్పడ్డాయి. "పసిడి ధర మరో రికార్డు స్థాయికి చేరింది. డాలర్ ఇండెక్స్ బలంగానే ఉన్నప్పటికీ బంగారం ర్యాలీ కొనసాగుతోంది. యూఎస్ ఫెడ్ మానిటరీ పాలసీని సులభతరం చేస్తుందన్న అంచనాలు పెరిగాయి. మధ్య ప్రాచ్యంలో భౌగోళిక ఉద్రిక్తతలు మరింత క్షీణించడం కూడా కారణమే. బంగారం, వెండి ధరలు ఇటీవల ర్యాలీకి చైనా దూకుడైన కొనుగోళ్లు సైతం మద్దతునిస్తున్నాయి. సెంట్రల్ బ్యాంకులు స్థిరంగా బంగారాన్ని కొనుగోలు చేస్తూ వస్తున్నాయి. ఈ ఏడాది ప్రముఖ దేశాల్లో ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయనే దానిపై అనిశ్చితి కూడా ఒక కారణమే. ఈ పరిస్థితుల్లో బంగారం సురక్షిత సాధనంగా ఆకర్షిస్తోంది"అని ఎస్ఎస్ వెల్త్ స్ట్రీట్ వ్యవస్థాపకురాలు సుగంధ సచ్‌దేవ తెలిపారు. ఇజ్రాయెల్ తన దాడులను లెబనాన్‌లోని హిజ్బుల్లా స్థావరాలపైకి విస్తరించింది. ఇది కూడా బంగారం ధరల ఆజ్యానికి కారణమైనందన్నది కొందరు విశ్లేషకుల అంచనాగా ఉంది.



### ఎంత వరకు..

మొత్తం మీద బంగారం ధరల ధోరణి బుల్లిష్‌గా ఉన్నట్టు, మధ్యలో ధరలు తగ్గితే కొనుగోళ్లకు అవకాశంగా చూడొచ్చని సుగంధ సచ్‌దేవ పేర్కొన్నారు. స్థూల ఆర్థిక గణాంకాలు, భౌగోళిక రాజకీయ అంశాలు ఏ విధంగా మారుతున్నాయనే దానిపై దృష్టి సారించాలన్నారు. "బంగారం ధర సాంకేతికంగా రూ.69,600ను ఛేదించి అంతకుపైన ముగిసింది. ఇది పసిడి ర్యాలీకి మద్దతునిచ్చేది. ఇక్కడి నుంచి పసిడి ధర తగ్గితే మధ్య కాలం నుంచి దీర్ఘకాలం కోసం ఇన్వెస్ట్ చేయాలనుకునే వారు అవకాశంగా చూడొచ్చు"అని ప్రభుదాస్ లీలాదర్ టెక్నికల్ రీసెర్చ్ అనలిస్ట్ షిజు కూత్తుపలక్కల్ సూచించారు.

### సురక్షిత సాధనం

ఆర్థిక అనిశ్చితుల్లో, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల సమయంలో బంగారానికి డిమాండ్ సాధారణ రోజులతో పోలిస్తే అధికమవుతుంది. ఈక్విటీలు, డాలర్ తదితర సాధనాల నుంచి అంతర్జాతీయ ఇన్వెస్టర్లు బంగారంలోకి పెట్టుబడులు మళ్లిస్తుంటారు. చారిత్రకంగా చూస్తే ఇతర సాధనాల కంటే బంగారంలో అస్థిరతలు తక్కువ. అందుకే ఆ సమయంలో ఇన్వెస్టర్లు పసిడిని నమ్ముకుంటారు. వడ్డీ రేట్లు తగ్గినప్పుడల్లా బంగారం ర్యాలీ చేస్తుండడం సహజంగానే కనిపిస్తుంది. వడ్డీ రేట్లు తగ్గడం వల్ల అది ద్రవ్యోల్బణం పెరిగేందుకు దారితీస్తుంది. పైగా ముడి చమురు ధరలు మరోసారి పెరగడం మొదలైంది. ఇది కూడా ద్రవ్యోల్బణం పెరగడానికి దారితీస్తుంది. ద్రవ్యోల్బణం సమయలో పెట్టుబడుల విలువ కాపాడుకునేందుకు హెడ్జింగ్‌గా బంగారం మించిన సాధనం లేదు. చారిత్రకంగా చూస్తే ఎక్కువ సందర్భాల్లో ఈక్విటీలు ర్యాలీ చేసినప్పుడు బంగారం ధరలు తగ్గేవి. కానీ, ఈ విడత ఈక్విటీలతో పాటు బంగారం కూడా ర్యాలీ చేయడానికి ప్రధానంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలకు తోడు, డాలర్ విలువ స్థిరత్వం విషయంలో సెంట్రల్ బ్యాంకుల్లో నమ్మకం సడలడమే ఒక కారణంగా కనిపిస్తోంది. యూఎస్ ద్రవ్యలోటు 6.2 శాతానికి, రుణం జీడీపీలో 120 శాతానికి చేరడం కూడా బంగారం ధరల ఆజ్యానికి కారణాల్లో ఒకటి. అమెరికా జీడీపీలో రుణ వడ్డీ వ్యయాలు 2015–2020 కాలంలో సగటున 1.4 శాతంగా ఉంటే, ఇప్పుడు 2.4 శాతానికి చేరాయి. ఈ వడ్డీ వ్యయాలు తగ్గించుకునేందుకు, గడువు తీరిన రుణాలను తక్కువ రేటుపై రీఫైనాన్స్ చేసుకునేందుకు వీలుగా ఫెడ్ నుంచి రేట్ల కోత రూపంలో సాయాన్ని అమెరికా ప్రభుత్వం ఆశిస్తున్న విషయాన్ని విస్మరించరాదు.

### రేట్ల కోత

ఫిబ్రవరి మధ్య నుంచి ర్యాలీ ఫలితంగా బంగారం సాంకేతికంగా రూ.70,000 మార్క్ (10 గ్రాములు), ఔన్స్ 2,300 డాలర్లను దాటింది. రేట్ల కోతపై యూఎస్ ఫెడ్ మిశ్రమ సంకేతాలే ఇచ్చినప్పటికీ, అమెరికా ఆర్థిక వ్యవస్థలో ధరల ఒత్తిళ్లను తగ్గించేందుకు జూన్‌లోనే రేట్ల కోతను చేపట్టొచ్చన్న అంచనాలు మార్కెట్లో నెలకొన్నాయిఅని సుగంధ సచ్‌దేవ తెలిపారు. ముఖ్యంగా ఇటీవలే వెలువడిన అమెరికా నాన్ ఫార్మ్ పేరోల్ డేటా అంచనాలకు మించి ఉందని (తగ్గిన నిరుద్యోగం), ఇదే బంగారం, వెండి ధరల తాజా ట్రిగ్గర్‌కు దారితీసినట్టు హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ హెడ్ అనుజ్ గుప్తా వెల్లడించారు.

### అవసరమా-పెట్టుబడా

పెరిగే ధరలు చూసి పసిడి వెంట పరుగులు తీయడం కాకుండా, ఎందుకు కొనుగోలు చేయాలన్న ప్రశ్న వేసుకోవాలి. రాబడి కోసం అయితే అది పెట్టుబడి అవుతుంది. తమ మొత్తం పెట్టుబడుల్లో బంగారానికి చేసే కేటాయింపులు 5-10% మించకూడదన్నది నిపుణుల సూచన. పైగా పెట్టుబడులు భౌతిక బంగారంపై ఉండకూడదు. గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్)లో ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. లేదంటే సావరీన్ గోల్డ్ బాండ్స్ (ఎస్‌జీబీ)లో ఇన్వెస్ట్ చేసుకుంటే, పెరిగే విలువకు అదనంగా ఏటా 2.5 శాతం వడ్డీ లభిస్తుంది. ఈ రెండు సాధనాల్లోనూ క్రమానుగత పెట్టుబడులు చేసుకోవచ్చు. ఎస్‌జీబీలను ఆర్‌బీఐ ఏటా పలు విడతలుగా జారీ చేస్తుంటుంది. ఈటీఎఫ్‌లను రోజువారీ స్టాక్ మార్కెట్ నుంచి కొనుగోలు చేసుకోవచ్చు. ఆభరణాల కోసం అయితే తమకు కావాల్సినంత మేర బంగారాన్ని కొనుగోలు చేసుకోవచ్చు.

### వెండి సంగతి

చారిత్రకంగా బంగారంతోపాటే వెండి పయనం కూడా సాగుతుంది. కానీ, ఇటీవలి కాలంలో బంగారం స్థాయిలో వెండి ధరల పెరుగుదల లేదు. ఈ ఏడాది ఆరంభం నుంచి ఏప్రిల్ 8 నాటికి వెండి ధరలు 11 శాతం ర్యాలీ చేశాయి. పెట్టుబడుల కోణంలోనే కాకుండా, పారిశ్రామికంగానూ వెండి వినియోగం ఉంటుంది. ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ తదితర పునరుత్పాదక ఇంధన ఎక్విప్‌మెంట్, ఎలక్ట్రానిక్స్‌లో వెండి వినియోగిస్తుంటారు. చైనా మార్కెట్ కోలుకుంటుందన్న అంచనాలు వెండి ర్యాలీకి జోష్‌నిస్తున్నాయి. వెండి విషయంలో తాము బలమైన సానుకూలతతో ఉన్నట్టు మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థ ప్రకటించింది. కిలో వెండి తగ్గితే రూ.75,000 వరకూ కొనుగోలు చేసుకోవచ్చని, మధ్య కాలం నుంచి దీర్ఘకాలానికి రూ.92,000–1,00,000 వరకు పెరుగుతుందని అంచనా వేస్తున్నట్టు ఇటీవలే నోట్‌ను విడుదల చేసింది.

### కొనేది ఎవరు

సెంట్రల్ బ్యాంక్‌లతోపాటు, వడ్డీ రేట్ల కోతపై అంచనాలతో ఇనిస్టిట్యూషన్లు (ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్‌లు, పెన్షన్ ఫండ్స్, సావరీన్ వెల్త్ ఫండ్స్) బంగారంపై ఇన్వెస్ట్ చేస్తున్నాయి. వ్యక్తులు, ప్రైవేటు ఇన్వెస్టర్ల కొనుగోళ్లు కూడా డిమాండ్‌కు మద్దతుగా నిలుస్తున్నాయి. సెంట్రల్ బ్యాంక్‌లు అంతర్జాతీయంగా కరెన్సీని పెద్ద ఎత్తున ప్రింట్ చేస్తున్నాయి. ఇది వాటి కరెన్సీ విలువలకు ప్రతికూలం. పైగా భౌగోళిక ఉద్రిక్తతల ఫలితంగా నాన్ డాలర్ వాణిజ్య చెల్లింపుల వైపు కొన్ని దేశాలు మొగ్గు చూపుతున్నాయి. ఇది డాలర్‌కు ప్రతికూలం. ఈ పరిస్థితుల్లో విదేశీ మారకం నిల్వల్లో ఎక్కువ భాగం కరెన్సీ రూపంలోనే కలిగి ఉండడం అంత శ్రేయస్కరం కాదని ఆర్‌బీఐ సహా వర్ధమాన దేశాల సెంట్రల్ బ్యాంక్‌లు భావిస్తున్నాయి. కరెన్సీలతో పోలిస్తే బంగారమే స్థిరత్వాన్ని ప్రదర్శిస్తుండడం గమనించాలి. మన దేశంలో ఇప్పటికీ అధిక శాతం మంది బంగారాన్ని విలువైన, పొదుపు సాధనంగా చూస్తున్నారు. బంగారం విలువ ఎప్పటికీ పెరిగేదే కానీ, తరిగేది కాదని, కష్టాల్లో ఆదుకుంటుందని ఎక్కువ మంది నమ్ముతుంటారు. ఫలితంగా దేశీయంగా బంగారానికి బలమైన డిమాండ్ కొనసాగుతూనే ఉంది.

# పులుగడిగిన ముత్యాలు ఎవరు

మర్రిమాను విశాలమైన ప్రాంతమంతటా ఊడలు దించుకున్నట్టు అవినీతి దేశమంతటా వ్యాపించి ఉంది. అది లేని చోటు లేదంటే అతిశయోక్తి కాదు. మనమంతా అవినీతి పంకజాలమే అంటే చాలా మందికి కోపం రావొచ్చేమో కానీ, అది వాస్తవం. మన ఆర్థికవ్యవస్థ మూలాలే అవినీతిలో కూరుకుపోయి ఉన్నాయి. ఆశ్రితపెట్టుబడి దేశం నరనరానా ప్రవహిస్తున్న చోట కేంద్రప్రభుత్వ ఆర్థికనిర్ణయాలే ఎలెక్టోరల్ బాండ్ల మీద ఆధారపడి వెలువడుతున్నప్పుడు మనమంతా దొర్లుతున్నది అవినీతి పంకిలంలోనే. ఆ పంకిలాన్ని ఎదుటివారి మీద చల్లడంలో ఎవరి శక్తిసామర్థ్యాలు ఎక్కువైతే వారిదే పైచేయి అవుతుంది. 2014 సార్వత్రిక ఎన్నికలకు ముందు కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వ అవినీతిని భూతద్దంలో చూపి ఢిల్లీ రామ్‌లీలా మైదాన్ వేదికగా ఆర్ఎస్ఎస్ ప్రాయోజిత అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని బీజేపీ బాగా రక్తి కట్టించింది. అది ఆ ఎన్నికల్లో యూపీఏ ఓటమికి, దాని సారథి కాంగ్రెస్ పార్టీ ఘోరపరాజయానికి కారణమయింది. అలా పాలనాపగ్గాలు చేపట్టిన బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే అవినీతిఅస్త్రాన్ని మరింత సునిశితంగా, జుగుప్సాకరంగా ప్రతిపక్షాల మీద సంధిస్తూ ఉండడం విశేషం. పాలకపక్షంగా బీజేపీ స్వతంత్ర దర్యాప్తుసంస్థలను సైతం తన చెప్పుచేతల్లో పెట్టుకుని ప్రతిపక్షానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. అవినీతి వ్యతిరేక ఉద్యమం నుంచి పుట్టిన 'ఆప్' అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అదే అవినీతి ఆయుధంతో మద్యం కేసులో అరెస్ట్ చేయించి చిరునవ్వు నవ్వుకుంటోంది. హేమంత సోరెన్‌తో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయించి జైల్లో తోసింది. ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేంద్ర భగేల్ ముఖ్యమంత్రిగా ఉండగానే ఆ రాష్ట్ర ఎన్నికల నడిమధ్యలో ఆయన మీద అవినీతి కేసు బిగించింది. ఎప్పుడూ ఎదుటివారినే దొంగలుగా చూపించి తాను పులుగడిగిన ముత్యాన్ని అని చెప్పుకుంటున్న బీజేపీ మనల్నీ అదే నమ్మమంటోంది. జాతీయమీడియా అండతో నీతికి నిలువెత్తు కటౌట్‌గా పోజు కొడుతోంది. ఇటీవల ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో మహాసభ నిర్వహించిన ప్రతిపక్ష కూటమి 'ఇండియా', అరవింద్ కేజ్రీవాల్, హేమంత్ సోరెన్‌ల అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని సునిశిత దాడి చేసింది. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో జరిగిన ఎన్నికల సభలో ప్రధాని మోదీ దీనిపై స్పందిస్తూ అవినీతిపై పోరాటం కొనసాగితీరుతుందని స్పష్టంచేశారు. 'మోదీని ఎవరూ ఆపలేరు, ప్రతి ఒక్క అవినీతిపరుని మీద చర్య తీసుకుంటాం. నన్ను భయపెట్టడం కోసం అవినీతిపరులంతా ఒక్కచోట చేరారు. అది ఇంతకు ముందుకంటే బలమైన సంకల్పంతో అవినీతిపై రాజీలేని పోరుకు నన్ను సమాయత్తం చేసింద'ని హెచ్చరించారు. అంటే, అవినీతిపరులంతా ప్రతిపక్షంలోనే ఉన్నారని ఆయన దేశప్రజలను నమ్మింపజూస్తున్నారు. ధగధగలాడే నీతికిరీటంతో మెరిసిపోతున్న తనను మూడోసారి ప్రధానిని చేయడం మినహా వేరే దారి లేదని వారికి స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అవినీతిని భూతద్దంలో చూపించి ప్రయోజనం పొందదలచినట్టు మోదీ ప్రసంగాలు స్పష్టపరుస్తున్నయి. తన పదేళ్ల పాలనలో పేరుకుపోయిన మురికి ఎంత ఉతికినా వదలదనే విషయాన్ని కప్పిపెట్టి అందరి ముందు యూపీఏని దోషిగా నిలబెట్టడం ద్వారా ఆయన పబ్బం గడుపుకోవాలనుకుంటున్నారు. ఈ సందర్భంలో మోదీని జాతి అడగవలసిన ప్రశ్నలు చాలానే ఉన్నాయి. వాస్తవానికి ఎటువంటి రంగుకళ్లద్దాలు లేని నిష్పాక్షిక పరిశీలకులు వాటిని తరచూ ఆయన పైకి సంధిస్తున్నారు కూడా. విస్తృతప్రాచుర్యం గల జాతీయమీడియా సంస్థలు వాటికి ప్రాధాన్యం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడంతో అవి ప్రజల దృష్టిలో పడడంలేదు. గత పదేళ్లలో ఒక్క ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగమే లక్షకోట్ల రూపాయల అవినీతి సొమ్మును స్వాధీనం చేసుకుందని, తన అవినీతి నిర్మూలన యజ్ఞం ఎట్టిపరిస్థితులలోనూ ఆగబోదని మోదీ ప్రకటించారు. ఐతే గత పదేళ్ల కాలంలోకి మనం ఒకసారి చూపు సారిస్తే వ్యక్తిగతంగా మోదీపైనే దట్టంగా అల్లుకున్న అవినీతిమేఘాలు చెక్కు చెదరకుండా కనిపిస్తాయి. తనకు అత్యంత సన్నిహితుడైన గౌతమ్ అదానీని వెంటబెట్టుకుని విదేశయాత్రలు కూడా చేసిన ప్రధాని మోదీ, హిండెన్‌బర్గ్ పరిశోధనలు అతడి స్టాక్‌మార్కెట్ మోసాలచిట్టా విప్పిన తర్వాత పార్లమెంటుకు ముఖం చూపించలేకపోయారన్న చేదువాస్తవం అందరికీ తెలిసిందే. మాజీప్రధాని మన్మోహన్‌సింగ్‌ను 'మౌన్ మోహన్ సింగ్' అని ఎద్దేవా చేసిన ఆయన ఈ విషయంలో మౌనవ్రతం పాటించడం ప్రపంచానికి వినోదమయింది. యుద్ధవిమానాల తయారీరంగంలో బొత్తిగా అనుభవం లేని అనిల్ అంబానీకి అనుకూలంగా మోదీ ఫ్రెంచ్ రాఫెల్ యుద్ధవిమానాల ఒప్పందాన్ని స్వయంగా కుదిర్చిపెట్టడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బీజేపీ పాలితరాష్ట్రాల్లో వ్యాపం (మధ్యప్రదేశ్) వంటి భారీ అవినీతి కుంభకోణాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనే లేదు. పాలకపక్షంగా కీలకమైన నిర్ణయాలు తీసుకునే విశేషాధికారాలను చూపించి కార్పొరేట్ సంస్థల నుంచి క్విడ్ ప్రో కో రూపంలో విశేష ధనరాసులను మూటకట్టుకోడానికి దుర్భేద్యమైన రీతిలో రూపొందించిన ఎలెక్టోరల్ బాండ్ల పథకం ముసుగును సుప్రీంకోర్టు స్వహస్తాలతో తొలగించింది. ఈ బాండ్ల ద్వారా పార్టీలకు చేరిన మొత్తం సొమ్ములో దాదాపు సగం ఒక్క బీజేపీకే అందిందన్న కఠోరవాస్తవం దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. అందరూ అనుకుంటున్నట్టు బాండ్ల ద్వారా తమ పార్టీకి అందినది విశేషమొత్తమేమీ కాదని, మొత్తం రూ.20000 కోట్లలో తమకు ముట్టినది రూ.6000 కోట్లేనని, మిగతా రూ.14000 కోట్లు ఇతర పార్టీల ఖాతాల్లోకే వెళ్లాయని అమిత్ షా బుకాయించారు. అయితే వాస్తవం దీనికి విరుద్ధంగా ఉంది. మొత్తం బాండ్ల విలువ రూ 16,518 కోట్లు కాగా అందులో బీజేపీ ఖాతాకు వెళ్ళింది రూ 8251.8 కోట్లని తేలింది. ఇలా ఎక్కడికక్కడ తన నిజస్వరూపాన్ని కప్పిపుచ్చుకోడానికి అబద్ధాలదడి కట్టుకోవడం కంటే జుగుప్సాకరం ఇంకేముంటుంది బీజేపీకి వెలుపల ఉన్నవాళ్లంతా అవినీతిపరులు, ఈడీ సంకెళ్లకు అర్హమైనవారు. ఆ పార్టీలో చేరిపోతే మాత్రం వారే నీతిమంతులు. ఈడీ కాదు కదా, ఈగ కూడా వారి మీద వాలదనే అభిప్రాయం దేశప్రజల్లో బలపడిపోయింది. దేశమంతటా అనేకమంది తీవ్ర అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకులు కేసుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీలో చేరి నిష్పూచీగా బతుకుతున్నారు. ఇప్పటికే ప్రతిపక్ష 'ఇండియా' కూటమి, కాంగ్రెస్‌నేతలు ఈడీ, సీబీఐలను బీజేపీ జవాన్లని పిలుస్తున్నారు. ఎంతటి అవినీతి నేతలనైనా పాలకపక్షంలో చేరగానే నీతిమంతులుగా మార్చివేసే వాషింగ్‌మెషీన్ అంటూ ఆ పార్టీని ఎద్దేవా చేస్తున్నారు. ఇలా తీవ్ర ఆర్థిక నేరాభియోగాలుండి బీజేపీ లేదా దాని మిత్రపక్షాల్లో చేరిన వెంటనే పరమపావనులైపోయినవారి ఉదంతాలు ప్రతిరాష్ట్రంలోనూ ఉన్నాయి. మహారాష్ట్రలోని యవత్మల్‌వాషిమ్ నియోజకవర్గ ఎంపీ భావన గవాలి (శివసేన) అయిదుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. సీనియర్ శివసేన నాయకుడు, మాజీ ఎంపీ పుందికేరావు గవాలి కుమార్తె ఈమె. మహిళా ఉత్కర్ష ప్రతిష్టాన్ చైర్‌పర్సన్‌గా ఆమె రూ.7 కోట్ల దుర్వినియోగానికి పాల్పడినట్టు 2020లో ఈడీ ఆరోపించింది. ఆమెకు సన్నిహితుడైన సయీద్‌ఖాన్‌ను అరెస్టు చేసింది. గవాలిని పిలిచి ఈడీ అనేకసార్లు విచారణ జరిపింది. ఈ కేసులో ఛార్జిషీట్ కూడా దాఖలయింది. 2022 జూలైలో భావన గవాలి ఏక్‌నాథ్ షిండే శివసేనలో చేరారు. వెంటనే ఆమెను లోక్‌సభలో ఆ పార్టీ చీఫ్‌విప్‌గా చేశారు. అంతే, ఈడీ కేసు హుష్ కాకి అయింది. ఆమెపై ఒక్క అనుబంధ ఛార్జిషీట్ దాఖలు కాలేదు. ఈడీ మళ్ళీ ఆమెను విచారణకు పిలవనే లేదు. ఇలాగే అజిత్‌పవార్ మీద మహారాష్ట్ర అవినీతి నిరోధకశాఖ కోర్టు పర్యవేక్షణలో మొదలుపెట్టిన విచారణ ఇప్పుడు ఏమైందో ఐపు లేదు. 2019లో ఇలా పుట్టి అలా గిట్టిపోయిన దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వంలో అజిత్ ఉపముఖ్యమంత్రిగా చేరినప్పుడు ఏసీబీ ఆయనకు అన్ని అభియోగాల నుంచి విముక్తి కలిగిస్తూ బొంబాయి హైకోర్టులో క్లీన్‌చిట్ దాఖలు చేసింది. ప్రతిపక్షంలో ఉంటే కేసులు, బీజేపీలో లేదా దానితో మిలాఖత్ అయిన మిత్రపక్షాల్లో చేరితే అనాయాసంగా క్లీన్‌చిట్‌లు లభించేస్తున్నాయి. ప్రధాని మోదీ తన విశాలమైన ఛాతీ మీద చేయివేసి అవినీతి అంతు చూస్తానని చేసే ప్రకటనలు, ప్రతిజ్ఞల అసలు బండారం ఇదన్నమాట. కాంగ్రెస్‌ను వీడి అజిత్‌పవార్ నాయకత్వంలోని ఎన్‌సీపీలో చేరిన బాంద్రా ఎమ్మెల్యే బాబా సిద్దికి, అజిత్‌పవార్ వర్గంలో చేరిన ఓబీసీ నేత చగన్ భుజ్‌బల్, మరికొంతమంది మహారాష్ట్ర నాయకులు, బీజేపీకి అనుకూలంగా రాజకీయ విధేయతలు మార్చుకుని అవినీతి ఊబిలోంచి బయటపడి నీతియోగ్యతాపత్రాలతో మెరిసిపోతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో 'నారదవల' (ఒక కంపెనీకి మేలు చేయిస్తే నగదు లంచం ఇచ్చే విధంగా అంగీకారం కుదిర్చిన ఒక వార్తా సంస్థ స్టింగ్ అపరేషన్)కు చిక్కిన ఒకప్పటి తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు సువేందు అధికారి 2020లో బీజేపీలో చేరి కడిగిన ముత్యమైపోయారు, ప్రతిపక్షానికి నాయకుడిగా కొత్త అవతారమెత్తారు. మోదీ ఆశ్రితులై అవినీతిగతాన్ని వదిలించుకుని నీతినిష్ఠాగరిష్ఠులైపోయిన మాజీ విపక్షనేతలు ఎందరెందరో. తప్పు జరిగితే తక్షణమే శిక్ష విధించాలి. అందులో మరో మాటకు అవకాశమే లేదు. 2022 జూలై, ఆగస్టులో నమోదైన మద్యం విధానం కేసును ఇంతకాలం నాన్చి నాన్చి ఇప్పుడు అత్యంత కీలకమైన లోక్‌సభ ఎన్నికల ముందు రాజకీయ దురాశ, పేరాశతోనే కేజ్రీవాల్‌ను అరెస్టు చేయించారన్నది బహిరంగ రహస్యం. 2014 తర్వాత కేంద్ర దర్యాప్తుసంస్థలు కేసులు పెట్టి వేధించిన వివిధ పార్టీలకు చెందిన 25 మంది ప్రముఖ నాయకులు బీజేపీలో చేరి ఊరట పొందారని ఆంగ్ల దినపత్రిక ఇండియన్ ఎక్స్‌ప్రెస్ జరిపిన స్వతంత్ర దర్యాప్తులో తేలింది. కాంగ్రెస్ పాలనలోనూ ఇటువంటివి ఉన్నప్పటికీ ఇంత దారుణంగా ఈడీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తుసంస్థలను దుర్వినియోగపరచడం ఇంతకు ముందెన్నడూ జరగలేదని ఆ పత్రిక దర్యాప్తు నిగ్గుతేల్చింది. అపరిమిత అధికారం వ్యవస్థలు, సంస్థల నిష్పాక్షికతను బలి తీసుకోవడం దేశానికి అత్యంత హానికరం. తన నిండా పూడ్చలేని కంతలు ఉంచుకుని ఎదుటివారిని వేలెత్తిచూపడం పిల్లి కళ్ళు మూసుకుని దొంగతనంగా పాలు తాగుతూ లోకం తనను గమనించడం లేదని అనుకోడం వంటిదే.

# భారత్ త్వరలోనే అగ్రరాజ్యంగా అవతరిస్తుందా



భారత్ మరికొన్నేళ్లలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అధికార పార్టీ నేతలతో పాటు పలువురు ఆర్థిక నిపుణులూ చెబుతున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఏప్రిల్ 19 నుంచి లోక్‌సభ ఎన్నికలు ప్రారంభం కానున్నాయి. ఆరు వారాల పాటు జరిగే ఈ ఎన్నికల్లో 96.9 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అణ్వాయుధాలను కలిగి ఉండి, చంద్రునిపై అంతరిక్ష నౌక (స్పేస్ క్రాఫ్ట్) దింపిన దేశంగా భారతదేశం ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. భారత్ ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఉంది. అంతేకాదు, యూకే ఆర్థిక వ్యవస్థను అధిగమించి ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఇక ప్రపంచంలో తదుపరి అగ్రరాజ్యంగా భారత్ అవతరిస్తుందని పలువురు అంచనా వేస్తున్నారు. భారత జనాభా ఈ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడానికి ఎలా ఉపయోగపడనుంది? ఇపుడున్న సవాళ్లేంటి?

### ప్రధాని నరేంద్ర మోదీ
### ఆర్థిక రంగంలో ప్రగతి

గత ఆగస్టులో దక్షిణాఫ్రికా పర్యటనలో భారత ప్రధాని నరేంద్ర మోదీ ' భారత్ ప్రపంచానికి వృద్ధి ఇంజన్‌గా నిలుస్తుంది' అని వ్యాఖ్యానించారు. అయితే, గత మూడు నెలల్లో 8.4 శాతం పెరిగిన ఆర్థిక వ్యవస్థతో ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా 2023 చివరలో భారత్ నిలిచింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను జీడీపీ ద్వారా లెక్కిస్తారు, ఇది ఒక దేశంలోని కంపెనీలు, ప్రభుత్వాలు, వ్యక్తుల ఆర్థిక కార్యకలాపాలను పరిగణనలోకి తీసుకుంటుంది. భారత్ 2027 నాటికి జర్మనీ, జపాన్‌లను అధిగమించి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అమెరికా ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ మోర్గాన్ స్టాన్లీతో సహా అనేక ఆర్థిక సంస్థలు అంచనా వేశాయి. 1947లో స్వాతంత్ర్యం పొందినప్పుడు భారత్ ప్రపంచంలోని అత్యంత పేద దేశాలలో ఒకటి. దశాబ్దాల బ్రిటీష్ పాలనలో మౌలిక సదుపాయాల కొరత, వ్యవసాయం పెరుగుతున్న జనాభా ఆర్థిక వృద్ధిని పరుగులు పెట్టించలేకపోయాయి. ఆ సమయంలో భారతదేశంలో తలసరి ఆయుర్దాయం 35 సంవత్సరాలు. కానీ నేడు రెండింతలు పెరిగి 67 ఏళ్లకు చేరుకుందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. అదే సమయంలో ప్రపంచ సగటు 71 సంవత్సరాలుగా ఉంది. ప్రపంచ బ్యాంకు ప్రకారం భారత్ ప్రపంచంలో 10వ అతిపెద్ద ఎగుమతి దేశం. ఇందులో ప్రధానంగా శుద్ధి చేసిన నూనె, వజ్రాలు, ప్యాక్ చేసిన మందులు ఉంటాయి. సేవల రంగం, టెలికాం, సాఫ్ట్‌వేర్ రంగాల అభివృద్ధి భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో తోడ్పడ్డాయి. అయితే, అదే వేగంతో కొత్త ఉద్యోగాల సృష్టి జరగలేదని ఆర్థికవేత్తల అభిప్రాయం. వచ్చే దశాబ్దంలో భారత జనాభా పెరుగుతున్నందున, 7 కోట్ల ఉద్యోగాల సృష్టి జరగాలనేది హెచ్‌ఎస్‌బీసీ అంచనా వేసింది.

### జనాభా పెరిగినా..

భారత జనాభా సగటు వయస్సు అనేక అభివృద్ధి చెందిన దేశాల కంటే తక్కువగా ఉంది. ఐక్యరాజ్యసమితి ప్రకారం, 2022లో చైనా సగటు వయస్సు 38.4, జపాన్ 48.6తో పోలిస్తే భారతదేశ జనాభా సగటు వయస్సు 28.7 ఉంటుంది. ప్రస్తుతం భారత జనాభా దాదాపు 140 కోట్లు. 2030 నాటికి భారతదేశంలో పని చేసే వయసులో ఉండే వారి సంఖ్య 100 కోట్లు దాటుతుందని భారత ఆర్థికవేత్తలు బషర్ చక్రవర్తి, గౌరవ్ దాల్మియాలు అంచనా వేస్తున్నారు. జపాన్, చైనాతో సహా ఇతర ఆసియా దేశాలు సాధించిన ఆర్థిక పురోగతి అనేవి ఈ "పని చేసే వయసులో ఉండే జనాభా"పై ఆధారపడి ఉందని హార్వర్డ్ బిజినెస్ రివ్యూతో వారు చెప్పారు. అయితే వారంతా ఏళ్లపాటు పనిచేయలేరు. ఐక్యరాజ్యసమితి ప్రకారం దాదాపు 1.8 కోట్ల మంది భారత పౌరులు విదేశాలలో నివసిస్తున్నారు. ఏటా




దాదాపు 25 లక్షల మంది విదేశాలకు వెళుతున్నారు. ఇందులో ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఉన్నారు. విదేశీ వ్యవహారాల శాఖ గణాంకాల ప్రకారం, విదేశాలకు వెళ్లిన భారతీయులు ఎక్కువగా అక్కడ ఉండేందుకే మొగ్గు చూపుతున్నారు. అక్కడి పౌరసత్వం పొంది, భారత్‌లో రద్దు చేసుకుంటున్నారు. ఎందుకంటే భారతదేశంలో ద్వంద్వ పౌరసత్వం అనుమతించరు. 2022 నాటికి 2,25,000 మందికి పైగా భారతీయుల పౌరసత్వం రద్దు చేశారు. గత దశాబ్ద కాలంలో ఇదే అత్యధిక సంఖ్య. స్థానికంగా ఉపాధి పొందడం చాలా మందికి సవాలు. ఆయా ప్రభుత్వాల గణాంకాల ప్రకారం భారతదేశ నిరుద్యోగిత రేటు 8 శాతం. అమెరికాలో ఇది 3.8 శాతం. భారతదేశంలోని నిరుద్యోగుల్లో 83 శాతం మంది 15-29 సంవత్సరాల మధ్య వయస్సులోని వారని, అందులో ఎక్కువగా సెకండరీ ఎడ్యుకేషన్ చదివినవారే ఉన్నారని ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ మార్చిలో తెలిపింది. "నేను భారతదేశం అంతటా పర్యటిస్తూ యువతతో మాట్లాడుతుంటాను. వారికి భారత్ ఏం సాధిస్తుందో కూడా పూర్తిగా తెలియదు, నిరాశలోనే ఉన్నారు" అని జర్నలిస్ట్, రచయిత సిద్ధార్థ దేబ్ అన్నారు. "ఆర్థిక వృద్ధి దేశంలో హైవేలు, విమానాశ్రయాల వంటి కొత్త మౌలిక సదుపాయాలను తీసుకువచ్చింది, లక్షాధికారుల సంఖ్య పెరిగింది. కానీ దేశంలోని ప్రజలు కష్టపడుతూనే ఉన్నారు" అని సిద్ధార్థ చెప్పారు.

### జాబ్ చేసే మహిళలు ఎందుకు తగ్గుతున్నారు?



ప్రభుత్వ గణాంకాల ప్రకారం భారత్‌లో పనిచేస్తున్న మహిళలు 33 శాతం. ప్రపంచ సగటు 49 శాతంతో పోలిస్తే భారతదేశంలో తక్కువగా ఉంది. ప్రపంచ బ్యాంకు లెక్కల ప్రకారం అమెరికాలో పనిచేస్తున్న మహిళలు 56.5 శాతం, చైనాలో 60.5 శాతంగా ఉంది. భారత మహిళలు గతం కంటే ఎక్కువ మంది చదువులో ముందున్నప్పటికీ, వివాహం తర్వాత వారు చాలావరకు ఇంటికే పరిమితమవుతున్నారు. చాలామంది వర్కింగ్ వుమెన్ స్వయం ఉపాధిలోనే ఉన్నారని బెంగళూరులోని అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్శిటీకి చెందిన ఆర్థికవేత్త



ప్రొఫెసర్ అశ్విని దేశ్‌పాండే అన్నారు. "ఎంప్లాయిమెంట్ కాంట్రాక్టులు, సెక్యూరిటీ బెనిఫిట్స్‌తో రెగ్యులర్ పెయిడ్ ఉద్యోగాలలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం తక్షణ అవసరం" అని అశ్విని అభిప్రాయపడ్డారు.

### అలా అనుకోవడం మూర?త్వమే

ప్రపంచంలోని అత్యంత అసమాన దేశాల్లో భారతదేశం ఒకటి. ఫోర్బ్స్ ప్రకారం, భారత జనాభాలో దాదాపు సగం మంది ప్రపంచ బ్యాంకు మధ్యస్థ దారిద్ర్య రేఖకు దిగువన నివసిస్తున్నారు. అయితే భారత బిలియనీర్ల సంఖ్య 1991లో ఒకటి ఉండగా, 2022 నాటికి 162కి పెరిగింది. భారతదేశంలో అసమానతలు ఉన్నాయని యుఎస్‌లోని ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయంలో ఇంటర్నేషనల్ ఎకనామిక్ పాలసీ ప్రొఫెసర్, డాక్టర్ అశోక మోతీ అంటున్నారు. "భారీ నిర్మాణాత్మక మార్పులు లేకుండా భారత్ సూపర్ పవర్ అవుతుందనడం మూర?త్వం" అని అశోక అన్నారు. ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయడంతో సహా ఈ అసమానతను పరిష్కరించే సామాజిక సంస్కరణలు అవసరమని ఆయన సూచించారు. అయితే, "కోట్లాది మందికి పని దొరకడం కష్టం. విద్య, ఆరోగ్యం చాలా తక్కువగా అందుబాటులో ఉన్నాయి" అని అశోక మోతీ ఆరోపించారు.

### మత ఘర్షణలు

భారత్‌లో రాజకీయ విభేదాలు కొత్తేమీ కాదు. 1800ల నుంచి భారతదేశం లౌకిక దేశంగా ఉండాలా లేక హిందూ దేశంగా ఉండాలా అనే చర్చ



జరుగుతోంది. భారతదేశంలో దాదాపు 80 శాతం మంది హిందువులున్నారు. 2014 సాధారణ ఎన్నికల్లో బీజేపీ విజయం తర్వాత ఈ చర్చ ఎక్కువైంది. ముస్లింలపై విద్వేషపూరిత నేరాలు పెరుగుతున్నాయి. ఇక భారత్‌లో సీఏఏ అమలుపై ఐక్యరాజ్యసమితి, అమెరికాలు సైతం తమ ఆందోళనలను వినిపించాయి. 2014 ఎన్నికల తర్వాత భారతదేశం ఎలా ఉందనే దానిపై నవల రచయిత్రి దేవికా రేజ క్వార్టర్‌లైఫ్ అనే వివాదాస్పద నవల రాశారు. దేశం మత సంఘర్షణను ఎదుర్కొంటోందని ఆమె అభిప్రాయపడ్డారు. "2014 ఎన్నికలు ప్రజలను స్నేహితులు, కుటుంబ సభ్యుల స్థాయి నుంచి వేర్వేరు దిశల్లోకి లాక్కెళ్లాయి." అని దేవికా ఆరోపించారు. భారత ఎకనామీలో వృద్ధి లేదని చెప్పలేమని, కానీ, అదే సమయంలో పౌర హక్కులపై రాజీ పడ్డారని ఆమె అభిప్రాయపడ్డారు. రష్యా-యుక్రెయిన్ యుద్ధంలో భారత్ తటస్థ వైఖరి అనుసరించింది.

### "పాశ్చాత్య దేశాల కీలుబొమ్మ కాదు"

ఆసియాలో చైనా ఆధిపత్యానికి భారత్ ధీటైన శక్తిగా మారుతుందని పశ్చిమ దేశాలు ఆశించాయి. అణ్వాయుధాలతో పాటు, 14.5 లక్షల మంది క్రియాశీల సిబ్బందితో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద సైన్యం ఉంది. కానీ భారత్ పశ్చిమ దేశాల కోరికను అనుసరించడానికి ఇష్టపడటం లేదు. రష్యా-యుక్రెయిన్ యుద్ధంలో ఇండియా తటస్థ వైఖరి అనుసరించింది. మాస్కోపై పాశ్చాత్య దేశాల ఆంక్షలను ధిక్కరిస్తూ రష్యా చమురును రాయితీ ధరకు కొనుగోలు చేసింది, దీంతో గత రెండేళ్లుగా విమర్శలు ఎదుర్కొంది. సంప్రదింపులకు చైనా కంటే భారత్ సులువని పశ్చిమ దేశాలు ఆశించవచ్చని లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్‌లో అంతర్జాతీయ సంబంధాల నిపుణురాలు సానియా కులకర్ణి అన్నారు. కానీ తనకు సొంత లక్ష్యాలూ ఉన్నాయని భారత్ గుర్తుచేస్తుంటుందని తెలిపారు. "భారత్ పాశ్చాత్య దేశాలకు రాయబారిగా వ్యవహరిస్తుందని ఆశించడం తప్పు" అని సానియా కులకర్ణి అన్నారు. భారతదేశం తనను తాను పాశ్చాత్యేతర వ్యక్తిగా చెప్పుకోవడానికి ఇష్టపడుతుంది, వెస్టర్న్ ప్రాధాన్యాలు, విధానాలకు భిన్నంగా ఉంటుందని చెప్పారు.

# ఎన్‌డిఏ హ్యా'ట్రిక్' ఎంత నిజం




మరో వారం రోజుల్లోనే భారత దేశంలో ఎన్నికల ఓటింగు తొలి దశ మొదలవుతుంది. నెల రోజుల్లో అంటే మే 13వ తేదీన తెలుగు రాష్ట్రాల్లో పోలింగు జరుగుతుంది. అదే విధంగా ఎన్నికల తేదీ దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయ కథనాల సమర్పణలో చాలా మార్పు గమనించవచ్చు. పోల్ నేరేటివ్స్ అనబడే ఈ ఎన్నికల కథనాలు రెండు మాసాల కిందటికీ ఇప్పటికీ ఎలా మారిపోతున్నాయో చూస్తే ఆశ్చర్యం కలగొచ్చు. నమో, మోడీ తప్ప మరో మాటే లేని పరిస్థితి మారిపోవడం ఎవరైనా ఒప్పుకోక తప్పని స్థితి. అదే తెలంగాణలో చూస్తే మూడు నాలుగు నెలల కిందట కెసిఆర్, బిఆర్ఎస్ నామజపమే. అంతకు ముందు తెలంగాణలో రాబోయేది బిజెపినే అన్న మోతలో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు పదేపదే ప్రదక్షిణలు చేసేవారు. ఇప్పుడు అది గతం. ఎ.పి లోనూ బిజెపి, జనసేన, ఎన్‌డిఏతో టిడిపి కలిస్తే ఏదో మంత్రజాలం జరిగిపోతుందని వారి అనుకూల మీడియా మోత మోగిస్తుండేది. ఇప్పుడు చూస్తే వారి కూటమి ఏర్పడి మోడీ కూడా సందర్శించి వెళ్లారు గానీ సీట్ల సర్దుబాటు, ఎన్నికల ఎజెండా ఏదీ స్పష్టత లేని స్థితి. పాలక వైసిపి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మోడీకి చాలా దగ్గర గనక పొత్తుకు ఒప్పుకోరనే కథనం వారి వైపు నుంచి వినిపిస్తూనే వుండేది. ఎంతసేపటికీ టిడిపిని, ఎ.పి బిజెపి నాయకత్వాన్ని తప్ప జాతీయ బిజెపిని కనీసం ప్రస్తావించేవారు కాదు. మొత్తంపైన ఇరు పక్షాలూ బిజెపి దిశలోనే వున్నా మరోవైపు చూస్తే? 2014లో బిజెపి, టిడిపి, జనసేన కూటమి ఎ.పి ని మోసం చేసిందని ముఖ్యమంత్రి జగన్ అనక తప్పని స్థితి. దాన్నిబట్టి ఆయన ఏదో మోడీపై పోరాడుతున్నారనుకున్నా పొరబాటే. ఆ మాటకొస్తే పొత్తు పెట్టుకున్న టిడిపి కూడా కేంద్ర బిజెపిని ప్రసన్నం చేసుకోవడానికి నానా తంటాలు పడుతున్న పరిస్థితి. ప్రతి సభలో ఎన్‌డిఏ పొత్తును సమర్థించుకోలేక తంటాలు పడుతున్న చంద్రబాబు తీరు ఆసక్తిగొల్పుతుంది. సిపిఎం నాయకులు చెబుతున్నట్టు పొత్తు పార్టీలు, తొత్తు పార్టీలు కూడా భరించలేని విధంగా బిజెపి వ్యవహరిస్తున్నదంటే దానికి కారణం దేశవ్యాపితంగా ఆ పార్టీ ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితులే.

### ఈ స్థానాలైనా ఎలా నిలుస్తాయి?

మోడీ బిల్డప్‌ను మోయవలసిన అగత్యం లేదని గత వారం ఈ శీర్షికలో చెప్పుకున్న విషయం. ఎంతటి ప్రతికూల పరిస్థితుల్లోనైనా ఒక రాజకీయ ప్రత్యామ్నాయం కోసం ప్రయత్నం కొనసాగవలసిందేనన్నది దాని సారాంశం. జాతీయ మీడియా దాదాపుగా బిజెపి గుప్పిట్లో వుండిపోయింది గనక ఇప్పటి వరకూ బిజెపి కోణంలోనే నడిచిన ఎన్నికల కథనాలు మరింత సమగ్రంగా వీక్షిస్తే తప్ప సంపూర్ణ దృశ్యం బోధపడదు. మోడీకి 400 స్థానాలు వస్తాయనేది కేవలం మైండ్ గేమ్ మాత్రమేనని ఇప్పుడు అందరూ ప్రస్తావిస్తున్న మాట. అదే సమయంలో రెండోవైపున కాంగ్రెస్ 'ఇండియా' వేదికల మాటేమిటని కూడా చూడాలి. ప్రేమ్ ఫణిక్కర్ అనే ఓ జర్నలిస్టు ఇదే భావనతో 'వైర్' పత్రికలో కీలకమైన వ్యాఖ్యలు చేశారు. బిజెపికి ఇప్పుడు పార్లమెంటులో వున్నది 289 మాత్రమే వున్నాయని ఆయన మొదట తేల్చేశారు. ఈ స్థానాలన్నీ ఎలా నిలుపుకోవడమనేది పెద్ద సవాలు కాగా ఏకంగా అది రెట్టింపు కావడమేంటని ఆయన ప్రశ్న వేశారు. ఇప్పటికిప్పుడే మోడీ ఓడిపోతాడని తాను చెప్పడం లేదని కూడా ఆయన స్పష్టం చేస్తూనే ఆయన ఈ పోల్ నేరేటివ్ ఎంత అవాస్తవమో నిరూపించే ఉదాహరణలిచ్చారు. ఒక విధంగా ఇది 'ఇండియా' గురించిన కథనం కూడా. రద్దయ్యే పదిహేడవ లోక్‌సభలో బిజెపి 303 స్థానాలతో బయలుదేరిన మాట నిజమే. 303 స్థానాలు గెలిచినప్పటికీ అందులో 14 మంది వివిధ కారణాల వల్ల రాజీనామా చేయడం, ఇద్దరు చనిపోవడం ఇందుకు కారణం. చత్తీస్‌గఢ్‌లో ముగ్గురు, మధ్యప్రదేశ్‌లో అయిదుగురు, రాజస్థాన్‌లో ముగ్గురు అసెంబ్లీలకు మారారు. ఇది నిస్సందేహంగా ఆ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో సవాలును చెబుతుంది. ఇక మహారాష్ట్ర, రాజస్థాన్‌లలో ఇద్దరు చనిపోయారు. బెంగాల్‌లో బిజెపి ఎం.పి స్థానం శత్రుఘ్న సిన్హా టిఎంసి తరపున గెలిచారు. కనుక ఇప్పుడు 370 లేదా 400 స్థానాలంటే వున్నవన్నీ గెలుచుకోవడమే గాక మరో 67 తెచ్చుకోవాలి. ఆ అవకాశం ఎక్కడుంది? కర్ణాటకలో గతంలో 28కి 25 వచ్చాయి. ఇప్పుడు ఇందులో సగమైనా కాంగ్రెస్‌కు పోతాయి. ఢిల్లీలో గతసారి మొత్తం ఏడు స్థానాలు తెచ్చుకుంది. ఈసారి తమకే సందేహం వుండి దాదాపు అభ్యర్థులందరినీ మార్చినా ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టు తర్వాత కాంగ్రెస్, ఆప్ కలసి పోటీ చేస్తున్నందున ఏమయ్యేది చెప్పలేని పరిస్థితి. మహారాష్ట్రలో గతంలో అవిభక్త శివసేనతో కలసి 23 తెచ్చుకుంటే ఇప్పుడు ముక్కలుముక్కలై పోయిన పార్టీలతో కలసి ఆ ఫలితం రావడం అసాధ్యం. ఉత్తర ప్రదేశ్‌లో గతంలో 80కి 62 వచ్చాయి. కానీ ఇప్పుడు సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్‌లు పూర్తి అవగాహనతో ఢకొరెటున్నాయి. ఆప్ పూర్తి మద్దతు ప్రకటించింది. కనుక తగ్గడమే తప్ప పెరగడం వుండదు (మాయావతి ఊగిసలాట కూడా ఇందుకు దోహదం చేయొచ్చు). బీహార్‌లో గతంలో 40కి 17 వచ్చాయి కానీ ప్రతిష్ట కోల్పోయిన నితీశ్ కుమార్ నాయకత్వంలోని ఎన్‌డిఏ కన్నా తేజస్వి యాదవ్ నాయకత్వంలో పూర్తి అవగాహనకు వచ్చిన 'ఇండియా' బ్లాక్ అవకాశాలు మెరుగ్గా వుండబోతాయి. గతసారి వున్న 29లో 28 తెచ్చుకున్న మధ్యప్రదేశ్‌లోనూ తగ్గడమే (శాసనసభలో కాంగ్రెస్ ఓటింగు కూడా అదే చెబుతుంది). హర్యానాలో రైతాంగ ఉద్యమ ప్రభావం బిజెపికి వ్యతిరేకంగానే వుంది. ఇక రాజస్థాన్‌లో కాంగ్రెస్ ప్రచార బాధ్యత యువనేత సచిన్ పైలెట్‌కు అప్పగించడంవల్ల బిజెపి గతంలో వలె 25కు 24 తెచ్చుకోవడం జరిగేపని కాదు. అంటే ఈ రాష్ట్రాల్లో గతసారి 285లో 210 తెచ్చుకున్న బిజెపి కోల్పోయే అవకాశాలే అత్యధికం. అంటే తక్కిన దేశంలో 128 స్థానాలున్న దక్షిణాదిన, 42 స్థానాలు గల బెంగాల్‌లో, 13 సీట్లున్న పంజాబ్‌లో ఫలితాలు తారుమారు కావాలి. ఎందుకంటే 2019లో ఇక్కడ 128లో బిజెపి కేవలం 29 మాత్రమే గెలవగలిగింది. అందులోనూ 24 కర్ణాటకను తుడిచిపెట్టడం వల్లనే. మరో నాలుగు తెలంగాణ. ఇప్పుడు కర్ణాటకలో సగం కోల్పోవడం అనివార్యం. తెలంగాణలో ఒకటో అరో పెరగొచ్చు తప్ప మరెక్కడా ఆ అవకాశం లేదు. కనుక 370-400 సీట్ల కథలు ఎన్ని వందల సార్లు చెప్పినా అవి కథలే తప్ప నిజాలు కాబోవు.

### బిజెపి యేతర శక్తుల బలం

ఇంకోవైపున 'ఇండియా' వేదిక సంగతి చూస్తే తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, బెంగాల్, ఢిల్లీ, పంజాబ్ వేదిక పార్టీల ఆధ్వర్యంలో వున్నాయి. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో 'ఇండియా' పూర్తి అవగాహనతో ముందుకు పోతున్నది. కేరళ, బెంగాల్‌లో 'ఇండియా' లోని పార్టీలే అటూ ఇటూ వున్నాయనేది ప్రతికూలంగా చూపుతుంటారు గానీ నిజానికి అది ఎన్‌డిఏ కు వ్యతిరేకమైన అంశమే. ఎందుకంటే ఎటూ అవి 'ఇండియా'తోనే వుంటాయి. కాశ్మీర్‌లో లోక్‌సభ సీట్లు రెండే అయినా జాతీయ ప్రాధాన్యత వుంటుందనేది వాస్తవం. ఒరిస్సాలో బిజెడి ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ బిజెపితో చర్చలు జరిపినా పొత్తుకు సిద్ధం కాలేదు. వైసిపి ఎ.పి లో బిజెపినే బలపరుస్తున్నా పొత్తు వుండదు. ఈ విధంగా చూస్తే బిజెపి యేతర పార్టీల బలం ఎక్కువగా వుంటుంది. వాస్తవానికి ఈ మొత్తంలో ఇటు నితీశ్ కుమార్, చంద్రబాబు నాయుడు అటు మారకపోయి వుంటే పరిస్థితి మరింత భిన్నంగా వుండేది. కానీ బిజెపి వల్ల టిడిపికి నష్టం తప్ప లాభం వుండదనే అత్యధికుల అభిప్రాయంగా వుంది. ఆ భయం వారి నాయకత్వంలోనూ వుంది. మోడీ నాయకత్వం అనేదే ఎన్‌డిఏకు పెద్ద అనుకూలాంశమని చెప్పుకోగా తాజా సర్వేల్లో అది కూడా బాగా పడిపోతున్నది. ఉదాహరణకు లోక్‌నీతి, సిఎస్‌డిస్ సర్వేలో మోడీ పట్ల మొగ్గు చూపినవారు 48 శాతం మాత్రమే వున్నారు. ఇది గతంలో 67 శాతం వరకూ వుండేది. కొద్దిగానో పూర్తిగానో ఈ ప్రభుత్వం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసినవారి శాతం 30 నుంచి 39కి పెరిగింది. నిరుద్యోగం, పేదల సంక్షేమం వంటి విషయాల్లో కేవలం 90 శాతం వరకూ అసంతృప్తి నెలకొంది. మోడీకి 48 శాతం రాహుల్ గాంధీకి 27 శాతం వుంది గనక ఆయనకు తిరుగు లేదని చిత్రించవచ్చు గాని వాస్తవానికి రాహుల్ ప్రధాని అభ్యర్థి అని 'ఇండియా' ప్రకటించిందేమీ లేదు. కనుక ఈ పోలికే నిరాధారమైంది. వివిధ జాతీయ, రాష్ట్ర స్థాయి అంశాలు, విజయాలు కలిసి బిజెపి యేతర కలయికకు దారి తీసే అవకాశం కాదనలేనిది.

### సిద్ధరామయ్య జోస్యం

ఈ విషయంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆసక్తికరమైన కోణం ఆవిష్కరించారు. 'ఇండియా'కూ స్పష్టమైన ఆధిక్యత రాకపోయినా ఎన్‌డిఏ కు కూడా ప్రభుత్వ ఏర్పాటుకు తగినన్ని సీట్లు రాబోవని అంచనా చెప్పారు. బిజెపి లేకుండా కేంద్రంలో సర్కారు ఏర్పాటుకు అవకాశం వుంటుందన్నారు. దేశవ్యాపితంగా బిజెపికి వ్యతిరేకంగా కనిపించని నిరసన వున్నదనీ, ఈ నిశ్శబ్ద ఓటింగు మోడీ సర్కారును ఓడిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. బిజెపికి 200 పైన సీట్లు రావచ్చేమో గాని మెజార్టీ చేరుకోజాలదని స్పష్టం చేశారు. దక్షిణాది పార్టీలు, బిజెపి వ్యతిరేక శక్తులు కలిస్తే నవీన్ పట్నాయక్ కూడా చేతులు కలపొచ్చని వ్యాఖ్యానించారు. 1991లో 1996లో కూడా దక్షిణాది బలమే ప్రత్యామ్నాయ ప్రభుత్వాలకు దారితీయడం ఇక్కడ గుర్తుచేసుకోవచ్చు. రాబోయే కాలంలో దక్షిణాది నుంచి ప్రధాని రావచ్చని రేవంత్ రెడ్డి కూడా వ్యాఖ్యానించడం గమనార్హం. ఎవరికీ మెజార్టీ రాకూడదని జగన్ కూడా పదేపదే చెబుతుంటారు. కనుక ఎన్నికల అనంతర దృశ్యాన్ని ఏకపక్షంగా అంచనా వేయడం పొరబాటే. 'ఇండియా' గెలిస్తే దేశ ఆయుధ శక్తిని దెబ్బ తీస్తుందని మోడీ తాజాగా ఆరోపించడం చూస్తే రెచ్చగొట్టడానికి ఎంతగా ప్రయత్నం జరుగుతున్నదీ తెలుస్తుంది. కాశ్మీర్‌లోనూ ఇదే విధమైన ప్రచారం చేసి వచ్చారు. కాంగ్రెస్ రామమందిరం కట్టనివ్వలేదని మరో చోట ఆరోపించారు. ఏదో విధంగా మతపరమైన ఉద్వేగాలను పొరుగు దేశాలతో వివాదాలను ముందుకు తెచ్చే పాత ఎత్తుగడ పునరావృతం చేస్తున్నారు. ఇవన్నీ కూడా ఎన్‌డిఏ మరీ ముఖ్యంగా బిజెపి కంగారునే సూచిస్తాయి. ఎ.పి లో టిడిపితో పొత్తు కుదుర్చుకోవడంలోనూ ఈ అనివార్యతే గోచరిస్తుంది. అయితే ఇవన్నీ మెజార్టీ తెచ్చిపెట్టబోవు. ప్రతిపక్షాలపై మోడీ నిరంకుశ దాడి కేజ్రీవాల్ అరెస్టుతో పరాకాష్టకు చేరిందనీ, ఇదే బిజెపికి నష్టదాయకం అవుతుందని కేంద్ర కాబినెట్ మాజీ కార్యదర్శి కె.ఎం.చంద్రశేఖర్ రాస్తున్నారు. ఈ పరిస్థితులలో 'ఇండియా' వేదికలో పెద్ద పార్టీగా వున్న కాంగ్రెస్ తన పాత్ర సక్రమంగా నిర్వహించడం చాలా కీలకం. ఎ.పి లో ఎలాగో చర్చలు, సిపిఎం సర్దుబాట్ల తర్వాత ఒక అవగాహన కుదిరింది గాని తెలంగాణలో ఇప్పటికి ఇంకా వామపక్షాలతో చర్చలకు చొరవ తీసుకున్నదే లేదు. కాంగ్రెస్ బలంగా వున్న చాలా రాష్ట్రాలలోనే 'ఇండియా' పొత్తులు కుదరకపోవడం ఒక నిజం. బిజెపి మత రాజకీయాలు ఏకపక్ష ధోరణులపై నిరసన ప్రజల తీర్పులో ప్రతిబింబించాలంటే కాంగ్రెస్ మరింత వాస్తవికంగా వ్యవహరించాలి.

# మోడీ మతోన్మాద ప్రచారంపై ఇ.సి చర్యలు తీసుకోవాలి!



ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో బిజెపి సాగిస్తున్న ఎన్నికల ప్రచారం బాహాటంగానే మతం ప్రాతిపదికన ఓట్లు అడుగుతోంది. రాముడి ఆలయాన్ని ఎన్నికల అంశంగా మార్చింది. రాముడికి, రాముడి ఆలయానికి కొన్ని ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకంగా వున్నాయని నిందిస్తోంది. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తీవ్రంగా ఉల్లంఘించడమే. పైగా బిజెపి నేతలు కొన్ని ప్రసంగాల్లో విద్వేషాలను రెచ్చగొడుతూ మతపరమైన మనోభావాలకు ఆజ్యం పోయడం ఇండియన్ పీనల్ కోడ్‌లోని కొన్ని నిబంధనల ప్రకారం నేరం కూడా. ఇక్కడ ప్రధాన దోషి నరేంద్ర మోడీనే. ఎన్నికల సభల్లో ఆయన చేసిన ప్రసంగాలు కొన్నిటిని పరిశీలిస్తే, పాలక పార్టీ అగ్ర నేత మత భావాలను ఏ విధంగా బహిరంగంగా ప్రదర్శిస్తున్నారో కనిపిస్తుంది. బీహార్ లోని నవాడాలో ఏప్రిల్ 7న జరిగిన ఒక ఎన్నికల సభలో మోడీ ప్రసంగిస్తూ, "అయోధ్యలో రాముడికి బ్రహ్మాండమైన ఆలయాన్ని నిర్మించకుండా అడ్డుకునేందుకు కాంగ్రెస్, ఆర్‌జెడిలు అనేక ప్రయత్నాలు చేశాయి" అని ఆరోపించారు. ఆలయంలో రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని వారు బహిష్కరించారని చెప్పారు. రాముడి పట్ల ఎందుకింత శతృత్వం? అని ప్రశ్నించారు. పైగా రామనవమి కూడా వస్తోంది, కాబట్టి ఈ పాపం చేసిందెవరో మర్చిపోవద్దు అంటూ ప్రజలను కోరారు. ప్రజల మత భావాలను రెచ్చగొట్టి, ఆడుకోవడం తప్ప ఇది మరొకటి కాదు. పైగా రాముడికి వ్యతిరేకంగా వున్నారంటూ ప్రతిపక్షాలపై తప్పుడు ఆరోపణలు చేయడమే. ఇవన్నీ కూడా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తీవ్రంగా ఉల్లంఘించడం కిందకే వస్తాయి. అంతేకాదు, విద్వేషాలను రెచ్చగొడుతున్నందుకు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయడానికి అవకాశాలు వున్నాయి. రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో ఏప్రిల్ 6వ తేదీన ఒక సభలో ప్రసంగిస్తూ, అయోధ్యలో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన సభ్యులను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించారని తప్పుడు ఆరోపణలు చేస్తూ మోడీ ఆ పార్టీపై దుష్ప్రచారం చేశారు. ఆలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని వ్యతిరేకించిన వారు మొదటి దశ పోలింగ్ ఏప్రిల్ 19కి రెండు రోజుల ముందుగా జరిగే రామనవమి ఉత్సవాలను కూడా వ్యతిరేకిస్తారంటూ తప్పుడు సూచనలు చేశారు. రాజకీయ ప్రత్యర్థికి వ్యతిరేకంగా మతభావాలను తీవ్రంగా రెచ్చగొట్టడమే ఇది. ఉత్తరప్రదేశ్‌లోని ఫిలిబిత్‌లో ఏప్రిల్ 9వ తేదీన మరోసారి ఇలాంటి ప్రసంగాన్నే చేశారు. అయోధ్య రామాలయంలో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గనలేదంటూ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీపై దాడి చేశారు. ఇది రాముడిని అవమానించడమేనని ఆయన ప్రకటించేశారు. ఇండియా బ్లాక్‌లోని ఈ వ్యక్తులు రామాలయం అంటే చాలా కాలం నుండి ద్వేషంతో వున్నారని ఆరోపించారు. 'ఇండియా' బ్లాక్ రామాలయం పట్ల విద్వేషాన్ని పెంచి పోషించిందని ఆరోపిస్తూ మోడీ విద్వేష ప్రసంగం సాగించారు. ఇవి, మోడీ ఇటీవల కాలంలో చేసిన కొన్ని ప్రసంగాలు మాత్రమే. ఈ సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి మద్దతును సంపాదించడం కోసం రాముడిని, రామాలయాన్ని మోడీ బాగా వాడుకుంటున్నారు. ఉదాహరణకు, ఏప్రిల్ 6న ఘజియాబాద్‌లో జరిగిన రోడ్ షోలో మోడీ పాల్గన్నారు. ఆ సందర్భంగా పాటలు ఆలపించారు. "జో రామ్ కో లాయే హై, హమ్ ఉన్‌కో లాయింగే" (ఎవరైతే రాముడిని మా దగ్గరకు తెచ్చారో వారికి అధికారం కట్టబెడతాం) అంటూ ఆ పాటల్లో సాహిత్యం సాగింది. "భారత్ కా బచ్చా బచ్చా జై శ్రీరామ్ బోలేగా" అంటూ నినాదాలు చేశారు. మతపరమైన నినాదం 'జై శ్రీరామ్' బిజెపి రాజకీయ ఉద్దేశ్యంగా మారిపోయింది. అమిత్ షా, ఆదిత్యనాథ్ వంటి ఇతర బిజెపి నేతలు కూడా ఇదే ధోరణిలో రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారు. కానీ దీనికి ముందుగా ఆ పోకడను నిర్దేశించింది మాత్రం ప్రధాని మోడీనే. "ఓట్లను సంపాదించడం కోసం కుల లేదా మత భావాలను రెచ్చగొట్టరాదు. మసీదులు, చర్చిలు, ఆలయాలు లేదా ఇతర ఆరాధనా స్థలాలను ఎన్నికల ప్రచారాలకు వేదికలుగా ఉపయోగించరాదు." అని ఎన్నికల ప్రవర్తనా నియమావళి పేర్కొంటోంది. అయోధ్యలో రాముడికి గుడి కట్టించి, ప్రాణ ప్రతిష్ట చేసిన వారికే ఓటు వేయాల్సిందిగా మోడీ తన ప్రసంగాల్లో ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. పైగా, కేవలం ఎన్నికల ప్రచారాంశంగా ఆలయాన్ని ఉపయోగించడం కాదు, బిజెపి ఎన్నికల ప్రచారంలోనే కీలకమైన అంశంగా రామాలయం మారిపోయింది. ప్రధాని మోడీ చేసిన ఎన్నికల ప్రసంగాల గురించి సిపిఎం, ఎన్నికల కమిషన్‌నకు ఫిర్యాదు చేసింది. 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో కూడా నరేంద్ర మోడీ, అమిత్ షా చేసిన ప్రసంగాలపై ఎన్నికల కమిషన్‌కు ఇలాగే ఫిర్యాదులు చేశాం కానీ, ఎలాంటి చర్యలు తీసుకోలేదన్న విషయాన్ని ఇక్కడ గుర్తు చేసుకోవాలి. ఎలాంటి చర్య తీసుకోరాదన్న నిర్ణయంపై ఎన్నికల కమిషనర్లలో ఒకరు అసమ్మతి వ్యక్తం చేశారని తర్వాత వెల్లడైంది. ఆ కమిషనర్ అశోక్ లావాసా భార్య, కుమారుడిని ఆదాయపన్ను శాఖ అధికారులు ఇంటరాగేట్ చేసి, వేధించడంతో తదనంతర కాలంలో ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈసారి ఎన్నికల కమిషన్‌కు ఇది పరీక్ష కానుంది. ఎన్నికల ప్రకటన సందర్భంగా వివాదాస్పదమైన ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం నిబంధనల కింద ఇద్దరు ఎన్నికల కమిషనర్లను నియమించిన తర్వాత ఎన్నికల కమిషన్ నిజంగానే స్వతంత్ర సంస్థ అని, ప్రభుత్వం పట్ల పక్షపాతంగా వ్యవహరించదని రుజువు చేసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పైనే వుంది. ఆధిపత్య హిందూత్వ కార్యాచరణను తమ మతపరమైన ఎజెండాగా ముందుకు తీసుకెళుతూ పాలక పార్టీ, ప్రధాని దీన్ని సాధారణీకరించడానికి ప్రయత్నిస్తున్నారు. ఇటువంటి ఒత్తిళ్ళకు ఎన్నికల కమిషన్ తలగ్గకూడదు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించే స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికలు జరిగే వాతావరణాన్ని నాశనం చేసే ఎన్నికల ప్రచారం ఏ రూపంలో వున్నా దానిని అడ్డుకోవడానికి, భగం చేయడానికి కచ్చితంగా జోక్యం చేసుకోవాల్సిందే.